AKSHITHA TV
ప్రతిక్షణం... ప్రజాపక్షం

www.aakshitha.com
People's voice
# అక్షిత
జాతీయ దినపత్రిక
AKSHITHA NATIONAL DAILY




epaper.aakshitha.com
akshithanews akshithatelugudaily

సంపుటి : 14 సంచిక : 164 | బుధవారం 7, ఫిబ్రవరి 2024 | చీఫ్ ఎడిటర్ : యం.దాస్ | నల్లగొండ | హైదరాబాద్ | ఖమ్మం | వరంగల్ | మహబూబ్‌నగర్ | అమరావతి | పేజీలు : 8 , + ట్యాబ్ 8 వెల : రూ.5.00



## ఎంతదాకైనా పోరాడాల్సిందే...

2లో

- కాంగ్రెస్ సర్కారు మూర్ఖపు వైఖరిని తిప్పికొట్టాలి
- కృష్ణాలో హక్కులను కాపాడాలి
- 13న నల్గొండలో భారీ బహిరంగ సభ
- బీఆర్ఎస్ అధినేత కల్వకుంట్ల చంద్రశేఖర్‌రావు

కాంగ్రెస్ ప్రభుత్వ ప్రమాదకర మూర్ఖపు వైఖరిని తిప్పికొట్టి కృష్ణా జలాలపై ప్రాజెక్టులపై తెలంగాణకు రావాల్సిన వాటాను, హక్కులను నూటికి నూరు శాతం కాపాడేందుకు ఎంతదాకనైనా పోరాడాల్సిందేనని బీఆర్ఎస్ అధినేత కల్వకుంట్ల చంద్రశేఖర్‌రావు అన్నారు. మహబూబ్‌నగర్, రంగారెడ్డి, ఖమ్మం, నల్గొండ జిల్లాల ప్రతినిధులతో సమీక్షలో కేసీఆర్ మాట్లాడుతూ తెలంగాణ ఉద్యమంలో సాగునీరు, తాగునీటి హక్కుల కోసం పోరాడడమే కాకుండా 'మా నీళ్లు మాకే' అనే ప్రజా నినాదాన్ని.. స్వయంపాలన ప్రారంభమైన అనతి కాలంలోనే నిజం చేసి చూయించిన ఘనత బీఆర్ఎస్ పార్టీ ప్రభుత్వానిదేనని స్పష్టం చేశారు.



## అస్సలు తగ్గొద్దు..

### ముఖ్యనేతలకు రేవంత్ కీలక సూచనలు

**హైదరాబాద్,అక్షిత ప్రతినిధి :**
హైదరాబాద్‌లోని గాంధీభవన్‌లో పీసీసీ అధ్యక్షుడు, సీఎం రేవంత్ రెడ్డి అధ్యక్షతన ప్రదేశ్ ఎన్నికల కమిటీ సమావేశం జరిగింది. ఈ సమావేశంలో పార్టీ ముఖ్య నేతలకు సీఎం రేవంత్ రెడ్డి అస్సలు తగ్గొద్దంటూ పలు కీలక సూచ నలు చేశారు. కాళేశ్వరం కుంగిపో వడా న్ని సీరియస్‌గా తీసుకోవాలని పార్టీ నేత లకు సూచించారు. 2 లక్షల మందితో నల్లగొండ పార్లమెంట్ పరిధిలో సభ పెట్టాలని మంత్రి కోమటిరెడ్డి వెంక టరెడ్డి కోరారు. అయితే ఈ సభకు కాంగ్రెస్ పార్టీ అగ్ర నాయకురాలు ప్రియాంక గాంధీని పిలవాలని నిర్ణయించారు. 13 సీట్లకు తగ్గకుండా ఎంపీ సీట్లు గెలవడానికి కృషి చేయాలని రేవంత్ తీర్మానించారు. ఈ సమావేశానికి పార్టీ రాష్ట్ర ఇన్‌చార్జి దీపాదాస్ మున్షీ, స్క్రీనింగ్ కమిటీ ఛైర్మన్ హరీశ్ చౌదరి, మంత్రులతో పాటు ఇతర పీఈసీ, స్క్రీనింగ్ కమిటీ సభ్యులు హాజరయ్యారు.



## ఎస్సీ వర్గీకరణకు కాంగ్రెస్ కట్టుబడి ఉంది

ఆరోగ్యశాఖ మంత్రి
దామోదర రాజనర్సింహ

వార్త 2లో

## కులగణన చేపట్టిన తర్వాతే స్థానిక సంస్థల ఎన్నికలు నిర్వహించాలి

### ఎమ్మెల్సీ కవిత



**వరంగల్, అక్షిత ప్రతినిధి :**
రాష్ట్రంలో కులగణన చేపట్టి బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు కల్పించిన తర్వాతే స్థానిక సంస్థల ఎన్నికలు నిర్వహించాలని ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత డిమాండ్ చేశారు. కాంగ్రెస్ పార్టీ ఎన్నికల సమయంలో బీసీ డిక్లరేషన్ లో ప్రకటించిన మేరకు 6 నెలల్లో కులగణన చేపట్టడానికి తక్షణమే ప్రక్రియ ప్రారంభించాలని స్పష్టం చేశారు. ఆగమాగం స్థానిక సంస్థల ఎన్నికలు నిర్వహిం చాలనుకుంటే ఊరుకోబోమని హెచ్చరించారు. మంగళ వారం వరంగల్‌లో బీసీ హక్కుల సాధన కోసం భారత జాగృతి, యునైటెడ్ పూలే ఫ్రంట్ సంయుక్తంగా నిర్వహిం చిన రౌండ్ టేబుల్ సమావేశంలో ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆమె మాట్లా డుతూ.. బిహార్‌లో కులగణన చేసినా కోర్టుల్లో ఇబ్బ ందులు ఎదురయ్యాయని, కర్నాటకలో కాం గ్రెస్ పార్టీ కులగణన చేస్తామని హామీ ఇచ్చి చేయలేదని గుర్తు చేశారు. ఈ పరిస్థితుల్లో తెలంగాణలోని కాం గ్రెస్ ప్రభుత్వం దీనిపై స్పష్ట మైన కార్యాచరణను ప్రకటిం చాలన్నారు. అధికారంలోకి వచ్చి రెండు నెలలు గడి చినా ముందడుగు వేయలేదని విమర్శించారు.



## నిరుద్యోగులకు గుడ్ న్యూస్..

### తెలంగాణ ప్రభుత్వం అనూహ్య నిర్ణయం

**హైదరాబాద్,అక్షిత ప్రతినిధి :**
నిరుద్యోగులకు తెలంగాణ ప్రభుత్వం గుడ్ న్యూస్ చెప్పింది. గ్రూప్-1లో మరో 60 పోస్టులు పెంచుతూ తెలంగాణ ప్రభుత్వం అనూహ్య నిర్ణయం తీసుకుంది. గతంలో 503 పోస్టులకు తెలంగాణ ప్రభుత్వం నోటిఫికేషన్ విడుదల చేసింది. రేవంత్ రెడ్డి ప్రభుత్వం తీసుకున్న తాజా నిర్ణయంతో గ్రూప్-1 పోస్టుల సంఖ్య 563కి చేరాయి. 2022 ఏప్రిల్ లో 503 పోస్టులకు టీఎస్‌పీఎస్సీ నోటిఫికేషన్ విడుదల చేసింది. ఈ నోటిఫికేషన్ సమయంలో 3,50,000 మంది దరఖాస్తు చేసుకున్నారు. 2022 అక్టోబర్‌లో గ్రూప్ 1 ప్రిలిమ్స్ పరీక్ష నిర్వహించగా.. 2,80,000 మంది హాజరయ్యా రు. అయితే, ప్రిలిమ్స్ ఫలితాలు విడుదలైనా.. పేపర్ లీకేజ్ కారణంగా ఆ పరీక్ష రద్దైంది. దాంతో 2023 జూన్‌లో మళ్లీ పరీక్షలు నిర్వహించారు.



## మరోసారి బండి సంజయ్ పాదయాత్ర...?

వార్త 2లో



## ఆరు గ్యారంటీలు ప్రజల పాలిట గారడీగా మారాయి

### కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి

**హైదరాబాద్,అక్షిత ప్రతినిధి :**
కాంగ్రెస్ పార్టీ పాలన తీరుపై కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి అసంతృప్తి వ్యక్తం చేశారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఆరు గ్యారంటీలు ప్రజల పాలిట గారడీలుగా మారాయని విమర్శించారు. రాష్ట్ర ప్రభుత్వం ఫించన్లు, ఇండ్లు, రేషన్ కార్డులు ఇస్తామని చెప్పి ఇంత వరకు వాటి ఊసే ఎత్తడం లేదన్నారు. కాంగ్రెస్ పార్టీకి ఆర్థిక వనరులు ఎట్లా సమకూ ర్చుకుంటుందో స్పష్టత లేదని ఆరోపిం చారు. అప్పులు తీసుకోవడానికి ప్రభుత్వం ప్రయత్నిస్తున్న దని పేర్కొన్నారు. పొదుపు సంఘాల మహిళల సమావేశంలో అనేక సమస్యలను తన దృష్టికి తీసుకొచ్చరన్నారు. సమస్యల పరిష్కారానికి కృషి చేస్తామని చెప్పారు.

## మోదీ ఆ ఘనత కూడా సాధించారు..

### ఈటల కీలక వ్యాఖ్యలు



**వరంగల్,అక్షిత ప్రతినిధి :**
కేంద్రంలో మళ్లీ బీజేపీ ప్రభుత్వమే వస్తుందని మాజీమంత్రి ఈటల రాజేందర్( కీలక వ్యాఖ్యలు చేశారు. మంగ ళవారం నాడు నర్సంపేటలో ఈటల రాజేందర్ పర్యటించా రు. ఈ సందర్భంగా ఆయన మీడియాతో మాట్లాడుతూ... ఏప్రిల్‌లో జరగబోయే పార్లమెంట్ ఎన్నికలకు బీజేపీ సర్వసన్నద్ధమవుతుందని తెలిపారు. తెలంగాణ ప్రజలందరూ ఈసారి కూడా కేంద్రంలో బీజేపీ ప్రభుత్వానికే పట్టం కట్టబోతున్నారని ధీమా వ్యక్తం చేశారు. దేశ రాజకీయాల్లో సంకీర్ణ ప్రభుత్వాల ఏర్పాట్లు లేకుండా ప్రధానమంత్రి నరేంద్ర మోదీ చేశారన్నారు. ప్రపంచంలో భారతదేశానికి అత్యంత గుర్తింపు తెచ్చిన ఘనత మోదీదేనని చెప్పారు.


## బాల్క సుమన్ పై కఠిన చర్యలు తీసుకోవాలి

వార్త 2లో

## నన్ను ..నా పార్టీని టచ్ చేయడం నీతో కాదు..

### రేవంత్ రెడ్డికి కేసీఆర్ హెచ్చరిక

ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిపై బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ ఘాటు వ్యాఖ్యలు చేశారు. బీఆర్ఎస్ భవన్‌లో జరిగిన కార్యకర్తల సమావేశంలో సీఎం తన మీద చేసిన వ్యాఖ్యలపై కేసీఆర్ స్పందించారు.



వార్త 2లో

# ఎస్సీ వర్గీకరణకు కాంగ్రెస్ కట్టుబడి ఉంది

## ఆరోగ్యశాఖ మంత్రి దామోదర రాజనర్సింహ

హైదరాబాద్,అక్షిత ప్రతినిధి :

ఎస్సీ వర్గీకరణపై కాంగ్రెస్ కట్టుబడి ఉందని ఆరోగ్యశాఖ మంత్రి దామోదర రాజనర్సింహ పేర్కొన్నారు. సామాజిక న్యాయం, ఎస్సీ వర్గీకరణ, సబ్ ప్లాన్ వంటి అంశాలపై తమ ప్రభుత్వం దృష్టి సారించిందన్నారు. ఎస్సీ వర్గీకరణకు సంబంధించిన వాదనలను సుప్రీంకోర్టులో ఏడుగురు సభ్యులతో కూడిన ధర్మాసనం వింటోందన్నారు. సీఎం రేవంత్ రెడ్డి ఆదేశాల మేరకు తెలంగాణ ప్రభుత్వపక్షాన సీనియర్ న్యాయవాది వివేక్‌ను నియమించామని దామోదర రాజనర్సింహ పేర్కొన్నారు. వివేక్ పాజిటివ్ వాదనలు వినిపిస్తున్నట్టు తెలిపారు. ముఖ్యమంత్రికి దళిత జాతి తరపున కృతజ్ఞతలు తెలుపుతున్నామన్నారు. తొమ్మిదిన్నరేళ్ల బీఆర్ఎస్ ప్రభుత్వం దళిత, ఆదివాసీలు అస్తిత్వం కోల్పోయేలా వ్యవహరించిందన్నారు. గద్దర్, అందెశ్రీ లాంటి గాయకులను బీఆర్ఎస్ విస్మరించినా కూడా కాంగ్రెస్ ప్రభుత్వం వారికి సరైన గుర్తింపు ఇచ్చిందన్నారు. సుప్రీంకోర్టుపై సంపూర్ణమైన విశ్వసం ఉందన్నారు. ఎవరికి వ్యతిరేకంగా వర్గీకరణ చెయ్యాలని అడగడం లేదన్నారు. ఎవరి వాటా వారికి దక్కలనే దీని ఉద్దేశ్యమని దామోదర రాజనర్సింహ పేర్కొన్నారు.

# నన్ను..నా పార్టీని టచ్ చేయడం నీతో కాదు..

## రేవంత్ రెడ్డికి కేసీఆర్ హెచ్చరిక

హైదరాబాద్,అక్షిత ప్రతినిధి :

ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిపై బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ ఘాటు వ్యాఖ్యలు చేశారు. బీఆర్ఎస్ భవన్‌లో జరిగిన కార్యకర్తల సమావేశంలో సీఎం తన మీద చేసిన వ్యాఖ్యలపై కేసీఆర్ స్పందించారు. వ్యక్తిగతంగా తనను.. అలాగే బీఆర్ఎస్ పార్టీని కొత్త ముఖ్యమంత్రి ఇష్టం వచ్చినట్లు తిడుతున్నారని మండిపడ్డారు. తనను%ౌా% తన పార్టీని టచ్ చేయడం నీతో కాదు నీ కంటే హేమాహేమీలను ఎదుర్కొన్న చరిత్ర మాకు మా పార్టీకి ఉందని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని ఉద్దేశించి అన్నారు. తెలంగాణను పదేళ్లు పదిలంగా కాపాడాం ఇప్పుడు మీరు దీనిని పరాయివాళ్ల పాలు చేస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. తెలంగాణ కోసం కేసీఆర్ ఏనాడూ వెనక్కిపోడు ఉడుత బెదిరింపులకు భయపడే ప్రసక్తిలేదని వ్యాఖ్యానించారు. ముందు ముందు ఏందో చూద్దాం తెలంగాణ ప్రయోజనాల కోసం ఏం చేయాలో నాకు బాగా తెలుసునని అన్నారు. కేంద్రం ఎంత ఒత్తిడి తెచ్చినా పదేళ్లలో ఏనాడూ తెలంగాణ ప్రాజెక్టులు అప్పగించలేదన్నారు. ప్రాజెక్టులు తమకు అప్పగించాలని లేదంటే మేమే నోటిఫై చేస్తామని కేంద్ర జలశక్తి మంత్రి గజేంద్ర సింగ్ షెకావత్ తనను బెదిరించినట్లు తెలిపారు. 'కావాలంటే తెలంగాణలో రాష్ట్రపతి పాలన పెట్టుకో నా ప్రభుత్వాన్ని రద్దు చేస్తా.. తెలంగాణకు అన్యాయం చేస్తా అంటే అస్సలే ఊరుకోను.. ప్రాజెక్టులు అప్పగించే ప్రసక్తే లేద'ని ఆనాడే కేంద్రమంత్రికి చెప్పానన్నారు.

# మరోసారి బండి సంజయ్ పాదయాత్ర...?

కరీంనగర్,అక్షిత ప్రతినిధి :

పార్లమెంట్ ఎన్నికల్లో గెలుపే లక్ష్యంగా బీజేపీ పలు కసరత్తులు చేస్తోంది. మొన్నటి అసెంబ్లీ ఎన్నికల్లో ఇచ్చిన బూస్టప్‌తో పార్లమెంట్ ఎన్నికల్లో అత్యధిక ఎంపీ స్థానాలు గెలిచే విధంగా ఆ పార్టీ అగ్ర నాయకత్వం ప్లాన్ చేస్తోంది. తెలంగాణలో ఎక్కువ ఎంపీ సీట్లు గెలిస్తేనే.. కేంద్రంలో కూడా చక్రం తిప్పవచ్చని కమలం పార్టీ భావిస్తోంది. దీనిలో భాగంగానే బీజేపీ జాతీయ ప్రధాన కార్యదర్శి, కరీంనర్ ఎంపీ బండి సంజయ్ కుమార్ పాదయాత్ర చేయడానికి రంగం సిద్ధం చేసుకుంటున్నారు. దీనిలో భాగంగా ఈనెల 10వ తేదీ నుంచి బండి సంజయ్ పాదయాత్ర చేయనున్నారు. ఈ యాత్రకు "విజయ సంకల్ప యాత్ర"గా నామకరణం చేశారు. పార్లమెంట్ ఎన్నికలు జరిగే వరకు ఈ పాదయాత్రను కొనసాగించాలని నిర్ణయం తీసుకున్నారు. కొండగట్టు వద్ద పూజ చేసి మేడిపల్లి నుంచి ఈ పాదయాత్రను ప్రారంభించనున్నారు. కరీంనగర్ పార్లమెంట్ పరిధిలోని అన్ని మండలాల్లో ఈ యాత్ర కొనసాగనున్నది. గ్రామాల మీదుగా ఈ యాత్ర సాగనున్నది. యాత్ర పేరుతో వీలైనంత మేరకు ఎక్కువ గ్రామాల్లోకి వెళ్లేందుకు సంజయ్ ప్లాన్ చేసుకుంటున్నారు. రూట్ మ్యాప్ ఖరారు చేసే పనిలో బీజేపీ శ్రేణులు నిమగ్నమయ్యారు.

# అరెస్ట్ చేస్తారని ఎంపిలు, ఎమ్మెల్యేలే భయపడితే..ఇక సామాన్యుల పరిస్థితి ఏంటి

పోలీసుల తీరుపై హైకోర్టు ఆగ్రహం

ఎమ్మెల్యే ఏలూరి సాంబశివరావు ముందస్తు బెయిల్ పై విచారణ

అమరావతి, అక్షిత ప్రతినిధి :

ఏడేళ్ల జైలు శిక్షకు వీలున్న కేసుల్లో ఎలా అరెస్టు చేస్తారని హైకోర్టు ప్రశ్నించింది. పోలీసులు అరెస్టు చేస్తారని భయపడుతుంటే సామాన్యుల పరిస్థితి ఏంటి?.. అరెస్ట్ చేయనివ్వండి, అందుకు బాధ్యులైన అధికారులు పరిణామాలు ఎదుర్కొంటారని కోర్టు పేర్కొంది. సుప్రీంకోర్టు మార్గదర్శకాలు పాటించని అధికారులను లోపలకి పంపిస్తామని, ఉన్నతాధికారిపై చర్యలకు ఆదేశిస్తే తప్ప పరిస్థితి చక్కబడేటట్లు లేదని వ్యాఖ్యనించింది. పర్చూరు నియోజకవర్గం తెలుగుదేశం ఎమ్మెల్యే ఏలూరి సాంబశివరావు ముందస్తు బెయిల్ పిటిషన్‌పై సోమవారం హైకోర్టులో విచారణ ప్రారంభమైంది. పోలీసుల తీరుపై న్యాయస్థానం మండిపడింది. దీంతో వివరాలు సమర్పించేందుకు సమయం కావాలని అసిస్టెంట్ పబ్లిక్ ప్రాసిక్యూటర్ న్యాయస్థానాన్ని కోరడంతో తదుపరి విచారణ మంగళవారం నాటికి వాయిదా వేసింది. ముందస్తు బెయిల్ కోరుతూ పర్చూరు నియోజకవర్గం టీడీపీ ఎమ్మెల్యే ఏలూరి సాంబశివరావు హైకోర్టును ఆశ్రయించారు. ఉమ్మడి ప్రకాశం జిల్లాలోని గ్రానైట్ కంపెనీల్లో ఇటీవల తనిఖీలకు వచ్చిన మైనింగ్ అధికారుల విధులకు ఆటంకం కలగించారని ఆరోపిస్తూ ఆ శాఖ అసిస్టెంట్ డైరెక్టర్ బాలాజీ నాయక్ మార్టూరు పోలీసులకు ఫిర్యాదు చేశారు. దీంతో పోలీసులు కేసు నమోదు చేశారు. ఈ నేపథ్యంలో తనను అరెస్టు చేయకుండా ముందస్తు బెయిల్ ఇవ్వాలని కోరుతూ ఎమ్మెల్యే ఏలూరి హైకోర్టును ఆశ్రయించారు. గ్రానైట్ కంపెనీల్లో తనిఖీలు చేయకుండా విధులకు ఆటంకం కలిగించామనే ఆరోపణలతో మైనింగ్‌శాఖ అసిస్టెంట్ డైరెక్టర్ బాలాజీనాయక్ గత నెల 30న పోలీసులకు ఫిర్యాదు చేశారు. దీంతో పలు కంపెనీల యజమానులతో పాటు నాపై కూడా పోలీసులు కేసు నమోదు చేశారు. ఎలాంటి ప్రాథమిక విచారణ జరపకుండా కేసు పెట్టారు. కేసు నమోదు వెనుక రాజకీయ కారణాలున్నాయి. పోలీసులు నమోదు చేసిన సెక్షన్లన్నీ ఏడేళ్ల లోపు జైలు శిక్షకు వీలున్నవే. అర్నేష్ కుమార్ కేసులో సుప్రీంకోర్టు ఇచ్చిన మార్గదర్శకాల ప్రకారం పోలీసులు సీఆర్పీసీ సెక్షన్ 41(ఏ)కింద నోటీసులు ఇవ్వాలి. కానీ, ఇవ్వలేదు. మరోవైపు, ఈ నెల 5 నుంచి ప్రారంభంకానున్న అసెంబ్లీ సమావేశాలకు హాజరుకావాల్సి ఉంది. కానీ, ఈలోగానే నన్ను అరెస్ట్ చేసి రిమాండ్‌కు పంపేందుకు పోలీసులు ప్రయత్నిస్తున్నారు. కేసులో కొందరు నిందితులను పోలీసులు అరెస్ట్ చేసి మేజిస్ట్రేట్ ముందు హాజరుపరిచారు. ఏడేళ్లలోపు శిక్ష పడే సెక్షన్లే అయినా మేజిస్ట్రేట్ యాంత్రికంగా వారికి రిమాండ్ విధించారు.

# ఎంతదాకైనా పోరాడాల్సిందే...

కాంగ్రెస్ సర్కారు మూర్ఖపు వైఖరిని తిప్పికొట్టాలి

కృష్ణాలో హక్కులను కాపాడాలి

13న నల్గొండలో భారీ బహిరంగ సభ

బీఆర్ఎస్ అధినేత కల్వకుంట్ల చంద్రశేఖర్‌రావు




అక్షిత ప్రతినిధి :

కాంగ్రెస్ ప్రభుత్వ ప్రమాదకర మూర్ఖపు వైఖరిని తిప్పికొట్టి కృష్ణా జలాలపై ప్రాజెక్టులపై తెలంగాణకు రావాల్సిన వాటాను, హక్కులను నూటికి నూరుశాతం కాపాడేందుకు ఎంతదాకనైనా పోరాడాల్సిందేనని బీఆర్ఎస్ అధినేత కల్వకుంట్ల చంద్రశేఖర్‌రావు అన్నారు. మహబూబ్‌నగర్, రంగారెడ్డి, ఖమ్మం, నల్గొండ జిల్లాల ప్రతినిధులతో సమీక్షలో కేసీఆర్ మాట్లాడుతూ తెలంగాణ ఉద్యమంలో సాగునీరు, తాగునీటి హక్కుల కోసం పోరాడడమే కాకుండా 'మా నీళ్లు మాకే' అనే ప్రజా నినాదాన్ని.. స్వయంపాలన ప్రారంభమైన అనతికాలంలోనే నిజం చేసి చూయించిన ఘనత బీఆర్ఎస్ పార్టీ ప్రభుత్వానిదేనని స్పష్టం చేశారు. కేఆర్ఎంబీ పేరుతో కృష్ణా నదీ ప్రాజెక్టులపై తెలంగాణకున్న హక్కులను కైవసం చేసుకునేందుకు కేంద్రం వేసే ఎత్తుగడలను ఎప్పటికప్పుడు తిప్పికొడుతూ కేంద్రం ఒత్తిళ్లను తట్టుకుంటూ పదేండ్ల పాటు బీఆర్ఎస్ ప్రభుత్వం తీవ్రంగా కృషి చేసి కాపాడిందన్నారు. కానీ, కాంగ్రెస్ ప్రభుత్వ అవగాహన రాహిత్యంతో సంతకాలు చేసి తీసుకున్న నిర్ణయంతో భవిష్యత్తులో ప్రాజెక్టుల కట్టలమీదికి కూడా పోలేని పరిస్థితి దాపురించిందని ఆవేదన వ్యక్తం చేశారు. దీన్ని ప్రజా మద్దతుతో తిప్పికొడుతామన్నారు. హైదరాబాద్ రంగారెడ్డి, నల్గొండ, ఖమ్మం, మహబూబ్‌నగర్ ఉమ్మడి జిల్లాల ప్రజలకు సాగునీరు తాగునీరు అందక తిరిగి కరువుకోరల్లో చిక్కుకునే ప్రమాదం పొంచివున్నదని ఆందోళన వ్యక్తం చేశారు. కాంగ్రెస్ ప్రభుత్వ ప్రమాదకర మూర?పు వైఖరిని తిప్పికొట్టి కృష్ణా జలాలపై ప్రాజెక్టులపై తెలంగాణకు రావాల్సిన వాటాను హక్కులను నూటికి నూరుశాతం కాపాడేందుకు ఎంతదాకనైనా పోరాడాల్సిందేనన్నారు. కృష్ణా ప్రాజెక్టులను కేఆర్ఎంబీకి అప్పగిస్తూ రాష్ట్ర ప్రభుత్వం అనుసరిస్తున్న తెలంగాణ వ్యతిరేక వైఖరిని ఖండిస్తూ కేంద్రం నుంచి తెలంగాణ సాగునీటి హక్కులను కాపాడునేందుకు ఈనెల 13న నల్గొండలో భారీ బహిరంగ సభ నిర్వహిస్తున్నట్టు బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ ప్రకటించారు. కృష్ణా నదీజలాలపై తెలంగాణ హక్కులను కాపాడుకోవడం కోసం ఎంతవరకైనా పోరాడుతామని స్పష్టం చేశారు. సమావేశంలో బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్, మాజీ మంత్రులు హరీశ్ రావు, జీ జగదీశ్ రెడ్డి, శ్రీనివాస్ గౌడ్, నిరంజన్ రెడ్డి, సబితా ఇంద్రారెడ్డి, తలసాని శ్రీనివాస్ యాదవ్, మల్లారెడ్డి, పువ్వాడ, సత్యవతి రాథోడ్‌తో పాటు ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు, ఎంపీలు, జడ్పీ చైర్మన్లు, మున్సిపల్ చైర్మన్లు, రైతుబంధు సమితి జిల్లా అధ్యక్షులు పాల్గొన్నారు.

# బటన్ నొక్కుడు.. జగన్ బొక్కుడు

విద్యుత్ ఛార్జీల పెంపుతో రూ. 64 వేల కోట్ల భారం

ఒక్కో కుటుంబం రూ.8 లక్షలు నష్టపోయింది

వచ్చేది టిడిపి-జనసేన కూటమి ప్రభుత్వమే

మాడుగులలో 'రా.. కదలిరా' బహిరంగ సభలో చంద్రబాబు

అనకాపల్లి, అక్షిత ప్రతినిధి :

బటన్ నొక్కుతున్నానని జగన్ గొప్పలు చెబుతున్నారని.. 'బటన్ నొక్కుడు కాదు.. నీ బొక్కుడు సంగతేంటి' అని టిడిపి అధినేత చంద్రబాబు ప్రశ్నించారు. ప్రజలపై భారం వేసిన గజదొంగ జగన్‌రెడ్డి అని, విద్యుత్ ఛార్జీలు పెంచి రూ. 64 వేల కోట్ల భారం ప్రజలపై మోపారని చంద్రబాబు మండిపడ్డారు. చివరకు చెత్తపై కూడా పన్ను వేశారని, ఆర్టీసీ ఛార్జీలు పెంచి ప్రజలపై భారం వేశారని చంద్రబాబు దుయ్యబట్టారు. సీఎం బటన్ నొక్కుడుతో ఒక్కో కుటుంబం రూ.8 లక్షలు నష్టపోయిందని, జగన్‌ది ఉత్తుత్తి బటన్ నొక్కుడని ప్రజలు గమనించాలన్నారు. తెలుగుదేశం జాతీయ అధ్యక్షుడు నారా చంద్రబాబు నాయుడు సోమవారం అనకాపల్లి జిల్లా, మాడుగులలో 'రా.. కదలిరా' బహిరంగ సభ నిర్వహించారు. ఈ సభకు టీడీపీ, జనసేన నేతలు, కార్యకర్తలు, అభిమానులు పెద్ద ఎత్తున హాజరయ్యారు. ఈ సందర్భంగా చంద్రబాబు మాట్లాడుతూ.. 64 రోజుల్లో టీడీపీ- జనసేన ప్రభుత్వం రాబోతోందని, ఈ ఎన్నికలు ఏపీ ప్రజల భవిష్యత్ కోసమని, ఎన్నికల్లో రాష్ట్రం .. ప్రజలు గెలవాలని చంద్రబాబు ఆకాంక్షించారు. రాష్ట్రంలో సైకో పాలన అంతం చేస్తే తప్ప భవిష్యత్ లేదని, సైకో సీఎంను తన జీవితంలో ఎప్పుడూ చూడలేదని అన్నారు. జాబ్ క్యాలండర్‌కు ఎందుకు జగన్ బటన్ నొక్కలేదని చంద్రబాబు ప్రశ్నించారు. మద్య నిషేధం, సీపీఎస్ రద్దుపై బటన్ ఎందుకు నొక్కలేదన్నారు. రాష్ట్రంలో రోడ్ల బాగు కోసం ఎందుకు బటన్ నొక్కలేదు?.. డీఎస్సీ కోసం ఇన్నాళ్లూ ఎందుకు బటన్ నొక్కలేదు జగన్‌రెడ్డి అంటూ ప్రశ్నించారు. 'జాబు రావాలంటే.. బాబు రావాల్సిందే'నని చంద్రబాబు వ్యాఖ్యనించారు. మైనింగ్ బటన్ నొక్కి భూగర్భ సంపద దోచేశారని, ఇసుక బటన్ నొక్కి తాడేపల్లికి సంపద తరలించారని, జగన్ బటన్ డ్రామాలు ప్రజలకు తెలిసిపోయాయని చంద్రబాబు నాయుడు అన్నారు. రేపు ప్రజలంతా ఒకే బటన్ నొక్కుతారని, ప్రజలు నొక్కే బటన్‌తో జగన్ ఇంటికి వెళ్లడం ఖాయమని అన్నారు. ధనదాహంతో జగన్ ఉత్తరాంధ్రను ఊడ్చేశారని, రుషికొండను జగన్ ఆనకొండలా మింగేశారని దుయ్యబట్టారు. రుషికొండపై రూ.500 కోట్లతో ప్యాలస్ కట్టుకున్నారని, విశాఖలో రూ.40 వేల కోట్లు జగన్ దోచుకున్నారని చంద్రబాబు ఆరోపించారు. జగన్ తన సలహాదారులకు రూ.వందల కోట్లు దోచిపెట్టారని, ఒక్క సజ్జల రామకృష్ణా రెడ్డికే సీఎం రూ.150 కోట్లు దోచి పెట్టారని చంద్రబాబు ఆరోపించారు. లూలూ కంపెనీని తరిమికొట్టి ఆ భూమి మింగేశారన్నారు. విశాఖ ఉక్కుపై ముఖ్యమంత్రి ఒక్క మాట కూడా మాట్లాడలేదని విమర్శించారు. దోచుకోవడమే తప్ప.. జగన్‌కు ఉత్తరాంధ్రపై ప్రేమ లేదన్నారు. విశాఖను గంజాయి కేంద్రంగా.. క్రైమ్ సిటీగా మార్చారని, గంజాయి అమ్ముతూ ఏపీ పోలీసులు హైదరాబాద్‌లో దొరికిపోయారన్నారు. జగన్‌రెడ్డి లాంటి సీఎం మనకు అవసరమా అని చంద్రబాబు ప్రజలనుద్దేశించి వ్యాఖ్యానించారు. వచ్చే ఎన్నికల్లో రాష్ట్రం, రాష్ట్ర ప్రజలు గెలవాలని టీడీపీ అధినేత చంద్రబాబు అన్నారు. రాష్ట్ర ప్రజలందరికీ న్యాయం చేసే బాధ్యత తమదేనని చంద్రబాబు చెప్పారు. ఆయన పుణ్యం వల్లే చెత్తపన్ను వచ్చిందని ఎద్దేవా చేశారు. వైసీపీని బంగాళాఖాతంలో కలపాలని చెప్పారు. సైకో పాలన అంతం చేస్తే తప్ప మనకు భవిష్యత్తు లేదని అన్నారు. విశాఖను క్రైమ్ సిటీగా, గంజాయి కేంద్రంగా మార్చేశారని విమర్శించారు. తన సొంత పత్రిక సాక్షికి జగన్ వందల కోట్లు దోచిపెట్టాడని చంద్రబాబు మండిపడ్డారు. ఏపీ పోలీసులు హైదరాబాద్ లో గంజాయి అమ్ముతూ దొరికిపోయారని అన్నారు. రాష్ట్ర ప్రజలందరికీ న్యాయం చేసే బాధ్యత తమదేనని చంద్రబాబు చెప్పారు. ఐదేళ్లలో 20 లక్షల ఉద్యోగాలను కల్పిస్తామని.. ఉద్యోగం వచ్చేంత వరకు నిరుద్యోగ భృతి ఇస్తామని చెప్పారు. ఆడబిడ్డ నిధి కింద నెలకు రూ. 1,500 ఇస్తామని.. ఇంట్లో ఎంత మంది ఆడబిడ్డలు ఉంటే అందరికీ ఇస్తామని తెలిపారు. తల్లికి వందనం పేరుతో పిల్లలకు రూ.15 వేలు ఇస్తామని అన్నారు. ఇంట్లో ఎంత మంది పిల్లలు ఉంటే అందరికీ ఇస్తామని చెప్పారు. ఆడబిడ్డల కోసం ఉచితంగా 3 గ్యాస్ సిలిండర్లు ఇస్తామని తెలిపారు. ఆర్టీసీ బస్సుల్లో మహిళలకు ఉచిత ప్రయాణ సౌకర్యాన్ని కల్పిస్తామని చెప్పారు. ఉద్యోగులకు వర్క్ ఫ్రమ్ హౌమ్ అవకాశం కల్పిస్తామని చెప్పారు. రైతును రాజుగా చేస్తామని.. ఏడాదికి రూ. 20 వేల ఆర్థిక సాయం అందిస్తామని హామీ ఇచ్చారు. ప్రతి నెల ఒకటో తేదీన ఇంటి వద్దకే వచ్చి అందరికీ పెన్షన్ ఇస్తామని చెప్పారు. పేదలకు 2 సెంట్ల ఇంటి స్థలం ఇస్తామని తెలిపారు. టిడ్కో ఇళ్లను ఉచితంగా ఇస్తామని చెప్పారు. అయ్యన్నాపాత్రుడు తదితరులు పాల్గొన్నారు.

# జీడిమెట్ల ఇన్స్పెక్టర్ కు సన్మానం




మేడ్చల్, అక్షిత బ్యూరో:

జీడిమెట్ల పోలీస్ స్టేషన్ సర్కిల్ ఇన్స్పెక్టర్ శ్రీనివాస్ ని మంగళవారం మర్యాదపూర్వంగా కలిసిన శాలువాతో సన్మానించన జిహెచ్ఎంసి డివిజన్ అధ్యక్షులు పుప్పాల భాస్కర్. పోలే శ్రీకాంత్. ఇన్స్పెక్టర్ శ్రీనివాస్ కు అభినందనలు తెలిపారు..

# నేడు మిర్యాలగూడలో గంటన్నర విద్యుత్ సరఫరా నిలిపివేత

మిర్యాలగూడ, అక్షిత ప్రతినిధి :



మిర్యాలగూడ మున్సిపాలిటీ పరిధిలో ఈ నెల 7ఉదయం 7-30 నుండి 9 గంటల వరకు ఎఫ్సిఐ సబ్ స్టేషన్ నుండి ఇండస్ట్రియల్ వన్ ఫీడర్, ఎఫ్సిఐ ఫీడర్ విద్యుత్ సరఫరా ఉండదని టూ టౌన్ ఏఇ వెంకటేశ్వర్లు ఒక ప్రకటనలో తెలిపారు. రైల్వే ట్రాక్ నుండి ఫ్లైఓవర్ దాకా రోడ్డు సైడ్ విద్యుత్ స్తంభాలు సరి చేయటం వలన విద్యుత్ సరఫరా నిలిపి వేస్తున్నట్టు విద్యుత్ వినియోగదారులు సహకరించాలని కోరారు.

# లక్నో జైలులో హెచ్ఐవి కలకలం

## 63 మంది ఖైదీలకు నిర్ధారణ

లక్నో,అక్షిత ప్రతినిధి :

ఉత్తర్‌ప్రదేశ్‌లోని లక్నో జిల్లా కారాగారంలో కలకలం రేగింది. అందులో శిక్ష అనుభవిస్తున్న 63 మంది ఖైదీలకు హెచ్ఐవీ పాజిటివ్ అని నిర్ధరణ అయ్యింది. డిసెంబర్‌లో నిర్వహించిన పరీక్షల్లో 36 మందికి ఈ వైరస్ సోకినట్లు తేలగా.. తాజాగా ఆ సంఖ్య మరింత పెరిగినట్లు అధికారులు వెల్లడించారు. అయితే, వైరస్ వ్యాప్తికి గల కారణాలపై స్పష్టత కొరవడింది. వీరిలో చాలామందికి డ్రగ్స్ తీసుకునే అలవాటుందని, వాటిని శరీరంలోకి ఎక్కించుకునే క్రమంలో ఒకరు ఉపయోగించిన సిరంజిని మరొకరు వాడటం వల్లే ఈ వైరస్ వ్యాపించిందని ప్రాథమికంగా అంచనా వేస్తున్నారు. వీరందరికీ ముందే హెచ్ఐవీ ఉందని, ఈ జైలులోకి వచ్చిన తర్వాత ఎవరికీ సంక్రమించలేదని అంటున్నారు. తాజా పరిస్థితుల నేపథ్యంలో బాధితులందరికీ లఖ్‌నవూలోని ఓ ఆస్పత్రిలో చికిత్స అందిస్తున్నట్లు జైలు అధికారులు తెలిపారు. వారి ఆరోగ్యంపై ఎప్పటికప్పుడు ఆరా తీస్తున్నట్లు చెప్పారు. గత ఐదేళ్లలో ఈ జైలులో ఇంతపెద్ద మొత్తంలో హెచ్ఐవీ కేసులు బయటపడటం ఇదే తొలిసారి. దీనికి గల కారణాలను గుర్తించేందుకు ప్రత్యేకంగా దర్యాప్తు చేపడుతున్నట్లు తెలిపారు. ఒక్కసారిగా భారీ సంఖ్యలో కేసులు నమోదుకావడంతో ఇక్కడి మిగతా ఖైదీల ఆరోగ్యం, భద్రతపై ఆందోళన వ్యక్తమవుతోంది. కేసుల సంఖ్య పెరగకుండా వైద్యారోగ్యశాఖ సూచన మేరకు నియంత్రణ చర్యలు చేపట్టినట్లు అధికారులు పేర్కొన్నారు.

# మనీష్ సిసోడియాకు స్వల్ప ఊరట

## వారానికోసారి భార్యను కలిసేందుకు అనుమతి

న్యూఢిల్లీ, అక్షిత ప్రతినిధి :

మద్యం కుంభకోణం కేసులో ఏడాదిగా జైలు శిక్ష అనుభవిస్తున్న ఢిల్లీ మాజీ ఉప ముఖ్యమంత్రి మనీష్ సిసోదియాకు కొంత ఉపశమనం లభించింది. అనారోగ్యంతో బాధపడుతున్న తన భార్యను వారానికి ఒకసారి కలిసేందుకు ఢిల్లీలోని రూస్ అవెన్యూ కోర్టు సోమవారం ఆప్ నేతకు అనుమతినిచ్చింది. తన భార్యను వారానికోసారి కలిసేందుకు కస్టడీ పెరోల్‌కు అనుమతించాలని ఆయన అభ్యర్థించగా కోర్టు అందుకు అంగీకరించింది. న్యాయమూర్తి ఎంకే నాగ్‌పాల్ ఫిబ్రవరి 2న దరఖాస్తుపై ఈడీకి నోటీసు జారీ చేస్తూ, మొదటి దరఖాస్తు తన రెగ్యులర్ బెయిల్ కోసం, రెండవది అనారోగ్యంతో ఉన్న భార్యను వారానికి రెండు రోజులు కలిసేందుకు కస్టడీ పెరోల్ కోసం అని పేర్కొన్నారు. గత ఏడాది ఫిబ్రవరి 26న మనీష్ సిసోడియాను సీబీఐ అరెస్టు చేసింది. మార్చి 9న ఈడీ అరెస్టు చేసింది. నిందితుడు మనీష్ సిసోడియా కార్యకలాపాల వల్ల దాదాపు రూ.622 కోట్ల కుంభకోణం జరిగిందని ఈడీ ఆరోపించింది. ఆయన ముందస్తు బెయిల్ దరఖాస్తులను హైకోర్టు, ట్రయల్ కోర్టు గత ఏడాది మే 30న తిరస్కరించాయి.

# బాల్క సుమన్ వెంటనే ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి, బహిరంగ క్షమాపణ చెప్పాలి...

## డీసీసీ అధ్యక్షులు, మాజీ ఎమ్మెల్యే కొమ్మూరి ప్రతాప్ రెడ్డి....







**జనగామ, అక్షిత ప్రతినిధి:**

సోమవారం నాడు మంచిర్యాలలో తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని చెప్పు చూపిస్తూ కొడతానని చెప్పిన బాల్క సుమన్ వ్యాఖ్యలకు నిరసిస్తూ మంగళవారం రోజు జనగామ పట్టణ అంబేద్కర్ చౌరస్తాలో కాంగ్రెస్ పార్టీ శ్రేణులు గౌరవనీయులు జనగామ జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు, మాజీ ఎమ్మెల్యే కొమ్మూరి ప్రతాపరెడ్డి ఆదేశానుసారం, పెద్ద ఎత్తున బాల్క సుమన్ , టిఆర్ఎస్ మాజీ ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖర రావు కల్వకుంట్ల తారకరామారావు హరీష్ రావు చిత్రపటాన్ని చెప్పుల దండేసి ఊరేగించడం జరిగింది.గౌరవ ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి గారిని ఎప్పుడైనా ఎక్కడైనా అనవసర వ్యాఖ్యలు చేస్తే అసభ్యకరమైనటువంటి వ్యాఖ్యలు చేస్తే కాంగ్రెస్ పార్టీ శ్రేణులు ఊరుకోమని అన్నారు. 55 రోజుల్లోనే ఆరు గ్యారెంటీలలో నాలుగు గ్యారెంటీలను అమలు చేసి తెలంగాణ ప్రజల హృదయాలలో చిరస్థాయిగా మిగిలిపోయే ప్రజా నాయకుడిగా ప్రజాధరణ పొందుతుంటే ఎన్నికల్లో రానున్న కాలంలో బారాస పార్టీ మనుగడ కోల్పోతుందని కాంగ్రెస్ పార్టీకి ప్రజల్లో వచ్చిన ఆదరణను చూసి ఓర్వలేక ఇలాంటి చిల్లర వ్యాఖ్యలు చేస్తున్నారని తెలిపారు. మరొక్కసారి కాంగ్రెస్ పార్టీని గానీ కాంగ్రెస్ ప్రభుత్వాన్ని గాని ఏ రోజు తక్కువ చేసి మాట్లాడిన కాంగ్రెస్ పార్టీ చూస్తూ ఊరుకోదని జనగామ జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కొమ్మూరి ప్రతాపరెడ్డి తీవ్రంగా భారత రాష్ట్ర సమితిని హెచ్చరించారు. ఈ సందర్భంగా అసభ్యకరమైన వ్యాఖ్యలు చేసి చెప్పు చూపించినటువంటి బాల్క సుమన్ ఒక గౌరవప్రదమైనటువంటి ముఖ్యమంత్రి స్థానంలో ఉన్న వ్యక్తిని అవమానపరిచినందుకు చట్టపరంగా తగు విచారణ జరిపి తనని వెంటనే శిక్షించాలని ఈ సందర్భంగా ప్రతాపరెడ్డి హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో జనగామ జిల్లా , పట్టణ ముఖ్య నాయకులు ,కార్యకర్తలు,మహిళ కాంగ్రెస్, యూత్ కాంగ్రెస్, కొమ్మూరి యువసేన ఎన్ ఎస్ యూఐ, అన్ని అనుబంధ సంఘాల నాయకులు పాల్గొని విజయవంతం చేశారు.

# విజయ సాయి రెడ్డి పై డీసీపీకి ఫిర్యాదు...

## జనగామ డిసిసి అధ్యక్షులు, మాజీ ఎమ్మెల్యే కొమ్మూరి ప్రతాపరెడ్డి....



**జనగామ, అక్షిత ప్రతినిధి:**

ప్రజాస్వామ్య స్ఫూర్తికి విరుద్ధంగా రాజ్యాంగాన్ని అవమాన పరుస్తూ తెలంగాణ రాష్ట్రం ప్రభుత్వం కూలిపోతుందని వ్యాఖ్యలపై విజయసాయిరెడ్డి పై చట్టరిత్య చర్యలు తీసుకోవాలని ఫిర్యాదు చేసిన జనగామ జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు కొమ్మూరి ప్రతాప్ రెడ్డి .... ఫిర్యాదుని డీసీపీ గారికి అందించిన జనగామ జిల్లా ముఖ్య నాయకులు పిసిసి సభ్యులు చెంచారపు శ్రీనివాస్ రెడ్డి, లీగల్ సెల్ సెక్రటరీ ఆలేటి సిద్ధి రాములు,మాజీ కౌన్సిలర్ మేడ శ్రీనివాస్ ,పట్టణ మాజీ అధ్యక్షుడు చెంచారపు బుచ్చిరెడ్డి, మాజీ మున్సిపల్ చైర్మన్ వేమళ్ళ సత్యనారాయణ రెడ్డి, ఎస్సీ సెల్ జిల్లా అధ్యక్షుడు నల్ల శ్రీరాములు ,మహిళ కాంగ్రెస్ జిల్లా అధ్యక్షురాలు బడికే ఇందిరా కృష్ణస్వామి, పట్టణ మహిళా అధ్యక్షురాలు కౌన్సిలర్ జక్కుల అనిత వేణు,బొట్ల నర్సింగరావు, లింగాల నర్సిరెడ్డి ,నూకల బాల్ రెడ్డి,అండాలు, మున్ని బేగం,తోట లావణ్య,బృంగి భాస్కర్, మచ్చ ప్రవీణ్, మాజీ కౌన్సిలర్ మంగసత్యం,గంధమల్ల కమలాకర్, జనార్ధన్, గాజే అనిల్,లింగాల వెంకట రాం రెడ్డి,వంగపల్లి శ్యామ్,మిద్దెపాక స్టాలిన్, తదితరులు పాల్గొన్నారు.

# మృతుని కుటుంబానికి 5000/- ఆర్థిక సహాయం, పరామర్శ...

## సామాజిక సేవకులు కోడూరు శివకుమార్ గౌడ్...

**జనగామ, అక్షిత ప్రతినిధి:**

జనగామ జిల్లా బచ్చన్నపేట మండలంలో మృతుని కుటుంబాన్ని పరామర్శించిన సామాజిక సేవకులు కోడూరు శివకుమార్ గౌడ్ ... మంగళవారం రోజున కొన్నే గ్రామంలో పసుల బోర్ర పెద్దులు అనారోగ్యంతో మృతి చెందగా వారి కుటుంబాన్ని పరామర్శించి, వారికి మనోధైర్యం చెప్పి వారి అంత్యక్రియలకు గాను 5000/- ఐదు వేల రూపాయలు ఆర్థిక సాయం అందజేసి ఆ కుటుంబానికి అండగా ఉంటామని తెలిపారు. ఈ కార్యక్రమంలో ముదిరాజ్ కుల సంఘ పెద్దలు యాట రామచంద్రయ్య, కురాము కనకయ్య, కురాము రాములు, పసల కిష్టయ్య, నాగపురి బిక్షపతి, పిట్టల బాలరాజు, పసుల శ్రీనివాస్, కురాము భాస్కర్, పసుల సురేష్, పసుల కమలాకర్, కొంక కనకయ్య, పసుల రవి, చేక్క కనకయ్య, తదితరులు పాల్గొన్నారు.



# బాల్క సుమన్ చేసిన వ్యాఖ్యలను ఖండించిన గ్రామ శాఖ అధ్యక్షులు



**చేర్యాల,ఫిబ్రవరి 6 అక్షిత ప్రతినిధి:**

తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి ఏనుముల రేవంత్ రెడ్డి పై అనుచిత వ్యాఖ్యలు చేసిన బిఆర్ఎస్ మాజీ ఎమ్మెల్యే బాల్క సుమన్ పై, తీవ్రంగా ఖండించిన కాంగ్రెస్ గ్రామ శాఖ అధ్యక్షులు చెన్నమల్లు బాబు. మంగళవారం మండలానికి చెందిన నాగపురి గ్రామంలో ఆయన మీడియాతో మాట్లాడుతూ మంచిర్యాలలో సీఎం రేవంత్ రెడ్డిని చెప్పు చూపిస్తూ కొడతానని చెప్పిన బాల్క సుమన్ మాటలకు చిన్నమల్ల బాబు తీవ్ర స్థాయిలో మండిపడ్డారు.ఒక ముఖ్యమంత్రి స్థాయిలో ఉన్నటువంటి వ్యక్తిపై ఇలాంటి వ్యాఖ్యలు చేస్తే ఊరికినేది లేదని హెచ్చరించారు. ఈ సమావేశంలో గ్రామ కమిటీ సభ్యులు తదితరులు ఉన్నారు.

# ప్రతిభ కనబరిచిన దాచారం విద్యార్థులు




**చేర్యాల(బెజ్జంకి),ఫిబ్రవరి 6 అక్షిత ప్రతినిధి:**

బెజ్జంకి మండలంలోని దాచారం గ్రామ జెడ్పిహెచ్ఎస్ పాఠ శాలలో జరిగిన ఇంగ్లీష్ గ్రాండ్ టెస్ట్ లో ప్రతిభ కనబర్చిన విద్యార్థుల కు,మంగళవారం ఆంగ్ల ఉపాధ్యాయులు,సంఘ సేవకులు అందె విజయ్ కుమార్ సహకారంతో మెమంటో లు మరియు మెడల్స్ లను హెచ్ఎం కృష్ణకుమారి చేతుల మీదుగా విద్యార్థులకు పంపిణీ చేశారు.ఈ కార్యక్రమం లో ఉపాధ్యాయులు మల్లారెడ్డి, సిద్దిరాములు, తిరుపతి, సమతా, శారద, సత్యానంద్, రజనీష్,రమ్య తదితరులు పాల్గొన్నారు.

# టిఆర్ఎస్ నాయకులు మాట్లాడిన తీరు ప్రజాస్వామ్యం అపహాస్యం చేసేటట్లు ఉంది

## బాల్కసుమన్ సంస్కార హీనంగా మాట్లాడుతున్నారు

## బానిస బాల్క సుమన్ ఖబడ్దార్



**శేరిలింగంపల్లి అక్షిత ప్రతినిధి...**

కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ వి జగదీశ్వర్ గౌడ్ శేరిలింగంపల్లి కాంగ్రెస్ పార్టీ శ్రేణులు
శేరిలింగంపల్లి నియోజకవర్గ పరిధిలో మియాపూర్ ఆల్విన్ ఎక్స్ రోడ్ వద్ద 108 డివిజన్ సీనియర్ కాంగ్రెస్ నాయకులు. మన్నేపల్లి సాంబశివరావు ఆధ్వర్యంలో నాయకులు కార్యకర్తలు బాల్కసుమన్ దిష్టిబొమ్మను దహనం చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో మన్నేపల్లి సాంబశివరావు. నడిమింటి. కృష్ణ దోర్నాల రవికుమార్. సాంబశివరావు ఆర్టీసీ రామ్మోహన్రావు. శ్రీనివాస్ గౌడ్. నాగర్ల గిరిబాబు. వీడియో శ్రీనివాస్. గంగారం సంగారెడ్డి. నల్లమల రమేష్. ఎన్విఆర్ చౌదరి. దేవదుర్గా గిరి. సాయి యాదవ్. చింతల సురేష్. తడికుంట్ల రాంబాబు నవీన్, ప్రవీణ్. బాలుమహేందర్. హరీష్. నరసింహ. సత్యమ్ శ్రీకాంత్. రఘు. నరేష్. నారా రాజశేఖర్ రెడ్డి. అల్లూరిబాబు. బిషు. గణపతి పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ బాల్కసుమన్ కు సీఎం రేవంత్ రెడ్డిపై విమర్శలు చేసే అర్హత లేదు బానిసలు గా బతుకుతూ అత్మ గౌరవం లేని మూరు?లు ప్రజలే ఎన్నికలలో తగిన శాస్తి చేసిన బుద్ధి లేని బాల్క సుమన్ ప్రజలే చెప్పుల దెబ్బలతో సన్మానం చేస్తారు అని అన్నారు. దళితుడే ముఖ్యమంత్రి అని అధికారము లోకి వచ్చిన కెసిఆర్ తొత్తులుగా వ్యవహరిస్తున్న తీరును ప్రజలు గమనిస్తున్నారు అని అన్నారు.

# బాల్క సుమన్ దిష్టిబొమ్మను దగ్ధం చేసిన కాంగ్రెస్ నాయకులు

**చేర్యాల,ఫిబ్రవరి 6 అక్షిత ప్రతినిధి:**

మంచిర్యాలలో సోమవారం తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని చెప్పు చూపిస్తూ కొడతానని చెప్పిన బిఆర్ఎస్ మాజీ ఎమ్మెల్యే బాల్క సుమన్ చేసిన అనుచిత వ్యాఖ్యలకు నిరసిస్తూ, జనగామ డిసిసి అధ్యక్షులు, నియోజకవర్గ ఇన్చార్జ్ కొమ్మూరి ప్రతాప్ రెడ్డి ఆదేశాల మేరకు, మంగళవారం చేర్యాల పట్టణ కేంద్రంలో పాత బస్టాండ్ వద్ద రేవంత్ రెడ్డి పై సుమన్ చేసిన వ్యాఖ్యలకు నిరసనగా కాంగ్రెస్ పార్టీ నాయకుల ఆధ్వర్యంలో బాల్క సుమన్ దిష్టి బొమ్మను దహనం చేయడం జరిగింది. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ బాల్కన్ సుమన్ నీకు ఏ అర్హత ఉందని సీఎం హోదాలో ఉన్న మా రేవంత్ రెడ్డి పై వ్యాఖ్యలు చేయడం కాంగ్రెస్ పార్టీ తరపున తీవ్రంగా ఖండిస్తున్నామని, కాంగ్రెస్ ప్రభుత్వం 6 గ్యారంటీలను పథకాలను అమలు చేస్తూ ప్రజలకు చేరవేస్తుంటే ఓర్వలేకే, ఇలాంటి వ్యాఖ్యలు చేస్తున్నారని మండిపడ్డారు. మరోసారి కాంగ్రెస్ ప్రభుత్వం పై గాని,పార్టీ నాయకులపై గాని ఇలాంటి చిల్లర రాజకీయాలు చేస్తే మిమ్మల్ని వదిలిపెట్టే ప్రసక్తే లేదని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో చేర్యాల పట్టణ అధ్యక్షులు మంచాల చిరంజీవులు, నాయకులు కాటం మల్లేశం, బుడిగె రమేష్, దాసరి శ్రీకాంత్, వెలుగల రఘువీరు, సానాది భాస్కర్, గద్దల మహేందర్ తదితర నాయకులు పాల్గొన్నారు.



# మేడారం జాతర నిర్వహణ పై మావోయిస్టు లేఖ

**వరంగల్, అక్షిత బ్యూరో:**


భారత కమ్యూనిస్టు పార్టీ(మావోయిస్టు)

భారత కమ్యూనిస్టు పార్టీ మావోయిస్టు జేఎండబ్ల్యు పి. డివిజన్ కమిటీ వెంకటేష్ పేరుతో ములుగు జిల్లాలో మావోయిస్టు లేక కలకలం.. మేడారం జాతర పూర్తిగా ఆదివాసి సాంప్రదాయాలతో నిర్వహించాలని డిమాండ్ హిందూ సాంప్రదాయాలైన లడ్డు, పులిహోర కాకుండా బెల్లం ప్రసాదంగా ఇవ్వాలని లేఖలో పేర్కొన్నారు జాతర ముగిసిన వెంటనే పరిసర ప్రాంతాల స్థానికులకు వ్యాధులు రాకుండా పారిశుద్ధ్య పనులు చేపట్టాలని డిమాండ్ చేశారు. జాతర కోసం పంటలు కోల్పోయిన బాధితులకు నష్టపరిహారం చెల్లించాలని డిమాండ్ చేశారు.

# క్షేత్ర స్థాయిలో బల్దియా ద్వార ప్రజలకు అందుతున్న సేవలు తనిఖీ చేసిన కమిషనర్ షేక్ రిజ్వాన్ బాషా



**వరంగల్, అక్షిత బ్యూరో:**

వరంగల్. జిడబ్ల్యూఎంసీ కమిషనర్ షేక్ రిజ్వాన్ బాషా గ్రేటర్ వరంగల్ లోని చింతగట్టు, హాసన్ పర్తి,జవహర్ నగర్, తదితర ప్రాంతాల్లో క్షేత్ర స్థాయిలో పర్యటించి నల్లాల ద్వారా ఇళ్లకు అందుతున్న తాగునీరు, పారిశుద్ధ్యం, పారిశుధ్య కార్మికులు హాజరు ఇంజనీరింగ్ అభివృద్ధి పనుల ప్రగతి పరిశీలించి పక్కా నిర్వహణకు సంబంధిత మునిసిపల్ అధికారులను ఆదేశించారు.

# మెడికల్ థర్డ్ పార్టీ ఉద్యోగులకు కనీస వేతనం రూ.26,000 చెల్లించాలి



**వరంగల్, అక్షిత బ్యూరో:**

ఫిబ్రవరి 16 న జరిగే దేశవ్యాప్త సమ్మెను జయప్రదం చేయాలనిప్రభుత్వ ఆసుపత్రుల్లో పనిచేస్తున్న థర్డ్ పార్టీ కాంట్రాక్ట్ ఉద్యోగులైన, శానిటేషన్, పేషెంట్కేర్, సెక్యూరిటీ సిబ్బంది కనీస వేతనం రూ. 26వేలు ఇవ్వాలని ఏఐటియూసీ జిల్లా ప్రధాన కార్యదర్శి గన్నారపు రమేష్ డిమాండ్ చేశారు. ఈనెల 8వ తేదీన హాల్ ట్రేడ్ యూనియన్ ఆధ్వర్యంలో డీసెంట్ ఫంక్షన్ హాల్ లో జరుగు సదస్సును విజయవంతం చేయాలని కార్మికులను కోరారు. ఈ కార్యక్రమంలో ఏఐటీయూసీ జిల్లా ఉపాధ్యక్షులు ఎండి యాకూబ్ సి కె ఎం హాస్పిటల్ అధ్యక్ష కార్యదర్శులు కలకోట రాజు నాగవెల్లి శంకర్ సక్కుబాయి శోభ రఘు వరప్రసాద్ సంధ్య కళ్యాణి పద్మ అనిత సురేష్ వీరన్న శ్రీశైలం తో పాటు తదితరులు పాల్గొన్నారు.

# వీధి,పెంపుడు కుక్కల పెంపకం పై అవగాహన కార్యక్రమం నిర్వహించిన బల్దియా




**వరంగల్, అక్షిత బ్యూరో:**

వరంగల్ జీ డబ్ల్యు ఎం సి ఆధ్వర్యం లో వెంకటేశ్వర గార్డెన్స్ లో ఏర్పాటు చేసిన వీధి కుక్కల,పెంపుడు కుక్కలపై నిర్వహించిన అవగాహన కార్యక్రమానికి ముఖ్య అతిధి గా హాజరై ప్రసంగించిన నగర మేయర్ గుండు సుధారాణి.. ఈ కార్యక్రమం లో బల్దియా కమీషనర్ షేక్ రిజ్వాన్ భాషా,హన్మకొండ జిల్లా అదనపు కలెక్టర్ రాధికా గుప్తా, అదనపు కమీషనర్, ఆరోగ్యశాఖ అధికారి రాజేష్ , జిల్లా అధికారులు , కార్పొరేటర్లు, ఆర్పీలు, తదితరులు పాల్గొన్నారు.



www.aakshitha.com
People's voice
అక్షిత
జాతీయ దినపత్రిక
AKSHITHA NATIONAL DAILY

**సంపాదకీయం...**

# పోరుబాటలో ఐరోపా రైతాంగం, అనేక దేశాల్లో రోడ్ల దిగ్బంధనం !



ఐరోపా యూనియన్ పార్లమెంటు ఎన్నికలు త్వరలో జరగనున్నాయి. పార్టీలన్నీ సిద్ధం అవుతుండగా వివిధ దేశాల్లో రైతులు పోరుబాట పడుతున్నారు. నిన్న జర్మనీ, రుమేనియాలో, నేడు ఫ్రాన్సు, ఇతర దేశాల్లో రైతులు రోడ్డెక్కారు. అనేక దేశాల్లో వివిధ రూపాల్లో ఆందోళనలు జరుగుతున్నాయి. అక్కడ రైతులు మన మాదిరిగా జెండాలు పట్టుకొని ప్రదర్శనలు చేయటానికి బదులు ట్రాక్టర్లు, ట్రక్కుల వంటి వాటితో వచ్చి ఎక్కడికక్కడ రోడ్ల మీద నిలిపివేసి నిరసన తెలుపుతున్నారు. అనేక యాప్‌లు అందుబాటులోకి వచ్చాయి. టిక్‌టాక్ వంటి వాటిలో నిరసన వీడియోలు నింపుతూ ప్రచారంలో పెడుతున్నారు. ఐరోపా సామాజిక మాధ్యమాల్లో ఆకర్షిస్తున్న పదాల జాబితాలో "రైతులు" కూడా చేరిందంటే సమస్యల తీవ్రతకు అద్దం పడుతున్నది. బ్రసెల్స్‌లో జరుగుతున్న ఐరోపా యూనియన్ సమావేశాల సందర్భంగా తమ నిరసన వెల్లడిస్తూ బెల్జియం, ఫ్రాన్స్, ఇటలీ తదితర దేశాల్లో రైతులు (జనవరి 31) బుధవారం నాడు ఆందోళనకు దిగారు. నౌకాశ్రయాలు, ఇతర ఆర్థిక కేంద్రాలలో లావాదేవీలను జరగకుండా చేశారు. అనేక చోట్ల ట్రాక్టర్లు, ఇతర వ్యవసాయ వాహనాలతో రోడ్లను దిగ్బంధనం చేశారు. బ్రసెల్స్ నగరంలో ప్రవేశించేందుకు రైతులు పెద్ద ఎత్తున నలుమూలల నుంచీ తరలి వస్తున్నట్లు వార్తలు వచ్చాయి. గురువారం నాడు నిరసన తెలపనున్నట్లు ప్రకటించారు. అనేక చోట్ల పౌర జీవనానికి కూడా ఆటంకం కలిగింది. రైతుల సమస్యలను వినాల్సి ఉందని బెల్జియం ప్రధాని అలెగ్జాండర్ డెకరో అన్నాడు. వాతావరణ మార్పుల నుంచి పర్యావరణ కాలుష్యం వరకు అనేక పెద్ద సమస్యలను వారు ఎదుర్కొంటున్నారని చెప్పాడు. తీవ్ర వ్యతిరేకత వెల్లడవుతున్న కారణంగా దక్షిణ అమెరికా దేశాలతో స్వేచ్ఛా వాణిజ్య ఒప్పందాన్ని తాత్కాలికంగా పక్కన పెడుతున్నట్లు ఫ్రెంచి అధ్యక్షుడు మాక్రాన్ ప్రకటించాడు. ఐరోపా యూనియన్ పార్లమెంటు ఎన్నికలు త్వరలో జరగనున్నాయి. పార్టీలన్నీ సిద్ధం అవుతుండగా వివిధ దేశాల్లో రైతులు పోరుబాట పడుతున్నారు. నిన్న జర్మనీ, రుమేనియాలో, నేడు ఫ్రాన్సు, ఇతర దేశాల్లో రైతులు రోడ్డెక్కారు. అనేక దేశాల్లో వివిధ రూపాల్లో ఆందోళనలు జరుగుతున్నాయి. అక్కడ రైతులు మన మాదిరిగా జెండాలు పట్టుకొని ప్రదర్శనలు చేయటానికి బదులు ట్రాక్టర్లు, ట్రక్కుల వంటి వాటితో వచ్చి ఎక్కడికక్కడ రోడ్ల మీద నిలిపివేసి నిరసన తెలుపుతున్నారు. అనేక యాప్‌లు అందుబాటులోకి వచ్చాయి. టిక్‌టాక్ వంటి వాటిలో నిరసన వీడియోలు నింపుతూ ప్రచారంలో పెడుతున్నారు. ఐరోపా సామాజిక మాధ్యమాల్లో ఆకర్షిస్తున్న పదాల జాబితాలో "రైతులు" కూడా చేరిందంటే సమస్యల తీవ్రతకు అద్దం పడుతున్నది. ఐరోపా యూనియన్ దేశాల్లో రుమేనియాలో అత్యధికంగా 35 లక్షల మంది రైతులు ఉన్నారు. జనవరి పది నుంచి వీరితో పాటు రవాణా రంగ కార్మికులు అనేక సందర్భాలలో కలిసే ఆందోళనలు చేస్తున్నారు. ప్రభుత్వానికి సమర్పించిన 47 డిమాండ్ల జాబితాలో డీజిల్ పన్ను తగ్గింపు, మోటారు వాహనాలపై పౌర సంబంధ బీమా ప్రీమియం తగ్గింపు వంటి అంశాలతో పాటు ఉక్రెయిన్ సంక్షోభం ముందుకు తెచ్చిన ప్రధాన అంశాలు ఉన్నాయి. ఐరోపా దేశాల్లో రవాణాకు పర్మిట్లు అవసరం, ఉక్రెయిన్ సంక్షోభం తరువాత వాటిని ఎత్తివేశారు. దాంతో రవాణా ఖర్చులు తక్కువగా ఉండే ఉక్రెయిన్ వాహనాల నుంచి వచ్చిన పోటీని రుమేనియా, ఇతర దేశాల ట్రక్కుల యజమానులు తట్టుకోలేకపోతున్నారు. అంతేకాదు, అక్కడి నుంచి చౌకగా దిగుమతి చేసుకుంటున్న ధాన్యం వంటి వ్యవసాయ ఉత్పత్తుల కారణంగా మిగతా దేశాల్లో ధరలు పడిపోయి రైతాంగానికి గిట్టుబాటు కావటం లేదు. రుమేనియా రాజధాని బుఖారెస్ట్‌లో నిరసన తెలిపేందుకు వచ్చిన వారిని జనవరి పదిన అడ్డుకున్నారు. దాంతో ఇరవై కిలోమీటర్ల పొడవున రైతులు భైఠాయించారు. పది రోజుల తరువాత 21వ తేదీన అనుమతి ఇచ్చారు. అంతకు ముందు ఉక్రెయిన్‌తో రెండు చోట్ల సరిహద్దులను రైతులు దిగ్బంధించారు. మన దేశంలో నిరసన తెలిపిన వారిని రైతులు కాదని ఎలా నిందించారో రుమేనియాలో కూడా అదే జరిగింది. సాధారణ రైతులతో పాటు వ్యవసాయ రంగంతో సంబంధం ఉన్న చిన్న, మధ్య తరగతి వ్యాపారులు కూడా బాసటగా నిలిచారు. నాలుగు శాతం భూమిని సాగు చేయకుండా వదలి వేయాలని, పంటల మార్పిడి పద్ధతిని విధిగా పాటించాలని, రసాయన ఎరువుల వాడకాన్ని ఇరవై శాతం తగ్గించాలనే నిబంధనలను ఐరోపా యూనియన్ అమలు చేయనుంది. దీని వలన ప్రపంచంలో ఇతర రైతులతో చౌకగా వచ్చే దిగుమతులతో తాము పోటీ పడలేమని స్థానిక రైతులు చెబుతున్నారు. దీనికి తోడు ద్రవ్యోల్బణం కారణంగా తమకు నేరుగా ఇచ్చే నగదు విలువ కూడా తగ్గుతున్నదని ఆందోళన వెల్లడిస్తున్నారు. ఉక్రెయిన్ సంక్షోభం ఐరోపా అంతటా రైతాంగాన్ని ప్రభావితం చేయటంతో వారు వీధుల్లోకి వస్తున్నారు. ఉక్రెయిన్‌లో సగటు కమతా విస్తీర్ణం వెయ్యి హెక్టార్లు కాగా, ఐరోపా ఇతర దేశాల సగటు కేవలం 41 హెక్టార్లు మాత్రమే. అందువలన గిట్టుబాటులో కూడా తేడా ఉంటున్నది. ఉక్రెయిన్ దిగుమతులను నిరసిస్తూ పోలాండ్ రైతులు జనవరి 24న దేశవ్యాపితంగా ఆందోళన చేశారు. ఉక్రెయిన్ ధాన్యాన్ని ఆఫ్రికా, ఆసియా మార్కెట్లకు పంపాలి తప్ప ఐరోపా దేశాలకు కాదని పోలాండ్ రైతు సంఘ ప్రతినిధి చెప్పాడు. ఉక్రెయిన్ యుద్ధం కారణంగా ఇప్పటి వరకు స్పెయిన్, ఇటలీ, పోర్చుగీసు రైతులు ప్రభావితం కాలేదని, అయితే పర్యావరణ రక్షణ చర్యలు వారిని కూడా వీధుల్లోకి తీసుకురానున్నాయని విశ్లేషకులు చెబుతున్నారు. స్పెయిన్, పోర్చుగీసులో కొన్ని ప్రాంతాల్లో అనావృష్టి కారణంగా వ్యవసాయానికి వాడే నీటి పరిమాణం మీద ప్రభుత్వాలు ఆంక్షలు విధించాయి. జరిగిన నష్టాలకు తమకు పరిహారం ఇవ్వటం లేదని రైతులు విమర్శించారు. ఒక్కో చోట ఒక్కో సమస్య ముందుకు వస్తుండటంతో గత కొన్ని సంవత్సరాలుగా వివిధ ఐరోపా దేశాల్లో రైతులు రోడ్లెక్కటం ప్రారంభించారు.


# నిఫ్టీ టాప్‌అవుట్ సంకేతాలు

## మార్కెట్ పల్స్

గత కాలమ్‌లో సూచించిన రీతిలోనే ఎన్‌ఎస్‌ఈ నిఫ్టీ పటిష్ఠంగా బౌన్స్‌కావడమే కాదు.. వారంలో చివరిరోజున 22.127 పాయింట్ల వద్ద మరో కొత్త రికార్డుస్థాయిని నెలకొల్పింది. అయితే అక్కడ్నుంచి వేగంగా తగ్గి 21,854 పాయింట్ల వద్ద నిలిచింది. వారం మొత్తం మీద 501 పాయింట్లు లాభపడింది. కేంద్ర ఆర్థిక మంత్రి సమర్పించిన మధ్యంతర బడ్జెట్లో ద్రవ్యలోటు అంచనాను 5.8 శాతానికి తగ్గించడంతో పాటు వచ్చే ఏడాదికి ఆ లోటు 5.1 శాతంగానే ప్రతిపాదించడం, ప్రభుత్వ రుణ సమీకరణ లక్ష్యాన్ని తగ్గించడం వంటి అంశాలు ఇన్వెస్టర్లను ఆకట్టుకోవడంతో శుక్రవారం నిఫ్టీ పెద్ద ర్యాలీ జరపగలిగింది. కానీ అదే రోజున రికార్డు గరిష్ఠం నుంచి మెజారిటీ లాభాల్ని కోల్పోవడం టాప్‌అవుట్‌కు సంకేతమని ఇండియాచార్ట్స్ వ్యవస్థాపకుడు రోహిత్ శ్రీవాస్తవ చెప్పారు. శుక్రవారం నాటి కనిష్ఠస్థాయి 21,805 దిగువన ముగిస్తే స్వల్పకాలిక మార్కెట్ ట్రెండ్ రివర్స్ అయినట్టు పరిగణించవచ్చన్నారు. ఒక రోజున టెక్నికల్ చార్టుల ఆధారంగా ట్రెండ్‌ను అంచనా వేయలేమని, ఈ సోమవారంనాటి కదలికల్ని పరిశీలించాల్సి ఉందని యాక్సిస్ సెక్యూరిటీస్ సీనియర్ వైస్ ప్రెసిడెంట్ రాజేశ్ వివరించారు.

కీలక స్థాయి 21,805

ఈ సోమవారం నిఫ్టీ వ్యవహరించే శైలి రానున్న ట్రెండ్‌కు కీలకమని టెక్నికల్ అనలిస్టులు ఏకాభిప్రాయం వ్యక్తం చేస్తున్నారు. 21,805 పాయింట్ల దిగువన సూచీ ముగిస్తే బలహీనపడుతుందని, ఎగువన క్లోజ్ అయితే మరో కొత్త రికార్డును సృష్టించే ఛాన్స్ ఉందని అంచనా వేస్తున్నారు. 21,805పైన నిఫ్టీ రానున్న కొద్ది



రోజుల్లో 22,300 పాయింట్లను అందుకుంటుందని, అటుపై 22,500 వర కూ పెరిగే అవకాశం ఉందని రాజేశ్ పాల్వియా విశ్లేషించారు. స్వల్పకాలిక ఇన్వెస్టర్లు 21, 650 పాయింట్ల స్థాయిని స్టాప్‌లాస్‌గా నిర్దేశించుకోవాలని సూచించారు. నిఫ్టీ 21,805పైన ముగిస్తే మరో కొత్త గరిష్ఠస్థాయి 22,350 పాయింట్లను చేరవచ్చని రోహిత్ శ్రీవాస్తవ అంచనా వేశారు. ఈ వారం నిఫ్టీకి 21,500, 21,200 స్థాయిల వద్ద మద్దతు లభిస్తుండగా, 22,222, 22,350 స్థాయిలు అవరోధం కల్గించవచ్చని సామ్కో సెక్యూరిటీస్ సీఈవో జిమిత్ మోదీ సాంకేతిక అంచనాల్ని వెల్లడించారు.

# సొంతిల్లు.. ఏది బెటర్

**సొంతిల్లు మనలో ప్రతి ఒక్కరికీ ఓ కామన్ ఎమోషన్, సోషల్ స్టేటస్. ఉద్యోగంలో స్థిరపడగానే మొదటగా ఆలోచించే ఫస్ట్ ఇన్వెస్ట్‌మెంట్ ఆప్షన్ సొంతింటి కల నేరవేర్చుకోవడమే. అయితే ధర కాస్త ఎక్కువ పట్టైనా గృహ ప్రవేశానికి సిద్ధంగా ఉన్న (రెడీ టు మూవ్) ఇంటికి వెళ్దామా.. నాలుగు రోజులు లేటైనా కాస్త తక్కువ ధరకు దొరికే అండర్ కన్‌స్ట్రక్షన్ ప్రాపర్టీ తీసుకుందామా**

అనే డైలమా చాలామందిలో ఉంటోంది. ఇందులో ఉండే ప్లస్, మైనస్ ఏంటో ఒకసారి చూద్దాం.

### నిర్మాణంలో ఉన్న నివాసం

నిర్మాణంలో ఉన్న ప్రాపర్టీ సాధారణంగానే కాస్త రేటు తక్కువగా ఉంటుంది. ఎందుకంటే బిల్డర్‌కు నిధుల కొరత ఉంటుంది కాబట్టి మీరిచ్చే డౌన్ పేమెంట్, బ్యాంకులిచ్చే మైల్ స్టోన్ పేమెంట్‌లతోనే వాళ్ల బర్డెన్ కొద్దిగా తగ్గుతుంది. అందువల్ల తక్కువకే మీకు ఇల్లు లభిస్తుంది. రెడీ టు ఆక్యుపై వాటితో పోల్చితే కనిష్ఠంగా 10 శాతం నుంచి గరిష్ఠంగా 30 శాతం వరకూ ధరలో తేడా ఉండొచ్చు. ఇదే మీకు బాగా కలిసొచ్చే అంశం, టెంప్టింగ్ పాయింట్ కూడా. ఇందులో కాస్త పెద్ద ప్రాపర్టీ కొనేందుకు కూడా అవకాశాలు ఎక్కువే. ప్రీ-ఈఎంఐ చెల్లిస్తారు కాబట్టి వడ్డీ భారం సైతం తక్కువగానే ఉంటుంది. గృహ రుణంపై ఇక్కడ ఇంట్రెస్ట్ మాత్రమే చెల్లిస్తారు.. అసలు చెల్లించరు. ఇక నిర్మాణం జరుగుతోంది కనుక మీ అభిరుచికి తగ్గట్టు మార్పులు, చేర్పులు చేసే అవకాశం ఉంటుంది. ఇప్పటికే కట్టిన ఇంట్లో ఇదంతా చాలా ఖర్చుతో కూడుకున్న వ్యవహారం. బిల్డింగ్ నిర్మాణం ఎలా అవుతోంది.. మెటీరియల్ ఏం వాడుతున్నారు.. వర్క్ ఎంత క్వాలిటీగా ఉందని మీరు ప్రత్యక్షంగా గమనించవచ్చు.

### ఇక సమస్యలివి..

డెవలపర్ ఆర్థిక స్థోమతపై మనకు క్లారిటీ ఉండదు.
అనుకున్న సమయానికి నిర్మాణం పూర్తవుతుందనే కచ్చితమైన భరోసా లేదు.
నిర్మాణ, పర్యావరణ సంబంధ అనుమతులు, ఆక్యుపెన్సీ సర్టిఫికెట్ వంటి వాటిల్లో జాప్యం జరుగవచ్చు. ఒక్కోసారి ఊహించిన దానికంటే చాలా ఆలస్యం కావచ్చు. ఇది ఆర్థికంగా మనపై ప్రభావాన్ని చూపిస్తుంది.
నిర్మాణం ఆలస్యమైతే అటు అద్దె కట్టుకోవాలి, ఇటు ఈఎంఐలు చెల్లించాలి. ఇది మానసిక ఒత్తిడికి దారితీయవచ్చు.
పూర్తయిన ఇల్లుసాధారణంగానే ఈ ఇండ్లు ధర ఎక్కువగా ఉంటాయని ప్రత్యేకించి చెప్పాల్సిన పనిలేదు. నిర్మాణంలో ఉన్న ఇల్లు లేదా ఫ్లాట్.. ఎస్ఎఫ్‌టీ రూ.5,500 ఉంటే, ఇది రూ.6,500/7,000 వరకూ ఉండొచ్చు. అయితే ఎలివేషన్, డిజైన్, నిర్మాణ నాణ్యత అన్నీ మనకు నచ్చితేనే ఎంపిక చేసుకోవచ్చు. కండ్ల ముందు ప్రాపర్టీ కనిపిస్తోంది కాబట్టి మనకు మరింత నమ్మకం కలుగుతుంది. వెంటనే చేరిపోయే అవకాశంతోపాటు ఈఎంఐలో అద్దె నగదు భర్తీ వల్ల భారం ఉండదు. ట్యాక్స్‌పేయర్లు పన్ను మినహాయింపులు, ప్రోత్సాహకాలను వెంటనే పొందవచ్చు.
ఇదీ సంగతి..
రెడీ టు మూవ్ ఇండ్లను కొన్నవారిలో మెజారిటీ కొనుగోలుదారుల నుంచి ఫిర్యాదులు వినిపిస్తున్నాయి. ముఖ్యంగా నిర్మాణంలో నాణ్యతా వైఫల్యాలే ఎక్కువగా కనిపిస్తున్నాయి. బిల్డర్ల అత్యాశ కొంపముంచుతున్నది. ఇండ్లు కడుతున్నప్పుడు నాసిరకం మెటీరియల్ వాడటం, అరకొర వాటర్ క్యూరింగ్ ప్రాసెస్, అగ్గువకే దొరికే వైరింగ్, విద్యుత్తు సామాగ్రి ఫిట్టింగ్, ఫ్లోరింగ్, ప్లంబింగ్, శానిటరీ ఉత్పత్తులను వాడుతుండటం సమస్యల్ని తెచ్చిపెడుతున్నది. దీంతో ఇల్లు కొన్నప్పుడు బాగానే ఉన్నా.. కొద్ది నెలలకే గోడలకు తేమ రావడం, పగుళ్లు ఏర్పడటం జరుగుతున్నాయి. వర్షాకాలంలో శ్లాబులో నుంచి నీరు కారుతుండగా.. ఎండాకాలంలో ఓవర్ లోడ్‌తో విద్యుత్తు వైరింగ్ ఫెయిలైపోవడం ఇబ్బందికర పరిస్థితుల్ని తెచ్చిపెడుతున్నది. కాలంతో సంబంధం లేకుండా వాటర్ పైపుల లీకేజీలు ఉండనే ఉంటున్నాయి. కానీ నిర్మాణంలో ఉన్న ఇండ్ల విషయంలో ఈ తరహా సమస్యల్ని కొనుగోలుదారులు అధిగమించగలుగుతున్నారు. కాకపోతే సరైన బిల్డర్ దొరక్కపోతే నిర్మాణ సమయం పెరిగి అనవసరపు ఆర్థిక ఇబ్బందుల్ని మాత్రం చవిచూడాల్సి వస్తున్నది. మొత్తానికి సమయం ఉంటే సరైన పర్యవేక్షణతో నిర్మాణంలో ఉన్న ఇండ్లనే కొనేందుకు మొగ్గు చూపాలన్నది మెజారిటీ నిపుణుల మాట. నమ్మకమున్న, తెలిసిన బిల్డర్ల దగ్గర్నుంచో, పేరున్న సంస్థల ప్రాజెక్టుల నుంచో కొనుక్కోవడం ఉత్తమం. -నాగేంద్రసాయి కుందవరం



# కస్టమర్ల కోసం మరో పెన్షన్ పాలసీ తెచ్చిన ఎల్ఐసీ.. ఇవీ బెనిఫిట్లు..!




కేంద్ర ప్రభుత్వ రంగ బీమా సంస్థ.. భారతీయ జీవిత బీమా సంస్థ (ఎల్ఐసీ).. తన పాలసీదారుల కోసం కొత్త పెన్షన్ ప్లాన్ 'జీవన్ ధార-2' తెచ్చింది. ఇది నాన్ లింక్డ్, నాన్ పార్టిసిపేటింగ్, పర్సనల్, పొదుపు, డిఫర్డ్ యాన్యుటి ప్లాన్. సోమవారం నుంచి పాలసీ సేల్స్ మొదలయ్యాయి. కస్టమర్లు ఆన్‌లైన్ లేదా ఆఫ్‌లైన్ లోనూ ఈ పాలసీ తీసుకోవచ్చు. 11 ఆప్షన్లతో వస్తున్న ఈ పాలసీ డిఫర్‌మెంట్ పీరియడ్‌లోనూ ఇన్సూరెన్స్ కవరేజీ లభిస్తుంది. రెగ్యులర్ ప్రీమియంగా, సింగిల్ ప్రీమియం ఆప్షన్‌గా గానీ ఎంచుకోవచ్చు. మలి దశలో పెన్షన్ కోరుకునే వారి కోసం ఎల్ఐసీ డిజైన్ చేసిన పెన్షన్ పథకం జీవన్ ధార-2. ఎక్కువ పెన్షన్ కావాలనుకుంటే ఎక్కువ యాన్యుటీ కొనుగోలు చేయాలి. ఒక్కరితోపాటు ఇద్దరి పేరిట కూడా ఈ పాలసీ తీసుకోవచ్చు. ఈ పాలసీలో చేరడానికి 20 ఏండ్ల వయస్సు గల వారు అర్హులు. యాన్యూటీ ఆప్షన్‌తోపాటు గరిష్ట వయస్సు అర్హత ఉంటది. ఏడాది నుంచి 15 ఏండ్ల డిఫర్ మెంట్ పీరియడ్ ఉంటది. 60 ఏండ్ల నుంచి 80 ఏండ్ల వయస్సు వరకూ ఈ పాలసీ తీసుకోవచ్చు. సింగిల్ ప్రీమియం.. నెల లేదా మూడు నెలలు/ ఆరు నెలలు/ ఏడాదికోసారి ప్రీమియం పే చేయొచ్చు. 11 రకాల ఆప్షన్లతో వస్తున్న జీవన్ ధార-2 పాలసీలో రెగ్యులర్, సింగిల్ ప్రీమియం పేమెంట్ కోసం వేర్వేరు ఆప్షన్లు ఉంటాయి. సింగిల్ లైఫ్ యాన్యుటీ, జాయింట్ లైఫ్ యాన్యుటీ ఆప్షన్లూ ఉంటాయి.

# పీఎంఎఫ్ రాబడులు భళా

పోర్ట్‌ఫోలియో మేనేజ్‌మెంట్ సర్వీసెస్ కింద ఉన్న ఫండ్లు (పీఎంఎఫ్) మదుపరులకు ఆకర్షణీయమైన రాబడులను పంచుతున్నాయి. 75 శాతానికిపైగా ఫండ్స్.. గడిచిన పదేండ్లలో మ్యూచువల్ ఫండ్స్‌ను మించి హై నెట్‌వర్త్ ఇండివీడ్యువల్స్ (హెచ్‌ఎన్ఐ)కు ఆదాయాన్నిచ్చాయి మరి. దీంతో బడా ఇన్వెస్టర్లు ఈ రకమైన పెట్టుబడులను ఓ లుక్కేయవచ్చని మార్కెట్ ఎక్స్‌పర్ట్స్ సూచిస్తున్నారు. నిపుణుల చేతిలో మీ పెట్టుబడులుండటం ఈ పీఎంఎఫ్ ప్రయోజనాల్లో ఒకటిగా చెప్పుకోవచ్చు. మార్కెట్ ఒడుదొడుకుల్ని తట్టుకుని మదుపరుల పెట్టుబడుల్ని ఎలా లాభాల బాట పట్టించాలో వీటిల్లో ప్రయోగాత్మకంగా ప్రొఫెషనల్స్ చేసి చూపిస్తున్నారు. ఇక్కడి పోర్ట్‌ఫోలియో మేనేజర్లు మదుపరుల ప్రధాన ఆర్థిక లక్ష్యాలకు తగ్గట్టుగా రిటర్నులను రాబడుతున్నారు. అందుకే హై నెట్‌వర్త్‌తో ఉన్న ఇన్వెస్టర్లు, పెట్టుబడులపై అంతగా అవగాహనలేనివారు, పెట్టుబడులను పరిశీలించడానికీ తీరికలేనివారు, మార్కెట్ ఒడుదొడుకుల నుంచి రక్షణను పొందాలనుకునేవారు పీఎంఎఫ్‌ల్లో పెట్టుబడులను ఎంచుకోవడమే తెలివైన పని అన్నది మెజారిటీ నిపుణుల వాదన కూడా. 1, 3, 5, 10 ఏండ్ల వ్యవధిలో 388 రెగ్యులర్ మ్యూచువల్ ఫండ్స్, 335 పీఎంఎస్ ఫండ్ల ప్రదర్శనల్ని పోల్చిచూస్తే అన్ని కేటగిరీల్లో ఆకట్టుకునే స్థాయిలో సగటున 70 శాతం పీఎంఎఫ్‌లు అదరగొట్టాయి. మ్యూచువల్ ఫండ్స్‌ల్లో ఈ సగటు 48 శాతమే. లార్జ్, మిడ్, స్మాల్, లార్జ్-మిడ్, ఫ్లెక్సీ క్యాప్, మల్టీక్యాప్ కేటగిరీల్లో చూసినా పోర్ట్‌ఫోలియో మేనేజర్ల చేతిలో ఉన్న ఫండ్స్ సురక్షితమేనన్న అభిప్రాయాలున్నాయి.

# పాప్‌కార్న్ లంగ్!

పాప్‌కార్న్ లంగ్ అంటే విపరీతమైన దగ్గు ఉక్కిరిబిక్కిరి చేయడం. శ్వాస సరిగ్గా ఆడని పరిస్థితి. వైద్యపరంగా దీన్ని 'బ్రాంకియో లైటిస్ ఆబ్లిటరన్స్'గా పేర్కొంటారు. ఇది ఊపిరితిత్తుల్లోని సూక్ష్మమైన వాయునాళాలను దెబ్బతీస్తుంది. దీంతో శ్వాసక్రియ వేగం తగ్గుతుంది. పొడిదగ్గు బాధిస్తుంది. మైక్రోవేవ్‌లో పాప్‌కార్న్ తయారు చేస్తున్నప్పుడు రుచికోసం వాడే రసాయనాన్ని పీల్చినా కూడా ఇలాంటి పరిస్థితే తలెత్తుతుంది. అందుకే ఈ పేరు వచ్చింది.రక్తం.. శరీరానికి



అవసరమైన ఆక్సిజన్‌ను ఊపిరి తిత్తుల నుంచి గ్రహిస్తుంది. మనం శ్వాస తీసుకున్నప్పుడు.. ఆ గాలి శ్వాసనాళం ద్వారా ఊపిరితిత్తుల్లోకి వెళ్తుంది. అక్కడికి ప్రవేశించడానికి ముందు శ్వాసనాళం బ్రాంకై పేరుతో కుడిఎడమలుగా చీలిపోతుంది. ఈ నాళాలు మళ్లీ చిన్నచిన్న బ్రాంకియోలీస్‌గా విడిపోతాయి. బ్రాంకియోలీస్ దగ్గర ఆల్వియోలై ముగిసిపోతాయి. రక్తం ఆక్సిజన్‌ను గ్రహించేది ఇక్కడే. పాప్‌కార్న్ లంగ్ ఉన్నప్పుడు.. ఈ సూక్ష్మమైన మార్గాలు వాపునకు గురవుతాయి. ఈ పరిస్థితి ఆక్సిజన్‌ను రక్తంలోకి వెళ్లనీయదు. దీంతో శ్వాస సరిగ్గా ఆడదు.

### ఎలా వస్తుంది?

పాప్‌కార్న్ లంగ్ సమస్య 'డయాసిటైల్' వల్ల ఉత్పన్నం అవుతుంది. మైక్రోవేవ్ ఓవెన్‌లో.. పాప్‌కార్న్ తయారీ ప్రక్రియలో భాగంగా రుచికోసం ఈ రసాయనాన్ని వాడతారు. పాప్‌కార్న్ కంపెనీల ప్యాకేజింగ్ విభాగంలో పనిచేసేవారిలో ఈ సమస్యను గుర్తించారు. అలా దీనికి పాప్‌కార్న్ లంగ్ అనే పేరు వచ్చింది. ఎసిటాల్డిహైడ్ అనే కెమికల్ కూడా పాప్‌కార్న్ లంగ్‌కు కారణమే. ఎలక్ట్రానిక్ సిగరెట్లు, మత్తు పదార్థం మార్జువానాలో ఈ రసాయనం ఉంటుంది.

ఎసిటాల్డిహైడ్.. నోటి పైపొర (మౌత్ లైనింగ్), గొంతు, పొట్టకు హానికరం. సల్ఫర్ డై ఆక్సైడ్‌తో పాటు జిగుర్లు, భవన నిర్మాణ సామగ్రి తయారీలో ఉపయోగించే ఫార్మాల్డిహైడ్, వెల్డింగ్‌లో విడుదలయ్యే మెటల్ ఆక్సైడ్ పొగలు, క్లోరిన్, హైడ్రోక్లోరిక్ ఆమ్లం, అమ్మోనియా, నైట్రోజన్ ఆక్సైడ్స్ వల్ల కూడా ఈ ఇబ్బంది తలెత్తుతుంది. వీటికితోడుగా న్యుమోనియా, బ్రాంకైటిస్ వ్యాధులు సైతం పాప్‌కార్న్ లంగ్‌కు దారితీస్తాయి. రుమటాయిడ్ ఆర్థరైటిస్ రోగుల్లోనూ ఈ పరిస్థితి తలెత్తవచ్చు. ఊపిరితిత్తుల మార్పిడి అవసరమైనవారిలో.. బ్రాంకీయోలైటిస్ ఆబ్లిటరెన్స్ ఉన్న ప్పుడు.. శరీరం కొత్త అవయవాలను తిరస్కరిస్తుంది. కాదని మార్పిడి చేస్తే కొన్నేండ్లలో రోగి మరణించే ఆస్కారం ఉంది.

లక్షణాలు

ఊపిరి ఆడకపోవడం.

పొడిదగ్గు.

కొన్ని రసాయనాల ప్రభావానికి గురైనప్పుడు.. రెండు వారాల నుంచి రెండు నెలల్లోపు ఎప్పుడైనా వ్యాధి లక్షణాలు బయటపడొచ్చు. బరువైన పనులు చేస్తున్నప్పుడు మరింత స్పష్టంగా కనిపిస్తాయి. అదే ఊపిరితిత్తుల మార్పిడి వల్లఉత్పన్నమైతే లక్షణాలు బయటపడటానికి కొన్నేండ్ల సమయం పడుతుంది. తరచూ అలసిపోయినట్టు అనిపిస్తున్నా, జలుబు, ఆస్తమా లాంటి రుగ్మతలు లేనప్పుడు కూడా.. 'గుర్‌గుర్'మని శ్వాసిస్తున్నా దీన్ని పాప్‌కార్న్ లంగ్ లక్షణంగా భావించాల్సి ఉంటుంది.

నిర్ధారణ

వ్యాధి నిర్ధారణ కోసం వైద్యులు ఛాతీ సీటీ స్కాన్ సిఫారసు చేస్తారు. వివిధ కోణాల్లో ఎక్స్‌రే తీయించి.. వాటిని అధ్యయనం చేసిన తర్వాతే కచ్చితమైన నిర్ధారణకు వస్తారు. అంతేకాదు, ఊపిరితిత్తుల పనితీరును కూడా

పరిశీలించాల్సి ఉంటుంది. ఊపిరితిత్తుల్లో గాలి బాగా పేరుకుపోయి ఉంటే ఛాతీ ఎక్స్‌రేలో ఆ విషయం తేలుతుంది. పాప్‌కార్న్ లంగ్ నిర్ధారణకు బయాప్సీ కూడా మేలైన పరీక్షే. ఇందులో ఊపిరితిత్తుల నుంచి ఓ చిన్నభాగాన్ని తీసుకుని

మైక్రోస్కోప్‌లో క్షుణ్నంగా పరీక్షిస్తారు.

# కొత్తతరం.. కాంటాక్ట్ లెన్సులు

ప్రపంచవ్యాప్తంగా కోట్లాది మంది కాంటాక్ట్ లెన్సులు ధరిస్తారు. కంటి ఉపరితలంపై ఏర్పడిన కన్నీటిపొర మీద ఉంచగలిగేంత పలుచటి, వంపు కలిగిన కటకాలే (అద్దం) కాంటాక్ట్ లెన్సులు. సాధారణంగా ఇవి రంగులతో ఉండవు. కానీ, ధరించేవారు సులువుగా గుర్తించడానికి వీలుగా కొంత రంగును అద్దుతారు. గతంతో పోలిస్తే ప్రస్తుతం వస్తున్న కాంటాక్ట్ లెన్సులు చాలా సహజంగా, సౌకర్యంగా ఉంటున్నాయి. వాటిలో మూడు ప్రధాన రకాలు..

హైడ్రోజెల్ లెన్సులు

కంటిలోని సహజమైన తేమను అనుకరిస్తూ అభివృద్ధి చేసిన ఈ లెన్సుల తయారీలో హైడ్రోఫైలిక్ పాలిమర్లను ఉపయోగిస్తారు. ఇవి సౌకర్యంగా ఉంటాయి కూడా. కాకపోతే, తొందరగా పొడిబారిపోతాయి. పైగా వీటితో కంటి లోపలికి ఆక్సిజన్ అందదు. దీంతో, ఎక్కువసేపు పెట్టుకోవడం కష్టం అవుతుంది. చౌకగా లభించడం వల్ల వీటికి ఆదరణ ఎక్కువ.


సిలికోన్ హైడ్రోజెల్ లెన్సులు

ఇవి విప్లవాత్మకమైనవి. వీటిని సిలికోన్, హైడ్రోజెల్ మెటీరియల్‌తో తయారు చేస్తారు. ఇవి కార్నియాకు మరింత ఆక్సిజన్ అందిస్తాయి. కంట్లో తేమను పట్టి ఉంచుతాయి. దీంతో రోజంతా ధరించినా సౌకర్యంగానే ఉంటుంది. పొడి వాతావరణంలో కూడా వీటి పనితీరు దెబ్బతినదు. కండ్లు పొడిబారే సమస్య ఉన్నవాళ్లకు ఈ రకం లెన్సులు మంచి ఎంపిక.

మూడో తరం

మూడోతరం కాంటాక్ట్ లెన్సులు మిగిలిన వాటితో పోలిస్తే.. మరింత సౌకర్యంగా, ఇంకొంత వెసులుబాటుగా ఉంటాయి. అధిక తేమను పట్టి ఉంచుతాయి. నీటి నష్టాన్ని నివారిస్తాయి. ప్రొటీన్లు తయారయ్యేలా చేస్తాయి. డిజైన్ కూడా మెరుగ్గా ఉండటంతో


కంటిపాపలు- లెన్సుల రాపిడి తగ్గుతుంది. దీంతో ఎక్కువసేపు ధరించినా మంటగా అనిపించదు. ధర కాస్త ఎక్కువే.



# అయోధ్యకు వెళ్తే.. వీటిని చూడడం అస్సలు మిస్సవ్వొద్దు..!

యావత్ భారతదేశం దృష్టంతా అయోధ్య వైపే ఉన్నది. రామ మందిరం ప్రారంభోత్సవంతో పాటు రామ్‌లల్లా విగ్రహానికి ప్రాణ ప్రతిష్ఠ కనుల పండువలా సాగింది. ఎన్నో శతాబ్దాల భారతీయుల కల సాకారమైంది. ఈ క్రమంలో భారతంలో పండుగ వాతావరణం నెలకొన్నది. దాదాపు 500 సంవత్సరాల సుదీర్ఘ నిరీక్షణ అనంతరం ఆలయం రూపుదిద్దుకొని బాల రాముడు భక్తులకు సాక్షాత్కరించాడు. ఈ నేపథ్యంలో చాలా మంది రాముడి జన్మస్థలమైన అయోధ్యకు వెళ్లాలని భావిస్తుంటారు. అయితే, కేవలం అయోధ్యలో రామ మందిరమే కాకుండా ఇంకా ఎన్నో ప్రసిద్ధి ఆలయాలు, ప్రదేశాలు సైతం ఉన్నాయి. ఎవరైనా అయోధ్యకు వెళ్లేందుకు ప్లాన్ చేసుకుంటే ఈ ప్రాంతాలను సైతం చూడడం అస్సలు మిస్సవ్వొద్దు. అక్కడ ఏయే చారిత్రక, పర్యాటక ప్రాంతాలున్నాయో ఓలుక్కేద్దాం..!అయోధ్యలో మరో చారిత్రాత్మక ఆలయం ఉన్నది. అదే హనుమాన్‌గర్హి.. ఇక్కడ గుహ కూడా ఉంటుంది. ఇందులోనే









హనుమంతుడు నివసిస్తున్నాడని ఇక్కడి ప్రజల విశ్వాసం. అందుకు అయోధ్యకు వెళ్లిన ప్రతి ఒక్కరూ హనుమాన్ గర్హిని సైతం తప్పక దర్శిస్తుంటారు. హనుమాన్ గర్హి ఆలయం నాలుగు వైపుల కోట ఆకారంలో ఉంటుంది. ప్రతి మూలలో వృత్తాకార ప్రాకారాలు కనిపిస్తాయి. ప్రధాన ఆలయానికి చేరుకోవడానికి 76 మెట్లు ఏర్పాటు చేశారు. ఇక్కడ హనుమంతుడు ఆరు



అంగులాల ఎత్తులో బాలుడి రూపంలో కనిపిస్తాడు. తల్లి అంజనీదేవి ఒడిలో ఉన్నట్లుగా ఉంటుంది. హనుమంతుడిచే రామనామం రాయబడిన వెండి తులసీహారం అలంకరించి ఉంటుంది. ఆలయ గోడలపై హనుమాన్ చాలీసా శ్లోకాలు కనిపిస్తాయి. ఆలయంలో ఓ స్తంభం ఉంటుంది. దాన్ని విజయం స్తంభంగా పిలుస్తుంటారు. అయోధ్యలోని రామ మందిరాన్ని సందర్శించే భక్తులు ముందుగా హనుమాన్ గర్హిని దర్శించడం ఆనవాయితీ.

## కనక్ భవన్

అయోధ్యలో రామాయణ కాలానికి చెందిన కనక్ భవన్ సైతం ఉంది. శ్రీరాముడు సీతాదేవిని వివాహమాడిన తర్వాత కైకేయి సీతాదేవికి కానుకగా ఇచ్చినట్లు స్థల పురాణం చెబుతున్నది. ఈ భవనం సీతారాముల ఆంతరంగిక భవనంగా ఉండేదని ప్రతీతి. అయోధ్యలో ఉన్న ఈ భవన్ అద్భుతమైన శిల్పకళా వైభవానికి నిదర్శనంగా నిలుస్తుంది. ఈ భవనంలో సీతారాముల విగ్రహాలుంటాయి. త్రేతాయుగం నాటి ఈ భవనం శిథిలావస్థకు చేరితే ద్వాపరయుగంలో శ్రీకృష్ణుడు స్వయంగా నిర్మించాడని చరిత్ర చెబుతున్నది. మధ్యయుగ కాలంలో విక్రమాదిత్య చక్రవర్తి, ఆ తర్వాత ఓర్చా రాణి వృషభాను కున్వారి పునరుద్ధరించినట్లు స్థల పురాణం చెబుతున్నది. గర్భాలయంలో సీతాదేవితో కలిసి శ్రీరాముడు దర్శనమిస్తాడు.

## సరయూ ఘాట్

అయోధ్యకు వెళ్లే వారి తప్పనిసరిగా సరయూ ఘాట్‌ను తప్పకుండా సందర్శించాల్సిందే. ప్రతి సంవత్సరం రామనవమి, దీపావళి, విజయదశమి వంటి పర్వదినాలలో వేలాది మంది ప్రజలు సరయూ నది ఒడ్డుకు వస్తుంటారు. ఈ నది గురించి పురాతన హిందూ గ్రంథాల్లోనూ ప్రస్తావించారు. శతాబ్దాలుగా యాత్రికులు, పర్యాటకులను ఆకర్షిస్తోంది. అయోధ్య పట్టణాన్ని ఆనుకొని ప్రవహిస్తుంది. ఈ నదిలోనే రామలక్ష్మణులు అవతారాలు చాలించారని భక్తుల విశ్వాసం. ఈ నదిని గోగ్రానది అని సైతం పిలుస్తుంటారు.

## తులసీ భవన్..

రామచరితమానస్, హనుమాన్ చాలీసాను రచించిన గోస్వామి తులసీదాస్ జ్ఞాపకార్థం నిర్మించారు.



తులసీ స్మారక్ భవన్‌లో అయోధ్య శోధ్ సంస్థాన్ (అయోధ్య పరిశోధన కేంద్రం)గా ఉంది. అయోధ్య నగరం సాంస్కృతిక, ఆధ్యాత్మిక, సాహిత్య సంప్రదాయాలను అధ్యయనం చేస్తుంది. అయోధ్యలో రామచరిత్ మానస్ రచయిత, సాధువు కవి గోస్వామి తులసీదాస్ జీకి అంకితం చేసిన స్మారక చిహ్నం కూడా కొలువై ఉంది. దీనినే తులసి స్మారక్ భవన్ అని పిలుస్తారు. ఇక్కడ ప్రార్థనలు, భక్తి సంగీతం, నాటకాలు, రాంలీలా, రామకాంత పారాయణ, తదితర కార్యక్రమాలు క్రమం తప్పకుండా నిర్వహిస్తారు. ఈ భవనంలో ఉన్న అయోధ్య రీసెర్చ్ ఇన్‌స్టిట్యూట్‌లో గోస్వామి తులసీదాస్ సాహిత్య రచనల పెద్ద భాండాగారం సైతం ఉన్నది.

## నాగేశ్వర నాథ్ ఆలయం

అయోధ్య రామాలయం సందర్శించిన అనంతరం ఇక్కడే కొలువైన నాగేశ్వర్ నాథ్ ఆలయాన్ని సైతం తప్పకుండా దర్శించుకోవాలి. శ్రీరాముడు స్వయంగా శివలింగాన్ని ప్రతిష్టించించిన ఆలయమే ఈ నాగేశ్వరనాథ్ ఆలయమని స్థలపురాణం చెబుతున్నది. ఆలయంలోని శివలింగానికి భక్తులు సరయూనది నుంచి నీటిని తీసుకువచ్చి అభిషేకం చేస్తుంటారు. ఈ ఆలయాన్ని రాముడి కుమారుడు కుశుడు నిర్మించాడని ప్రతీతి. 1750 లో నవాబ్ సప్దర్ జంగ్ మంత్రి నావల్ రాయ్ ఈ ఆలయాన్ని పునరుద్ధరించారు. ఈ ఆలయాన్ని సందర్శించడానికి సరైన సమయం శివరాత్రి. ఇక్కడ శివరాత్రి పర్వదినాన్ని ఘనంగా నిర్వహిస్తారు. ఆ రోజున శివుడి బరాత్ (ఊరేగింపు) సైతం జరుపుతారు.



## గులాబీ తోట

అయోధ్య ఆధ్యాత్మిక ప్రదేశాలతో పర్యాటక ప్రాంతాలు సైతం ఉన్నాయి. ఇందులో ఒకటి గులాబ్ బారీ. నగరంలోని అత్యంత అందమైన తోటల్లో ఒకటిగా ప్రసిద్ధి చెందింది. ఇక్కడి పచ్చదనం పర్యాటకుల్ని ఎంతగానో ఆకట్టుకుంటుంది. 8వ శతాబ్దంలో ఈ తోటలో అనేక రకాల రంగురంగుల గులాబీ మొక్కలను నాటారు. ఇక్కడ 1753-1775 మధ్య అయోధ్యను పాలించిన పాలించిన అవధ్ మూడో నవాబ్ అయిన షుజా-ఉద్-దౌలా సమాధి ఉంటుంది. దేశంలోని అన్ని ప్రాంతాలలకు చెందిన ప్రకృతి ప్రేమికులను, వృక్షశాస్త్రజ్ఞులను గులాబీలు ఆకర్షిస్తాయి. ఇస్లామిక్ నిర్మాణ శైలి సమాధి ఉంటుంది. గార్డెన్‌లోకి ప్రవేశించగానే భారతదేశ జాతీయ చిహ్నంతో కూడిన పెద్ద స్తంభం అందరికీ స్వాగతం పలుకుతుంది. గార్డెన్‌లో అందమైన మసీదు, దాని పక్కనే చిన్న వాచ్‌టవర్ ఉన్నది. సమాధి వంపు మార్గాల గుండా నడస్తూ వెళ్తుంటో ఆ అనుభూతే వేరు.

## మోతీ మహల్

అయోధ్యలో ప్రకృతి సౌందర్యంతో నిండిన చారిత్రక ప్రదేశాల్లో మోతీ మహల్ ఒకటి. చారిత్రక, సాంస్కృతిక ప్రాముఖ్యత కలిగిన ఫైజాబాద్‌లో ఉన్న ఒక స్మారక చిహ్నం. చాలా మంది మోతీ మహల్‌ను 'పెర్ల్ ప్యాలెస్' అని కూడా పిలుస్తుంటారు. మోతీ మహల్ అయోధ్య పట్టణానికి కొన్ని కిలోమీటర్ల దూరంలో ఉంది. 1743 ఏడీలో నిర్మించబడిన ఈ ప్యాలెస్ అప్పటి నవాబ్ షుజా-ఉద్-దౌలా భార్య




రాణి బేగం ఉన్మతుజ్జోహ్రా బాను నివాసంగా ఉండేది. మొఘల్ వాస్తుశిల్పకళ భవనంలో అద్భుతంగా నిలుస్తుంది. వీటితో పాటు ఇంకా రామ్‌కోట్, శ్రావస్తి తదితర పర్యాటక ప్రాంతాలు ఉన్నాయి.

www.aakshitha.com
People's voice
అక్షిత
జాతీయ దినపత్రిక
AKSHITHA NATIONAL DAILY
www.aakshitha.com



# సరికొత్త గెటప్‌లో కనిపిస్తాను

'ఈ సినిమాలో నాకు బాగా నచ్చిన గెటప్‌లో కనిపిస్తాను.ఈ లుక్ తీసుకురావడానికి మూడు నెలలు పట్టింది. ఫస్ట్‌టైం సరికొత్త మేకోవర్‌తో కనిపించబోతున్నా. తప్పకుండా ఈ సినిమా ప్రేక్షకులకు థ్రిల్‌ను పంచుతుంది' అన్నారు రవితేజ. ఆయన కథానాయకుడిగా కార్తీక్ ఘట్టమనేని దర్శకత్వంలో పీపుల్ మీడియా పతాకంపై టీజీ విశ్వప్రసాద్ నిర్మించిన 'ఈగల్' చిత్రం ఈ నెల 9న ప్రేక్షకుల ముందుకురానుంది. ఈ సందర్భంగా ప్రీరిలీజ్ ఈవెంట్‌ను నిర్వహించారు. రవితేజ మాట్లాడుతూ 'ఈ సినిమాలో ప్రతీ క్యారెక్టర్ బాగుంటుంది. పీపుల్ మీడియా నాకు హెూమ్ ప్రొడక్షన్ లాంటిది. ఈ బ్యానర్‌లో ఎన్ని సినిమాలు చేయడానికైనా సిద్ధమే' అన్నారు. దాదాపు 300 మంది టీమ్ ఈ సినిమా కోసం పనిచేశారని, ప్రేక్షకులకు గొప్ప థియేట్రికల్ ఎక్స్‌పీరియన్స్ అందిస్తుందని దర్శకుడు తెలిపారు. నిర్మాత టీజీ



విశ్వప్రసాద్ మాట్లాడుతూ 'రవితేజతో మా సంస్థకిది మూడో సినిమా. ఈ సినిమాలో అద్భుతమైన యాక్షన్‌తో పాటు చక్కటి సందేశం ఉంటుంది' అన్నారు. ఈ సినిమాలో తన పాత్రను తీర్చిదిద్దిన విధానం కొత్తగా ఉంటుందని కథానాయిక అనుపమ పరమేశ్వరన్ చెప్పింది. ఈ కార్యక్రమంలో చిత్ర యూనిట్ సభ్యులందరూ పాల్గొన్నారు.



# పద్దెనిమిదేళ్ల విరామం తర్వాత..

18ఏళ్ల విరామం తర్వాత చిరంజీవితో జతకట్టనున్నారు త్రిష. 2006లో వచ్చిన 'స్టాలెన్' తర్వాత వాళ్లిద్దరూ మళ్లీ స్క్రీన్ షేర్ చేసుకోనున్నారు. కెరీర్ లాంగ్విటీలో వీర్దిదరూ ఎవరితో ఎవరూ తీసిపోరనే చెప్పాలి. ఆ విషయంలో హీరోల్లో చిరంజీవి టాప్‌లో ఉంటే, హీరోయిన్లలో త్రిష నంబర్‌వన్ ప్లేస్‌లో ఉన్నారు. నేటికీ తరగని స్టార్ స్టేటస్ మెగాస్టార్‌ది అయితే, ఇప్పటికీ తరగని అందం త్రిషది. వీరిద్దరి కలయికకు 'విశ్వంభర' వేదికైంది. వశిష్ఠ దర్శకత్వంలో రూపొందుతోన్న ఈ చిత్రంలో అనుష్క, మృణాల్‌ఠాకూర్.. ఇలా చాలామంది హీరోయిన్ల పేర్లు వినపడ్డాయి. అన్నిటికీ చెక్ పెడుతూ త్రిషను రంగంలోకి దింపేశారు దర్శకుడు వశిష్ఠ. యూవీ క్రియేషన్స్‌తోపాటు చిరంజీవి కుమార్తె సుస్మిత సొంత నిర్మాణ సంస్థ గోల్డ్ బాక్స్ ఎంటర్‌టైన్‌మెంట్స్ కలిసి నిర్మిస్తున్న ఈ చిత్రం షూటింగ్ ఇటీవలే మొదలైంది. చిరంజీవి కూడా షూటింగ్‌లో పాల్గొంటున్నారు. అడ్వంచరస్ సోషియో ఫాంటసీ కథాంశంతో రూపొందుతోన్న ఈ చిత్రంపై అభిమానుల్లో భారీ అంచనాలున్నాయి. వీటికి తోడు త్రిష కూడా ఈ ప్రాజెక్ట్‌లో భాగం అవ్వడంతో అభిమా నుల ఆనందానికి అవధులు లేకుండా పోయింది. వచ్చే ఏడాది జనవరి 10న సంక్రాంతి కానుకగా సినిమాను విడుదల చేయడానికి మేకర్స్ ప్లాన్ చేస్తున్నారు.



# రెండు కోట్ల అభిమాన గణం

అగ్ర హీరో విజయ్ దేవరకొండ సోషల్ మీడియాలో చాలా యాక్టివ్‌గా ఉంటారు. తన సినిమాల విశేషాలను అభిమానులతో పంచుకోవడంతో పాటు సోషల్ ఇష్యూస్ మీద కూడా స్పందిస్తుంటారు. తాజాగా ఆయన ఇన్‌స్టాగ్రామ్‌లో మరో మైలురాయిని చేరుకున్నారు. ఈ సోషల్‌మీడియా ప్లాట్ ఫామ్‌పై ఆయన్ని అనుసరించే అభిమానుల సంఖ్య 21 మిలియన్స్‌కు చేరుకుంది. అల్లు అర్జున్ తర్వాత తెలుగులో ఆ స్థాయిలో ఫాలోవర్స్‌ను సంపాదించుకున్న హీరోగా విజయ్ దేవరకొండ నిలిచారు. ఏ విషయాన్నైనా నిర్మొహమాటంగా వ్యక్తపరచడం, రాజీలేని వ్యక్తిత్వం ఆయనకు తిరుగులేని అభిమాన గణాన్ని తెచ్చిపెట్టాయి. తెలుగుతో పాటు ఇతర రాష్ట్రాల్లో కూడా విజయ్ దేవరకొండకు అభిమానులున్నారు. ప్రస్తుతం ఆయన 'ఫ్యామిలీ స్టార్' చిత్రంలో నటిస్తున్నారు. పరశురామ్ దర్శకత్వంలో దిల్‌రాజు నిర్మిస్తున్న ఈ సినిమా ఏప్రిల్ 5న ప్రేక్షకుల ముందుకురానుంది.



# అది మరచిపోలేని అనుభూతి

'కమల్‌హాసన్‌సార్ నా ఫేవరెట్ యాక్టర్. 'మహానది' సినిమా అంటే నాకు పిచ్చి. ఎన్నిసార్లు చూశానో లెక్కేలేదు. కమల్‌సార్‌ని చూస్తే చాలు అనుకునేదాన్ని. ఇప్పుడు ఆయన ప్రొడక్షన్‌లో నటిస్తున్నాను. ఆయనతో ఇప్పటివరకూ నటించే అవకాశం రానందుకు బాధగా ఉంది' అంటున్నది అందాలతార సాయిపల్లవి. ఆమె ప్రస్తుతం శివకార్తికేయన్ 'ఎస్‌కే 21'లో కథానాయికగా నటిస్తున్నది. ఆర్.మహేంద్రన్, వివేక్ కృష్ణానితో కలిసి కమల్‌హాసన్ ఈ చిత్రాన్ని నిర్మిస్తున్నారు.ఈ సినిమా గురించి ఇటీవల మీడియాతో ఆసక్తికరమైన విషయాలను వెల్లడించింది సాయిపల్లవి. ' ఈ సినిమా షూటింగ్ టైమ్‌లో కమల్‌సార్‌ని కలిశాను. ఆయన నవ్వుతూ పలకరించిన తీరు జీవితంలో మరిచిపోలేను. అదొక మెమరబుల్ ఎక్స్‌పీరియన్స్. ఇక ఇందులోని నా పాత్ర విషయానికొస్తే.. ప్రేయసిగా, భార్యగా, ఓ బిడ్డకు తల్లిగా రకరకాల పార్శ్వాలతో కూడుకున్న పాత్ర నాది. అరుదుగా మాత్రమే ఇలాంటి పాత్రలు దొరుకుతుంటాయి.



# చీరకట్టులో అనుపమ జిగేల్

# సీఐ,ఎస్ఐనిసన్మానించిన కాంగ్రెస్ నాయకులు



**వేములపల్లి, అక్షిత ప్రతినిధి :**

మిర్యాలగూడ రూరల్ పోలీస్ స్టేషన్ సీఐగావీరబాబు,ఎస్ఐ గా సతీష్ కుమార్ లు ఇటీవల బాధ్యతలస్వీకరించారు.మంగళవారం రావులపెంట గ్రామ పంచాయతీ మాజీ సర్పంచ్ సైదమ్మశ్రీనివాస్,కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు బీరవోలు సతీష్ రెడ్డిలు మర్యాద పూర్వ కంగా కలిశారు.ఈ సందర్భంగా సిఐ, ఎస్ఐ లను శాలువాతో సన్మానించి శుభాకాంక్షలు తెలిపారు.ఈ సందర్భంగా సిఐ మాట్లాడుతూ శాంతి భద్రతల పరిరక్షణకు ప్రతి ఒక్కరు పోలీసులకు సహకరించాలని కోరారు.ఈ కార్యక్రమంలో ఉత్తర్ల వెంకన్న, సురేష్,పజ్జూరి శీను,వెంకటేష్,శీలం శ్రవణ్ తదితరులు పాల్గొన్నారు.

# ఈ నెల 13,14,15న అవంతీపురం భూదేవి- శ్రీదేవి సమేత శ్రీ వెంకటేశ్వర స్వామి వార్షిక బ్రహ్మోత్సవాలు



**మిర్యాలగూడ, అక్షిత ప్రతినిధి :**

మిర్యాలగూడ మండలం అవంతిపురం శ్రీ వెంకటేశ్వర స్వామి 44వ వార్షిక బ్రహ్మోత్సవాలు ఈనెల 13, 14, 15న నిర్వహించనున్నట్లు ఆలయ కమిటీ శాశ్వత అధ్యక్షులు డాక్టర్ పి శరత్ బాబు ఒక ప్రకటనలో తెలిపారు. మిర్యాలగూడ మండలం అనంతపురం గ్రామంలో కొండపై వెలసిన శ్రీ కళ్యాణ వెంకటేశ్వరుడికి వార్షిక బ్రహ్మోత్సవాలను అత్యంత వైభవోపేతంగా నిర్వహించనున్నట్లు తెలిపారు. అదేవిధంగా 13 ఉదయం నుండి ప్రభాత సేవ, గోసేవ, బిందె తీర్థం, పంచామృత అభిషేకం, ప్రభోది నివేదన,మంత్ర పుష్పం, తీర్థ ప్రసాదాల వినియోగం, భక్తుల నుండి తలంబ్రాల స్వీకరణ జరుగుతాయని అదేవిధంగా 14 ఉదయం 8 గంటల నుండి సాయంత్రం వరకు విశ్వక్సేన పూజ, అభిషేకములు,నిత్య హోమం,ఆలయ బలిహరణ, స్వామి వారి ఎదుర్కోళ్ళు, అనంతరం స్వామి వారి కళ్యాణం, బ్రహ్మోత్సవాల నిర్వహణ, శ్రీ పంచమి సందర్భంగా ఆలయ ప్రాంగణంలో ఏర్పాటుచేసిన శ్రీ సరస్వతి అమ్మవారి జన్మదిన వేడుకలు కూడా నిర్వహిస్తున్నామని, ఈ సందర్భంగా విశేష పూజలతో పాటు చిన్నారులకు అక్షరాభ్యాస, అన్నదాన కార్యక్రమాల ఏర్పాట్లు చేశామన్నారు. 15న విశిష్ట పూజలతో తీర్థ ప్రసాదాల వినియోగం జరుగుతుందని, భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని స్వామివారి కృపకు పాత్రులు కావాలని కోరారు. సమావేశంలో ఆలయ ఈవో కే.రామచంద్ర ప్రసాద్ లున్నారు.

# వాస్తవాలు రాస్తే చంపుతారా ?

## బీఆర్ఎస్ నాయకుడు గోవింద్ దంకీ

**అక్షితన్యూస్, ఘట్కేసర్ :**

మేడ్చల్ జిల్లా ఘట్కేసర్ మున్సిపాలిటీకి చెందిన 'దిశ' రిపోర్టర్ కు బి ఆర్ ఎస్ నాయకుడు గోవింద్ హత్య చేస్తానంటూ మంగళవారం బెదిరింపు కాల్ చేశాడు గత నెల 26వ తేదీన 'పోచారంలో పార్కు స్థలాలు కబ్జా' అని శీర్షికన దిశలో ప్రచురించిన కథనానికి మంగళవారం రెవెన్యూ అధికారులు స్పందించి అక్రమ నిర్మాణాలను కూల్చివేశారు అన్నోజిగూడ 3/1 సర్వేనెంబర్ లో ప్రభుత్వ భూమిలో గత కొన్ని సంవత్సరాలుగా ఆక్రమణలు జరుగుతున్న పట్టించుకోలేదు. నెల రోజుల్లోనే దిశలో వచ్చిన వరుస కథనాలతో రెవెన్యూ యంత్రాంగం స్పందించింది. అయితే అక్రమ నిర్మాణాల వెనుక ఓ ప్రజా ప్రతినిధి హస్తము ఉందంటూ వార్తా కథనంలో ఉంది. పోచారం మున్సిపాలిటీ బిఆర్ ఎస్ ప్రజా ప్రతినిధి అండతోనే గోవింద్ బెదిరింపు కాల్ చేసినట్లు తెలుస్తోంది. కూల్చి వేసిన స్థలానికి రమ్మని ఇక్కడే చంపి పాతేస్తానని పత్రికలో రాయలేని అసభ్య పదజాలంతో దుర్భాషలాడాడు. అంతేకాకుండా నీ ఇల్లు ఎక్కడ నువ్వు ఎక్కడ ఉంటున్నావ్ లొకేషన్ పంపించు నీ ఇంటి దగ్గర వచ్చి చంపేస్తానని బెదిరించాడు. పేదోళ్లు ఇల్లు కట్టుకుంటే నీకేం పోయింది వార్త రాస్తే నీ కడుపు నిండుతుందా అని ఆగ్రహంగా మాట్లాడాడు. గోవింద్ మాట్లాడిన తీరుపై పోచారం మున్సిపాలిటీ బీఆర్ఎస్ ప్రజాప్రతినిధిని అడగగా వదిలేయ్ పోనీ అంటూ తేలికగా తీసి పారేశాడు.పోయింది వార్త రాస్తే నీ కడుపు నిండుతుందా అని ఆగ్రహంగా మాట్లాడాడు. గోవింద్ మాట్లాడిన తీరుపై పోచారం మున్సిపాలిటీ బీఆర్ఎస్ ప్రజాప్రతినిధిని అడగగా వదిలేయ్ పోనీ అంటూ తేలికగా తీసి పారేశాడు.



# బాల్క సుమన్ పై కఠిన చర్యలు తీసుకోవాలి

## పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేసిన కాంగ్రెస్ నాయకులు




**అక్షిత న్యూస్ రాయపర్తి**

తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పై అనుచిత వాక్యాలు చేసిన చెన్నూరు మాజీ ఎమ్మెల్యే బాల్క సుమన్ పై చర్యలు తీసుకోవాలని వరంగల్ జిల్లా కాంగ్రెస్ ఎస్సీ సెల్ ఉపాధ్యక్షులు చినపాక ఎల్లయ్య రాయపర్తి పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేశారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పై బాల్క సుమన్ చేసిన అనుచిత వ్యాఖ్యలను తీవ్రంగా ఖండిస్తున్నాం ,తన స్థాయిని విస్మరించి సభ్య సమాజం తల దించుకునేలా వ్యవహరించడం బాధాకరం అని బాల్క సుమన్ స్థాయి మరిచి మాట్లాడడం సరికాదని వెంటనే బాల్క సుమన్ భేషరతుగా ముఖ్య మంత్రి రేవంత్ రెడ్డికి బహిరంగ క్షమాపణ చెప్పాలని డిమాండు చేశారు. ఈ కార్యక్రమంలో రాయపర్తి కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు ఈదులకంటి రవీందర్ రెడ్డి %ఎ% సెల్ మండల అధ్యక్షులు చిర్ర మల్లయ్య %బాజ% సెల్ జిల్లా ఉపాధ్యక్షులు గబ్బెట బాబు చెడుపాక ఎల్లయ్య ఇల్ల%శీ%దుల భగవాన్ యూత్ కాంగ్రెస్ మండల అధ్యక్షులు మైమూద్ ముఖ్య నాయకులు రెంటలా గోవర్ధన్ రెడ్డి ముద్రబోయిన ఎంకన్న, ఉల్లంగుల యాదగిరి మచ్చ కుమారస్వామి, వశపాక రాజు సుదగాని వెంకటేశ్వర్లు చిర్ర మల్లయ్య కళ్యాణ్ గౌడ్, నవీన్ అజారుద్దీన్ తదితరులు పాల్గొన్నారు.

# విద్యుత్ బిసి ఉద్యోగుల డైరీని ఆవిష్కరించిన డిఎస్పి వెంకటగిరి



**మిర్యాలగూడ, అక్షిత ప్రతినిధి :**

విద్యుత్ బిసి ఉద్యోగుల సంక్షేమ సంఘం డైరీ క్యాలెండర్, హ్యాండ్ బుక్ లను మంగళవారం మిర్యాలగూడ డిఎస్పి పి.వెంకటగిరి ఆవిష్కరించారు. డీఎస్పీ వెంకటగిరి మాట్లాడుతూ విద్యుత్ ఉద్యోగులు వినియోగదారులకు నాణ్యమైన సేవలు అందించాలన్నారు.కార్యక్రమంలో బీసీ విద్యుత్ ఉద్యోగుల జేఏసీ అధ్యక్షులు మారం శ్రీనివాస్, బిసి సంఘం నాయకులు చేగొండి మురళీ యాదవ్, దాసరాజు జయరాజు, నాగభూషణం, సుధాకర్, రామచందర్, పాండురంగ, సీతారాములు, మధు, లక్ష్మణ్, హేమేందర్ సింగ్ శ్రీధర్ చారి పాల్గొన్నారు.

# నేడు బిఆర్ఎస్ ముఖ్య నాయకుల సమావేశం...

## మాజీ మంత్రి సిద్దిపేట ఎమ్మెల్యే తన్నీరు హరీష్ రావు...

## స్థానిక ఎమ్మెల్యే పళ్ళ రాజేశ్వర్ రెడ్డి...

## బిఆర్ఎస్ పార్టీమండల కోఆర్డినేటర్ ఫిరోజ్...



**జనగామ, అక్షిత ప్రతినిధి:**

జనగామ నియోజకవర్గ స్థాయి బిఆర్ఎస్ పార్టీ భువనగిరి పార్లమెంట్ ఎన్నికల సన్నాహక సమావేశముకు బచ్చన్నపేట మండల ముఖ్య నాయకులు,కార్యకర్తలు జనగామ పసరమడ్ల ఎక్స్ రోడ్ వద్ద ఉషోదయ ఫంక్షన్ హాల్ సిద్దిపేట రోడ్డు పక్కన గలది. 10 గంటలకు జరిగే సమావేశాన్నివిజయవంతం చేయాలని బచ్చన్నపేట బిఆర్ఎస్ పార్టీమండల కోఆర్డినేటర్ ఫిరోజ్ తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మాజీ మంత్రి సిద్దిపేట ఎమ్మెల్యే తన్నీరు హరీష్ రావు, జనగామ నియోజకవర్గ శాసనసభ్యులు డాక్టర్ పల్లా రాజేశ్వర్ రెడ్డి,ముఖ్య అతిథులుగా హాజరవుతున్నారు. బిఆర్ఎస్ పార్టీ బచ్చన్నపేట మండల ప్రజాప్రతినిధులు, ఎంపిటిసిలు పిఎసిఎస్ చైర్మన్, డైరెక్టర్లు, మాజీ సర్పంచులు,బిఆర్ఎస్ పార్టీ అన్ని గ్రామాల అధ్యక్షులు, మహిళ అధ్యక్షులు, అన్ని అనుబంధ సంఘాల నాయకులు, కార్యకర్తలు, సీనియర్ నాయకులు, పాల్గొని విజయవంతం చేయాలని కోరారు.

# పి ఆర్ ఆర్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో లాస్ట్ మినిట్ రివిజన్ బుక్ పంపిణీ




**నాంపల్లి, అక్షిత న్యూస్:**

పదవ తరగతి విద్యార్థులకు పిఆర్ఓ ఫౌండేషన్ చేయూత అభినందనీయమని నాంపల్లి తహసిల్దార్ దేవసింగ్ అన్నారు మంగళవారం నాంపల్లి మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో పదవ తరగతి విద్యార్థులకు లాస్ట్ మినిట్ రివిజన్ బుక్ పంపిణి కార్యక్రమంలో స్థానిక తాసిల్దార్ దేవ సింగ్ ముఖ్య అతిథిగా పాల్గొని ఆయన మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలలో చదువుతున్న విద్యార్థులకు పిఆర్ఆర్ ఫౌండేషన్ అందిస్తున్న చేయూత అభినందనీయమని ఆయన అన్నారు. లక్షల సంపాదించిన ఎన్ని మేడలు కట్టి ఉండొచ్చు కానీ జ్ఞానం అనే సంపాదన ఎప్పటికీ మనలోనే ఉంటూ మన జీవించడానికి మార్గం చూపిస్తుందని ఆయన అన్నారు. పి ఆర్ ఆర్ ఫౌండేషన్ భవిష్యత్తులో విద్యార్థుల కోసం మరిన్ని సేవలు చేయాలని ఈ సందర్భంగా ఆయన కోరారు అదేవిధంగా చెల్లం పాండురంగారావు విద్యార్థుల కోసం ఇలాంటి ఆలోచన చేయడం చాలా సంతోషంగా ఉందన్నారు. ఈ కార్యక్రమంలో పి ఆర్ ఆర్ ఫౌండేషన్ చైర్మన్ చెల్లం పాండురంగారావు ప్రజానాట్యమండలి జిల్లా నాయకులు ఊరి పాక వెంకటయ్య, బుషిపాక వెంకటేశ్వర్లు, ప్రదానో ఉపాధ్యాయులు కె సంజీవ రావు, ఉపాధ్యాయులు దామోదర చారి,పి కృష్ణయ్య, ఎస్ వెంకటయ్య, ఎస్ నారాయణ, పి విటల్ కుమార్,కె సతీష్, ఎన్ గిరి,కె క్రిష్ణా రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

# కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు రవీందర్ రెడ్డికి సన్మానం



**అక్షిత న్యూస్ రాయపర్తి**

కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడిగా నూతనంగా ఎన్నికైన ఈదులకంటి రవీందర్ రెడ్డిని కొండూరు గ్రామ కాంగ్రెస్ పార్టీ నాయకులు మర్యాదపూర్వకంగా కలిసి శాలువాతో సత్కరించి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో రాయపర్తి మండల సీనియర్ నాయకులు కుందూరు రామ్ రెడ్డి, మిల్కూరి దామోదర్ రెడ్డి, మాజీ ఉప సర్పంచ్ పతంగి యాకన్న, బూత్ కన్వీనర్ వీరగాని వేణు, తదితరులు పాల్గొన్నారు.

# హరీశ్‌రావుకు అడ్డంగా దొరికిపోయిన రేవంత్?

## పోతిరెడ్డిపాడు జీవో విడుదల టైం లో మంత్రిగాఉన్నారనివ్యాఖ్యలు

## అప్పటికే రాజీనామాచేసి మూడు నెలలు అయిందన్న హరీశ్ రావు

## మితిమీరిన అహంకారం సంస్కారం లేనిభాష,రేవంత్ దని ఆక్షేపణ

**అక్షిత ప్రతినిధి :**

తెలంగాణ సీఎం రేవంత్ రెడ్డి పోతిరెడ్డిపాడు జీవో విడుదల సమయంలో హరీశ్‌రావు మంత్రిగా ఉన్నారంటూ చేసిన వ్యాఖ్యలు వివాదాస్పదం అయ్యాయి. వాస్తవానికి తాము అప్పటికే రాజీనామా చేసి మూడు నెలలు అయ్యిందని హరీశ్ రావు చెబుతూ రేవంత్ రెడ్డిపై విమర్శలు గుప్పించారు.కృష్ణా నదీ యాజమాన్య బోర్డుకు ఔట్ లెట్ల స్వాధీనం విషయంలో ముఖ్యమంత్రిరేవంత్ రెడ్డిది మితిమీరిన అహంకారం, సంస్కారం లేని భాష, వితండవాదం తప్ప ఏమీ లేదని హరీష్ రావు ఆక్షేపించారు.2005 జూలైలో మంత్రి పదవులను గడ్డిపోచల్లావదులుకొని రాజీనామాలు చేసినట్లు హరీశ్ రావు వివరించారు. తాము రాజీనామాలు చేసిన మూడు నెలల తర్వాత వైఎస్ ప్రభుత్వంపోతిరెడ్డిపాడు ఉత్తర్వులు తీసుకొచ్చిందన్న ఆయన కాంగ్రెస్, తెలుగుదేశం నేతలు పెదవులు మూసుకుంటే తాము, పీజేఆర్ కలిసి కొట్లాడామని హరీశ్ రావు తెలిపారు. ఒక ముఖ్యమంత్రి ఇంత పచ్చిగా అబద్ధాలు ఎలా చెబుతారని ప్రశ్నించిన ఆయన... విషయం లేక విషం చిమ్ముతున్నారని మండిపడ్డారు.



# గ్రామాల్లో నీటి ఎద్దడి రాకుండా చర్యలు

## స్పెషల్ ఆఫీసర్ సంపత్ కుమార్

**మిర్యాలగూడ, అక్షిత ప్రతినిధి :**

మిర్యాలగూడ మండలం సుబ్బారెడ్డిగూడెం గ్రామంలో నీటి ఎద్దడి ఏర్పడకుండా, పరిసరాల పరిశుభ్రతకు పటిష్టమైన చర్యలు చేపడతానని స్పెషల్ ఆఫీసర్ గా బాధ్యతలు స్వీకరించిన ఆర్డబ్ల్యూఎస్ డిఇఇ సంపత్ కుమార్ తెలిపారు. మంగళవారం మిర్యాలగూడ మండలం ఆలగడప, సుబ్బారెడ్డి గూడెం గ్రామపంచాయతీ స్పెషల్ ఆఫీసర్ గా బాధ్యతలు స్వీకరించిన సందర్భంగాసంపత్ కుమార్ ను గ్రామ పెద్దలు గజ్జల కోటిరెడ్డి, మంద సైదులు, గ్రామముఖ్య కార్యకర్తలు సన్మానించారు. ఈ సందర్భంగా సంపత్ కుమార్ మాట్లాడుతూ గ్రామంలో వీధిలైట్ల నిర్వహణ పారిశుద్ధ్యం మెరుగుపరిచేందుకు, కుక్కల కోతుల బెడద నివారించేందుకు చర్యలు తీసుకుంటానన్నారు. కార్యక్రమంలో గ్రామ పెద్దలు వంగాల వెంకటరెడ్డి, వెంకన్న, శీను, గ్రామపంచాయతీ సిబ్బంది జనార్ధన్రెడ్డి, బొల్లం లింగయ్య , మంద దానయ్య, మారయ్య పాల్గొన్నారు.



Edited, Printed, Published & Owned by Mathangi Guruvaiah, Printed at Spoorthi Publication, H.No.7-1059/1, Bangarugadda, Miryalaguda, Nalgonda District - (T.S.), Published at H.No.7-1059/1, Bangarugadda, Miryalaguda, Nalgonda District - (T.S.), Editor : Mathangi Guruvaiah, email: akshithatelugudaily@gmail.com, Cell: 9000556444 * RNI NO.APTEL/2011/37073

రాముడు అందరి వాడు ...కామారెడ్డి ఎమ్మెల్యే వెంకటరమణారెడ్డి



వార్త 8లో

www.aakshitha.com
People's voice
అక్షిత
జాతీయ దినపత్రిక
AKSHITHA NATIONAL DAILY
తెలంగాణ దిక్సూచి
బుధవారం, 7 ఫిబ్రవరి 2024
పేజీలు : 8

# ప్రతిభకు రజక పతకం పట్టం

## 37వ నేషనల్ సబ్ జూనియర్ తైక్వాండో ఛాంపియన్షిప్ లో మెరిసిన యస్ ఆర్ డిజి స్కూల్ విద్యార్థి



మిర్యాలగూడ, అక్షిత ప్రతినిధి :



ఇటీవల ఛత్తీస్ గడ్ టైక్వాండో అసోసియేషన్ వారు నిర్వహించిన 37వ, నేషనల్ సబ్ జూనియర్ టైక్వాండో ఛాంపియన్షిప్ పోటీల్లో స్థానిక ఎస్ఆర్ డిజి పాఠశాలకు చెందిన విద్యార్థి జునైరాకుల్సుం జాతీయస్థాయిలో ఉత్తమ ప్రతిభ చాటి రజక పథకం సాధించారు. పాఠశాలల డైరెక్టర్ ఎ.సంతోష్ రెడ్డి, సిఇఓ యం.సురేందర్ రెడ్డి, చీఫ్ జోనల్ ఇంచార్జ్ మనోజ్ కుమార్, జోనల్ మేనేజర్ యం.వి.రమణ, జోనల్ ఇంచార్జ్ రణధీర్, అసాధారణ ప్రతిభ తన పరిచిన జునైరా కు శుభాకాంక్షలు తెలిపి అభినందించారు. ప్రిన్సిపాల్ పుట్టల శ్రీనివాస్ మాట్లాడుతు జునైర కుల్సుం ను అభినందించి శుభాకాంక్షలు తెలియజేశారు. జాతీయ స్థాయి క్రీడల్లో రాణించి రజక పథకం సాధించడం పాఠశాలకు గర్వకారణం అని అన్నారు. ఇంకా భవిష్యత్తులో అంతర్జాతీయ స్థాయిలో కూడా అనేక పథకాలు సాధించాలని ఆకాంక్షించారు. సందర్భంగా పాఠశాల ఉపాధ్యాయుని ఉపాధ్యాయులు అభినందనలు తెలియజేశారు.





## క్షేత్ర స్థాయిలో అవగాహన కల్పిస్తే బాల్య వివాహాలు అక్రమరవాణాకు అడ్డుకట్ట

వార్త 8లో



## లైంగిక దాడులకు గురైన బాధితులకు బాసటగా నిలుస్తుంది భరోసా కేంద్రం

వార్త 8లో



## వాణిజ్య పంటలు పండించి రైతులు అభివృద్ధి చెందాలి

**-వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు**

ఖమ్మం/అక్షిత బ్యూరో :

వాణిజ్య పంటలు పండించి, రైతులు అభివృద్ధి చెందాలని రాష్ట్ర వ్యవసాయ మార్కెటింగ్ సహకార చేనేత శాఖల మంత్రి తుమ్మల నాగేశ్వరరావు అన్నారు. మంగళవారం మంత్రి రఘునాథపాలెం మండలం వి వెంకటాయ పాలెం లో టమాటా పండిస్తున్న రైతు బానోతు కిషోర్ వ్యవసాయ క్షేత్రాన్ని పరిశీలించారు. ఎన్ని ఎకరాల్లో టమాటా ...మిగతా 2లో

# పదిలో నూరు శాతం ఫలితాలు సాధించాలి

**ప్రత్యేక తరగతులు చేపట్టాలి. జిల్లా కలెక్టర్ ఎస్. వెంకట్రావ్.**

వార్త 2లో



## నోరు అదుపులో పెట్టుకుంటే మంచిది

వార్త 2లో





## నులి పురుగుల నిర్మూలనపై అవగాహన....

వార్త 8లో

# డ్రైనేజీ ఔట్లెట్స్ పనులపై సమావేశం...!

## - జిల్లా అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు) పింకేశ్ కుమార్ ఐఏఎస్....!!

**జనగామ, అక్షిత ప్రతినిధి:**

మంగళవారం నాడు, జిల్లాలోని కలెక్టర్ కార్యాలయంలోని ఎల్బి ఛాంబర్ లో అదనపు కలెక్టర్ పింకేశ్ కుమార్ ఐఏఎస్ డ్రైనేజీ ఔట్లెట్స్ పై సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. జనగామ, స్టేషన్ ఘనపూర్ లలో గల డ్రైనేజీ ఔట్లెట్ ల పనుల పరిశీలనలో భాగంగా మరుగుదొడ్లు, నీటి పైప్ లైన్ ల మరమ్మతులు వెంటనే చేపట్టాలన్నారు. క్యాంపస్ పరిశుభ్రతలో భాగంగా పిచ్చి మొక్కలు, చెత్తను తొలగించాలని అధికారులను ఆదేశించారు. పాలకుర్తి, జాఫర్గడ్ లలో డ్రైనేజీ ఔట్లెట్స్ను



నిర్మించాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఇంఛార్జి డీసీఓ శ్రీరామ్ శ్రీనివాస్, డీఈ కృష్ణ కుమార్, తదితరులు పాల్గొన్నారు.

# నోరు అదుపులో పెట్టుకుంటే మంచిది

## బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు తలకొప్పుల

**మిర్యాలగూడ, అక్షిత ప్రతినిధి :**

మిర్యాలగూడలో జరిగిన బీఆర్ఎస్ పార్టీ మీటింగ్ లో మాజీ మంత్రులు గుంతకండ్ల జగదీశ్వర్ రెడ్డి ,వేముల ప్రశాంత్ రెడ్డి, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని నోటికొచ్చినట్టు మాట్లాడి తీవ్ర పదజాలంతో దూషించిన మాజీ మంత్రులు వెంటనే ముఖ్యమంత్రికి క్షమాపణ చెప్పాలని మిర్యాలగూడ బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు తలకొప్పుల సైదులు డిమాండ్ చేశారు. మంగళవారం కాంగ్రెస్ పార్టీ కార్యాలయం రాజీవ్ భవన్ లో పార్టీ సమావేశంలో మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం ఏర్పడి రెండు నెలలు కాకముందే బిఆర్ఎస్ నాయకులు కాంగ్రెస్ పార్టీని విమర్శించడం చాలా సిగ్గుచేటన్నారు. రెండు నెలల కాలంలోనే ఆరు గ్యారెంటీ లపై క్యాబినెట్లో చర్చించి ఇప్పటికే రెండు అమలుచేసి మరో రెండింటికి క్యాబినెట్లో ఆమోదించి చిత్తశుద్ధితోటి పథకాలు అమలు చేస్తున్న కాంగ్రెస్ ప్రభుత్వాన్ని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని టిఆర్ఎస్ నాయకులు విమర్శించడం వారి అవివేకం. గతంలో టిఆర్ఎస్ పార్టీ అనేక హామీలు ఇచ్చి డబల్ బెడ్ రూమ్ అని చెప్పినారు మూడెకరాల భూమి, నిరుద్యోగ భృతి ఇస్తామన్నారు. ఇంటి నిర్మాణానికి ఐదు లక్షల రూపాయలు ఇస్తామని 2018 ఎన్నికల ముందు అనేక హామీలు ఇచ్చి ప్రభుత్వం ఏర్పడిన తర్వాత ఏ ఒక్క హామీ నెరవేర్చకుండా మాయమాటలు చెప్పారన్నారు. మాట తప్పిన పార్టీ బిఆర్ఎస్ కు తెలంగాణ ప్రజలు గుణపాఠం చెప్పారన్నారు. రు.అలాంటివాళ్లు ఈరోజు కాంగ్రెస్ పార్టీని విమర్శించడం చాలా సిగ్గుచేటన్నారు. ముఖ్యమంత్రిని బాల్క సుమన్ చెప్పుతో కొడతాననడం సిగ్గుచేటు ఇలాగే ప్రవర్తిస్తే కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు తరిమి కొడతారని హెచ్చరించారు. బాల్క సుమన్ టిఆర్ఎస్ పార్టీలో కెసిఆర్ కు చెంచాగిరి చేసిన దళితులకు అనేక హామీలు ఇచ్చి దళిత ముఖ్యమంత్రి అని చెప్పి, మూడెకరాల భూమి ఇస్తానని చెప్పి, కేసీఆర్ మోసం చేస్తే ఎక్కడ పడుకున్నావని హెచ్చరించారు. ముఖ్యమంత్రి రేవంత్రెడ్డికి బేషరతుగా క్షమాపణ చెప్పాలని లేనియెడల వీళ్ళని కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు గ్రామాల్లో తిరగనియకుండా తరిమికొడతామన్నారు. కార్యక్రమంలో పట్టణ వర్కింగ్ ప్రెసిడెంట్ పొదిలి వెంకన్న, మిర్యాలగూడ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కాకులూరి బసవయ్య, సీనియర్ కాంగ్రెస్ నాయకులు ఆవుల బక్క రెడ్డి, ఎస్సీ సెల్ రాష్ట్ర ఉపాధ్యక్షులు నర్సింగ్ వెంకటేశ్వర్లు, ఐఎన్టియుసి పట్టణ అధ్యక్షులు చాంద్ పాషా, యూత్ కాంగ్రెస్ నియోజకవర్గ ఉపాధ్యక్షులు ఇమ్రాన్, పట్టణ కాంగ్రెస్ పార్టీ ఎస్సీ సెల్%శ్రీ% అధ్యక్షులు కుక్కల సురేష్, నీర్కంటి నారాయణ, మండల నాయకులు విష్ణు పాల్గొన్నారు.

# అవంతీపురం స్పెషల్ ఆఫీసర్గా బాధ్యతలు చేపట్టిన మౌనికకు సన్మానం

**మిర్యాలగూడ, అక్షిత ప్రతినిధి :**

మిర్యాలగూడ మండలం అవంతీపురం గ్రామపంచాయతీ స్పెషల్ ఆఫీసర్ గా బాధ్యతలు స్వీకరించిన ఆర్ అండ్ డబ్ల్యూఎస్ ఏఇఇ మౌనికరెడ్డిని గ్రామపంచాయతీ కార్యదర్శి సోమిడి గాయత్రిరెడ్డిని కాంగ్రెస్ మండల నాయకులు ఉప్పుతల్ల మహేష్ ఆధ్వర్యంలో గ్రామ ముఖ్య కార్యకర్తలు సోమవారం సన్మానించారు. ఈ సందర్భంగా మౌనికరెడ్డి మాట్లాడుతూ గ్రామంలో పేరుకుపోయిన సమస్యలను వంద శాతం పరిష్కారం జరిగే విధంగా కృషి చేస్తానన్నారు. ముఖ్యంగా రానున్న వేసవికాలాన్ని దృష్టిలో పెట్టుకొని గ్రామంలో నీటిఎద్దడి లేకుండా చూడటంతో పాటు, వీధిదీపాలు, పారిశుద్ధ్య నిర్వహణ, ఫాగింగ్ చేస్తామన్నారు. అలాగే గ్రామంలో కుక్కలు, కోతుల సమస్య లేకుండా చర్యలు తీసుకుంటానన్నారు. కార్యక్రమంలో మాజీ సర్పంచ్ అజ్మీర జ్యోతి, కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు పద్మ, అరుణ, పద్మ, లక్ష్మి, సైదమ్మ, ఝాన్సీ, సైదులు,ధర్మారావు, మోహన్, అంగన్వాడీ టీచర్లు అంజలి, సుజాత, సిబ్బంది పాల్గొన్నారు.



# వాణిజ్య పంటలు పండించి రైతులు అభివృద్ధి చెందాలి

(మొదటి పేజీ తరువాయి)

పండిస్తున్నది ఎక్కడ మార్కెటింగ్ చేస్తున్నది మంత్రి అడిగి తెలుసుకున్నారు. మూడు ఎకరాల్లో టమాటా పండిస్తున్నట్లు, రేటు బాగుగా ఉందని రైతు ఈ సందర్భంగా మంత్రికి తెలిపారు. మార్కెటింగ్ పకడ్బందీగా చేయాలని, ఒక మార్కెట్ లో ధర తక్కువగా ఉంటే మరో మార్కెట్ కు వెళ్లాలని మంత్రి సూచించారు. ఎయిర్ కండీషన్ తో టాటా ఏస్ వాహనాలు ఉన్నట్లు ఇట్టి వాహనాలు సబ్సిడీతో రైతులకు అందజేస్తున్నట్లు రవాణాకు ఎంతో ఉపయోగంగా వుంటాయని చాలా రోజులు ఉత్పత్తులు చెడిపోకుండానూ నాణ్యత తగ్గకుండానూ వుంటాయని అన్నారు. మరింత భూమి ఉంటే రైతులు పామాయిల్ తోటలు వేయాలని ఆయన అన్నారు. బంతి కూరగాయలు పండిస్తే తక్కువ పెట్టుబడితో తక్కువ కాలం అంటే 45 నుండి 60 రోజుల్లోనే దిగుబడి ప్రారంభం అవుతుందని ఆర్థికంగా అభివృద్ధి చెంద వచ్చని రైతులు వాణిజ్య పంటల వైపు మళ్లాలని ఈ దిశగా అధికారులు ప్రోత్సాహక చర్యలు చేపట్టాలని మంత్రి అన్నారు.

# పదిలో నూరు శాతం ఫలితాలు సాధించాలి

## ప్రత్యేక తరగతులు చేపట్టాలి.

## జిల్లా కలెక్టర్ ఎస్. వెంకట్రావ్.

**సూర్యాపేట/ అక్షిత ప్రతినిధి:**

పది పరీక్షలు సమీపిస్తున్న తరుణంలో విద్యార్థులకు ప్రత్యేక తరగతులు నిర్వహించి నూరు శాతం ఫలితాలు సాధించే విదంగా కృషి చేయాలని జిల్లా కలెక్టర్ ఎస్. వెంకట్రావ్ విద్యాశాఖ అధికారులను ఆదేశించారు. మంగళవారం కలెక్టరేట్ కాన్ఫరెన్స్ హాల్ నందు 10వ తరగతి పరీక్షల నిర్వహణ పై ఏర్పాటు చేసిన సమావేశంలో కలెక్టర్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో అన్ని పాఠశాలల్లో మెరుగైన విద్యానందిస్తున్నామని నూరు శాతం ఫలితాలు ఉండాలని సూచించారు. పరీక్షలు సమీపిస్తున్న తరుణంలో ప్రత్యేక తరగతులు చేపట్టాలని , కొన్ని సబ్జెక్టులలో వెనుకంజలో ఉన్న విద్యార్థులకు అర్థమైయ్యే విదంగా విద్యానందించాలని సూచించారు. జిల్లా, మండల స్థాయి విద్యా శాఖాధికారులు అన్ని పాఠశాలలు, వసతి గృహాలలో నిరంతరం తనిఖీలు చేపట్టి పర్యవేక్షణ చేయాలని సూచించారు.

# నేడు ఖమ్మం జిల్లాలో మంత్రి పొంగులేటి పర్యటన

**ఖమ్మం/ అక్షిత బ్యూరో :**

రాష్ట్ర రెవెన్యూ గృహ నిర్మాణం సమాచార శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి బుధవారం జిల్లాలో పర్యటించనున్నారు. హైదరాబాద్ లోని తన నివాసం నుంచి బయలుదేరి ఉదయం 10 గంటలకు కూసుమంచి మండలం పాలేరు చేరుకుంటారు. అక్కడ చేప పిల్లల పంపిణీ చేపడతారు. ఉదయం 10:30 గంటలకు ఖమ్మం రూరల్ మండలం తీర్థాల గ్రామంలో నూతన పీ హెచ్ సీ భవనాన్ని ప్రారంభిస్తారు. అనంతరం త్వరలో రాబోయే మహాశివరాత్రి సందర్భంగా నిర్వహించే కూడలి జాతర ఏర్పాట్లపై సంబంధిత అధికారులతో సమీక్షిస్తారు. మధ్యాహ్నం 12 గంటలకు ఆరెకోడు తండాకు చేరుకుని గ్రామపంచాయతీ నూతన భవనాన్ని ప్రారంభిస్తారు. మధ్యాహ్నం 12:30 గంటలకు వెంకటగిరిలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలను సందర్శిస్తారు. అనంతరం ఒంటిగంటకు గుదిమళ్ల గ్రామంలో నూతన పీ హెచ్ సీ భవనాన్ని ప్రారంభిస్తారు. ఆ తర్వాత మధ్యాహ్నం రెండు గంటలకు ఖమ్మంలోని క్యాంప్ కార్యాలయానికి చేరుకుని.. సాయంత్రం 5 గంటల వరకు అందుబాటులో ఉంటారు. ఈ మేరకు మంత్రి పొంగులేటి ఖమ్మం క్యాంప్ కార్యాలయం ఇన్ చార్జ్ తుంబూరు దయాకర్ రెడ్డి ఓ ప్రకటనలో పేర్కొన్నారు. పార్టీ నాయకులు కార్యకర్తలు అభిమానులు ప్రజలు వచ్చి నేరుగా మంత్రిని కలవొచ్చని సమస్యలు వివరించవచ్చని దయాకర్ రెడ్డి సూచించారు.

# నంగునూరు హైస్కూల్ టీచర్ తిరుపతిని సస్పెండ్ చేయాలి

## ఎంఈఓ మరియు డీఈఓ ల మీద చర్యలు తీసుకోవాలి

**నంగునూర్, అక్షిత ప్రతినిధి:**

భారత విద్యార్థి ఫెడరేషన్ ఎస్ఎఫ్ఐ సిద్దిపేట జిల్లా కమిటీ ఆధ్వర్యంలో సిద్దిపేట జిల్లా అడిషనల్ కలెక్టర్ గరీమ అగర్వాల్ కు నంగునూరు మండల కేంద్రంలో ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో టెన్త్ క్లాస్ విద్యార్థి పైన భౌతిక రసాయన శాస్త్ర ఉపాధ్యాయుడు మరియు టెన్త్ క్లాస్ టీచర్ సస్పెండ్ చేయాలని వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఎస్ఎఫ్ఐ జిల్లా అధ్యక్షుడు కార్యదర్శి రెడ్డమైన అరవింద్ దాసరి ప్రశాంత్ మాట్లాడుతూ గత కొన్ని రోజులుగా జి తిరుపతి అనే భౌతిక రసాయన శాస్త్ర ఉపాధ్యాయుడు గత కొన్ని నెలలుగా విద్యార్థిని పట్ల అసభ్యంగా ప్రవర్తిస్తు నిన్న విషయం తెలిసిన తల్లిదండ్రులు మరియు గ్రామస్తులు పాఠశాలకు వెళ్లడం జరిగిందాన్నారు. ఈ విషయం పైన దీనిలో ప్రధాన పాత్ర పాఠశాల ఉపాధ్యాయుడు మరియు పదవ తరగతి క్లాస్ టీచర్ అయిన తమ బాధ సార్ కు చెప్తే పది రోజులపాటు రాకమ్మ సమస్య పరిష్కారం అవుతుందని చెప్పడం జరిగిందన్నారు. ఈ విషయం పైన ఈరోజు డిఈవో కి ఫోన్ చేసి మాట్లాడితే ఈ విషయం నాకు మధ్యాహ్నం తెలిసిందని బాధ్యత లేనట్టుగా మాట్లాడడం జరిగిందన్నారు. తిరుపతి అనే ఉపాధ్యాయుడు తన సొంత గ్రామమైన జాల్లపల్లిలో హై స్కూల్ లో 6 నుంచి 10వ తరగతి వరకు చదువుతున్న విద్యార్థులు తక్కువ ఉన్నారని అక్కడ పాఠశాల మూసి వేయడానికి ప్రధాన పాత్రధారి దీనికి సహకరించింది ప్రస్తుతమున్న డీఈఓ గత రెండు మూడు సంవత్సరాలుగా ఓపెన్ స్కూల్ ఇన్చార్జిగా ఉంటూ పేద విద్యార్థుల పై బాధ్యత లేని మాటలు చెప్తున్నారన్నారు. డిఈఓ ప్రధానోపాధ్యాయుడు మీద చర్యలు తీసుకోవాలని టెన్త్ క్లాస్ క్లాస్ టీచర్ ని తిరుపతిని సస్పెండ్ చేయాలని. ఇలాంటి సంఘటనలు మరోసారి పునరావతం కాకుండా చూడాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ జిల్లా ఉపాధ్యక్షులు కొండం సంజీవ్ కుమార్ నవీన్ పాల్గొన్నారు.

# కొమ్మూరిని కలిసిన న్యాయవాదులు



**చేర్యాల,ఫిబ్రవరి 6 అక్షిత ప్రతినిధి:**

చేర్యాల ప్రాంతానికి చెందిన న్యాయవాదులు మంగళవారం జనగామ డిసిసి అధ్యక్షులు, నియోజకవర్గ ఇన్చార్జి,మాజీ ఎమ్మెల్యే కొమ్మూరి ప్రతాప్ రెడ్డిని హైదరాబాదులో మర్యాదపూర్వకంగా కలిసి, చేర్యాలలో త్వరలో కోర్టు ప్రారంభోత్సవం జరిగేటట్టు చూడగలరని న్యాయవాదులు విన్నవించినారు. ఈ విషయానికి ప్రతాపరెడ్డి సానుకూలంగా స్పందించారని న్యాయవాదులు తెలిపారు. కొమ్మూరిని కలిసిన వారిలో భూమిగారి మనోహర్, సిహెచ్ వెంకటేష్, మెరుగు రమేష్ తదితర న్యాయవాదులు ఉన్నారు.

# జర్నలిస్ట్ కుటుంబానికి ఆర్థిక సహాయం చేసిన రాయపర్తి మండల జర్నలిస్టులు

## డబుల్ బెడ్ రూమ్ నిర్మాణానికి సహాయం చేసిన పరుపాటి శ్రీనివాస్ రెడ్డి

**అక్షిత న్యూస్ రాయపర్తి**



రాయపర్తి మండల కేంద్రానికి చెందిన జర్నలిస్టు వలబోజు రవీంద్రాచారి ఇటీవల గుండెపోటుతో మరణించగ రాయపర్తి మండల విలేకరులు 36వేల రూపాయలను ఆర్థిక సహాయంగా రవీంద్ర చారి కుమారునికి అందచేశారు. అదేవిధంగా ఎస్ ఆర్ ఆర్ సంస్థల అధినేత పరుపాటి శ్రీనివాస్ రెడ్డి 20వేల రూపాయలని రవీంద్ర చారి కుటుంబానికి ఆర్థిక సహాయంగా అందజేశారు. దాతల సహకారం తమ ఇంటి నిర్మాణానికి ఎంతగానో ఉపయోగపడుతుందని రవీంద్ర చారి కుమారుడు ఈ సందర్భంగా అన్నారు.ఈ కార్యక్రమంలో రాయపర్తి మండల జర్నలిస్టులు పాల్గొన్నారు.

# స.హ దరఖాస్తుల నిర్లక్ష్యంపై సీఎం రేవంత్ కు పిర్యాదు

## కమిషనర్ల పర్యవేక్షణ లేక సమాచారం ఇవ్వట్లేదంటూ లేఖ

## చట్టభద్ధమైన చట్టం అమలులో నిర్లక్ష్యానికి తగు చర్యలను కోరిన దరఖాస్తుదారుడు

**నకిరేకల్ అక్షిత ప్రతినిధి**

తెలంగాణ రాష్ట్రంలో సుమారు ఒక సంవత్సరం పాటుగా తెలంగాణ రాష్ట్ర సమాచార కమిషన్లో కమిషనర్లు లేక.. నియామకాలు జరగక ఖాళీ కుర్చీలు దర్శనమిస్తున్న సంగతి విదితమే. ఈ సందర్భంలో ఆర్టిఐ యాక్ట్ 2005 కింద దరఖాస్తుదారులు సెక్షన్ 6(1) మరియు సెక్షన్ 19(1) కింద సమాచారం కోరినప్పుడు పౌర సమాచార అధికారులు సమాచారం ఇవ్వని సందర్భంలో తెలంగాణలో దరఖాస్తుదారులు అయోమయంలో పడిపోతున్నారు, దీనికి కారణం కమిషన్లో కమిషనర్లు లేకపోవడమే. ఈ కోవకు చెందినదే ఈ సంఘటన. హన్మకొండ జిల్లా కేంద్రంలోని జిల్లా కలెక్టరెట్ భవనంలో గల జిల్లా స్థాయి కార్యాలయంలో రెడ్డి శేఖర్ అను దరఖాస్తుదారుడు స.హ చట్టం కింద సమాచారం కోసం దరఖాస్తు చేయగా గడువు దాటినప్పటికి కోరిన సమాచారం రాకపోవడంతో %+ూ.వీం. చీశీ 253 ఋఙవఎ% 12.01.2007 ప్రకారం సంబంధిత జిల్లా కలెక్టర్ కు రెండు సార్లు పిర్యాదు చేసినప్పటికీ పౌరసమాచార అధికారి నుండి ఏ విధమైన సమాచారం రాకపోవడం ఆశ్చర్యాన్ని కలిగించిందని రెడ్డి శేఖర్ అను దరఖాస్తుదారుడు వెల్లడించాడు. మండల మరియు జిల్లా స్థాయిలలోనే పౌరసమాచార అధికారులు ఇలా నిర్లక్ష్యం వహిస్తున్నారనుకుంటే రాష్ట్ర స్థాయి కార్యాలయాలలో కూడా అంతే నిర్లక్ష్యం ఉంన్నదిగా తెలుపుతూ దరఖాస్తుదారుడు శేఖర్ వాపోయారు. దీనికి ఉదాహరణగా తెలంగాణలో ఓ రాష్ట్రస్థాయి కార్యాలయంలో మొదట ఆర్టీఐ యాక్ట్ 2005 సెక్షన్ 6(1) ప్రకారం సమాచారం కోరగా రాలేదు, అనంతరం సెక్షన్ 19(1) ప్రకారం అప్పీల్ చేయగా సమాచారం రాకపోవడంతో సంబంధిత రాష్ట్ర కార్యాలయం డైరెక్టర్ కి సమాచారం ఇప్పించుటలో మరియు సంబంధిత పీఐఓ పై విధుల, బాధ్యతల నిర్లక్ష్యంపై పిర్యాదు చేసినప్పటికి పట్టించుకోకపోవడం, స్పందించకపోవడం విడ్డురంగా ఉందని సామాన్యుడి దరఖాస్తుకు న్యాయం జరగదని, అధికారుల తీరు అలానే



ఉన్నదని రెడ్డి శేఖర్ తెలిపారు. ఎంతకు సమాచారం కానీ, స్పందన కానీ రాకపోవడంతో విసిగుచెందిన దరఖాస్తుదారుడు కమిషన్లో కమిషనర్లు లేకపోవడంతో పోస్ట్ ఆఫీస్ ద్వారా ఫిబ్రవరి 06న రిజిస్టర్డ్ పోస్ట్ లో నేరుగా తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి పూర్తి ఆధారాలతో, దరఖాస్తు పత్రాలతో కూడిన పిర్యాదు చేస్తూ సమాచారం ఇప్పుంచుటలో మరియు చట్టభద్ధమైన చట్టాన్ని అమలుచేయడంలో, చట్టానికి సంబందించిన విధుల నిర్లక్ష్యానికి, బాధ్యతారాహిత్యంగా వ్యవహరించిన తీరుకు తగిన చర్యలు తీసుకోవాల్సిందిగా లేఖలో పేర్కొన్నట్లు దరఖాస్తుదారుడు రెడ్డి శేఖర్ వెల్లడి చేశాడు.

# పారిశుధ్య పనులు భేష్..

## మహాప్రస్థానం మహాద్భుతం.

## పేట మున్సిపాలిటీ-ని సందర్శించిన షాద్ నగర్ పాలకవర్గం

**సూర్యాపేట/ అక్షిత ప్రతినిధి:**



సూర్యాపేట మున్సిపాలిటీలో పారిశుధ్య పనులు పలుమున్సిపాలిటీలకు ఆదర్శంగా ఉన్నాయని- షాద్ నగర్ మున్సిపల్ చైర్మన్ కొందూటి నరేందర్ అన్నారు. మంగళవారం షాద్ నగర్ మున్సిపాలిటీ ఆధ్వర్యంలో కమీషనర్, కౌన్సిలర్‌లు సూర్యాపేటలో పర్యటించి సూర్యాపేట మున్సిపాలిటీ-లో జరుగుతున్న పారిశుధ్య పనులు పరిశీలించి మాట్లాడారు. బాలెంల సమీపంలో వున్న మున్సిపాలిటీ- డంపింగ్ యార్డ్ ను షాద్ నగర్ కౌన్సిలర్‌ల బృందం సందర్శించి అక్కడ చెత్తను వ్యర్ధాలను వేరు చేసే విధానం పరిశీలించారు. జమునా నగర్‌లో ఉన్న ఘన వ్యర్ధాల ప్లాంట్ ను కౌన్సిలర్‌ల బృందం సందర్శించి అక్కడ పొడి చెత్త ప్లాస్టిక్ వ్యర్ధాల నుండి బ్రిక్స్ మరియు ప్లాస్టిక్ మ్యాట్ లను తయారుచేసే విధానం, కుక్కల ఏసీ ఆపరేషన్, కంపోస్టు ఎరువుల తయారీ విధానాన్ని పరిశీలించారు. ప్లాంట్‌లో చెత్త నుండి బ్రిక్స్ తయారు చేయడం, ఎరువుల అమ్మకం ద్వారా మున్సిపాలిటీ-కి ప్రతి ఏటా ఆదాయం వస్తుందని సూర్యాపేట మున్సిపల్ కమీషనర్ రామాంజుల రెడ్డి వారికి వివరించారు. ఈ సందర్భంగా సూర్యాపేట మున్సిపల్ చైర్ పర్సన్ పెరుమాళ్ల అన్నపూర్ణ ప్లాంట్ గురించి షాద్ నగర్ చైర్మన్, కౌన్సిలర్ లకు వివరించారు. అనంతరం మినీ ట్యాంక్ బండ్ పక్కనే ఉన్న మహాప్రస్థానంను వారు సందర్శించి మహాప్రస్థానం సుందరమైన పార్క్‌లా ఉందని కితాబిచ్చారు. మినీ ట్యాంక్ బండ్‌ను సందర్శించి బోటింగ్‌లో షికారు చేశారు. అనంతరం జమ్మిగడ్డ లో నెలకొల్పిన అండర్ గ్రౌండ్ ద్వారా వచ్చే డ్రెయినేజీ నీటిని శుద్ధి చేసే ఎస్‌టిపి ప్లాంట్‌ను కౌన్సిలర్‌ల బృందం సందర్శించారు. సూర్యాపేట పట్టణంలోని ఏడు వార్డుల నుండి వస్తున్న డ్రెయినేజీ నీరు వివిధ దశలలో శుద్ధి చేస్తున్న విధానాన్ని కమీషనర్ రామాంజుల రెడ్డి వారికి వివరించారు. అనంతరం షాద్‌నగర్ 24వ వార్డు కౌన్సిలర్ ఆర్ నందీశ్వర్-మీనాల వివాహ వేడుకల సందర్భంగా వారిని సన్మానించారు. ఈ కార్యక్రమంలో షాద్ నగర్ మున్సిపల్ కమీషనర్ చామ వెంకన్న, సూర్యాపేట మున్సిపాలిటీ- శానిటరీ ఇన్స్పెక్టర్ సారగండ్ల శ్రీనివాస్, సతీష్, ఆర్ ఐ శివరాం రెడ్డి, సీనియర్ అసిస్టెంట్ ఎస్ఎస్ ఆర్ ప్రసాద్, ఎన్విరాన్మెంట్ ఇంజనీర్ శివప్రసాద్, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



# బహిరంగ ప్రదేశాలలో మద్యం సేవించిన 65 మందికి జరిమానా విధించిన న్యాయస్థానం

-నగరంలో పకడ్బందిగా సిటీ పోలీస్ యాక్ట్ అమలు..అర్ధరాత్రి వరకు అకారణంగా రోడ్లపై తిరుగుతూ న్యూసెన్స్ చేసిన చర్యలు

-రాత్రి 11 గంటల లోపు దుకాణాలు మూసివేయాలి

-ఖమ్మం టౌన్ ఏసీపీ హరికృష్ణ

**ఖమ్మం/అక్షిత బ్యూరో :**





ఖమ్మం నగరంలో బహిరంగ ప్రదేశాలలో మద్యం సేవిస్తూ పట్టుబడ్డ 65 మందికి సెకండ్ క్లాస్ స్పెషల్ మేజిస్ట్రేట్ 200 నుండి 1000/- రూపాయల వరకు జరిమానా విధించారని ఖమ్మం టౌన్ ఏసీపి హరికృష్ణ తెలిపారు.నగరంలో బహిరంగ మద్యపానం పబ్లిక్ న్యూసెన్స్ రాష్ డ్రైవింగ్ రాత్రి సమయాల్లో సమయానికి మించిషాపులు తెరవడం పని లేకున్నా రోడ్లపై రావడం బర్త్ డే ల పేరుతో నడి రోడ్డుపై వాహనాలు అడ్డం పెట్టి ప్రజలకు అసౌకర్యం కలిగించేవారిపై ప్రత్యేక దృష్టి సారించి సిటీ పోలీస్ యాక్టు అమలు చేసి కోర్టులో హాజరు పరుస్తామన్నారు. అలాంటి వ్యక్తులకు జరిమానా జైలు శిక్ష కూడా పడే అవకాశాలు ఉన్నాయన్నారు.ప్రధానంగా శాంతి భద్రతలకు విఘాతం కలిగించేలా వ్యవహరించిన అసాంఘీక కార్యకలాపాలకు పాల్పడితే ఉపేక్షించేది లేదన్నారు. సిటీ పోలీస్ యాక్ట్ కింద కేసులు నమోదు అయిన వ్యక్తులకు తదుపరి రోజునే ఉదయం 7:30 గంటల నుండి 8:30 వరకు న్యాయస్థానంలోగౌరవ న్యాయమూర్తి ఎదుట ప్రవేశ పెట్టాడం జరుగుతుందని తెలిపారు. అదేవిధంగా రాత్రి 11 గంటల లోపు ఖచ్చితంగా దుకాణాలు మూసివేయాలని లేకుంటే కేసులు నమోదు చేస్తామని తెలిపారు.

# మాజీ ఎమ్మెల్యే బాల్కన్ సుమన్ దిష్టిబొమ్మ దహనం

బీఆర్ఎస్ నాయకులు మాట్లాడిన తీరు



ప్రజాస్వామ్యం ఆపహాస్యం చేసేటట్లు ఉంది

బాల్కసుమన్ సంస్కార హీనంగా మాట్లాడుతున్నారు

బానిస బాల్క సుమన్ ఖబడ్దార్

**కోడంగల్,అక్షత ప్రతినిధి :**

కోడంగల్ పట్టణ కేంద్రంలోని చెన్నూరు మాజీ ఎమ్మెల్యే బాల్కన్ సుమన్ సీఎం రేవంత్ రెడ్డి పైన అనుచిత వ్యాఖ్యలపై కొడంగల్ అంబేద్కర్ చౌరస్తాలో కాంగ్రెస్ పార్టీ శ్రేణులు నిరసన చేపట్టారు. అనంతరం మాజీ ఎమ్మెల్యే బాల్కన్ సుమన్ దిష్టిబొమ్మను దహనం చేశారు. కాంగ్రెస్ పార్టీ యూత్ రాష్ట్ర కార్యదర్శి కృష్ణంరాజు మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ ని గెలిపించింది ప్రజలు తెలంగాణ ప్రభుత్వం చేపట్టిన 6 గ్యారెంటీ అమలు చేయాలని ఉద్దేశంతో ప్రతిరోజు సెక్రెటరీ వెళ్లి ప్రజా పాలన గురించి తెలుసుకుంటున్న సీఎం రేవంత్ రెడ్డి ని బాల్కన్ సుమన్ అనే వెధవ సీఎం రేవంత్ రెడ్డి పై అనుచిత వ్యాఖ్యలపై వారు తీవ్రంగా ఖండించారు. బాల్క సుమన్ అరేయ్ వెదవ నీకు సోహి తప్పి మాట్లాడుతున్నావా సోయి లేకుండా మాట్లాడుతున్నావా కెసిఆర్ తొత్తువు నీవు బిడ్డ ఖబర్దార్ నువ్వు మాటలు అదుపులో పెట్టుకోకపోతే కాంగ్రెస్ పార్టీ తీవ్ర పరిమాణాలు ఉంటాయని వారు హెచ్చరించారు. అనంతరం స్థానిక పోలీస్ స్టేషన్లో బాల్క సుమన్ పై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని కాంగ్రెస్ శ్రేణులు పోలీసులకు ఫిర్యాదు చేశారు.

# నెక్కొండ పట్టణ అభివృద్ధికి శ్రీకారం

పట్టణం లో పర్యటించిన ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి

**అక్షిత న్యూస్ నెక్కొండ :**



నెక్కొండ పట్టణం లో పలు అభివృద్ధి పనులకు గాను ఆర్ అండ్ బి అధికారులతో చర్చించి పలు అభివృద్ధి పనులు చేపట్టాలని సూచించిన నర్సంపేట ఎమ్మెల్యే దొంతి మాధవ రెడ్డి. నెక్కొండ పోస్ట్ ఆఫీస్ దగ్గర నుండి నర్సంపేట రోడ్ రెండు వైపులా వాగు వరకు సైడ్ కాలువల నిర్మాణం అదేవిధంగా వ్యాపారులకు అనుకూలంగా అండర్ బ్రిజ్ దగ్గర సైడ్ వాల్స్ తొలగించి, మరమత్తు పనులు చేపట్టుటకు నెక్కొండ హై స్కూల్ సెంటర్ నుండి వరంగల్ హెచ్ పి పెట్రోల్ పంపు వరకు రోడ్డు వెడల్పు, సెంట్రల్ లైటింగ్,రెండువైపులా సైడ్ కాలువలు , హై స్కూల్ సెంటర్, వైయస్సార్ సెంటర్,అంబెడ్కర్ సెంటర్,రాజీవ్ గాంధీ సెంటర్ లలో సర్కిల్ ఏర్పాటు తో పాటు సుందరికరణ, గార్డెన్ ఏర్పాటు తదితర అభివృద్ధి పనుల గురించి నెక్కొండలో పర్యటించి ఆర్ అండ్ బి డిఈ రామదేవిక. ఏఈ రాకేష్ .లకు ప్రతిపాదనలు సిద్ధం చేసి,పనులు చేపట్టుటకు గాను నర్సంపేట ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి సూచించారు.ఈ కార్యక్రమంలో టీపీసీసీ సభ్యులు సొంటిరెడ్డి రంజిత్ రెడ్డి, మండల పార్టీ అధ్యక్షుడు బక్కి అశోక్,జిల్లా ప్రధాన కార్యదర్శి రావుల హరీష్ రెడ్డి,నెక్కొండ పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు పెండ్యాల హరిప్రసాద్, ఓబీసీ జిల్లా ప్రధాన కార్యదర్శి రాచకొండ రఘు,కాంగ్రెస్ నాయకులు ఈదునూరి సాయి కృష్ణ, కుసుమ చెన్నకేశవులు,కొమ్మారెడ్డి సుధాకర్ రెడ్డి,కొల్లి సుబ్బారెడ్డి,గై లక్ష్మణ్,ఈదునూరి ప్రభాకర్ కక్కెర్ల నాగయ్య, చల్లా పాపిరెడ్డి,పొలిశెట్టి భాను ప్రకాష్, సింగం ప్రశాంత్,బొమ్మెరబోయిన రమేష్,లావుడ్యా తిరుమల్, రావుల మహిపాల్ రెడ్డి,ఇండ్ల రవీందర్,బొడ్డుపల్లి యాదగిరి, బిర్రు కమల్,బోడా శ్రీకాంత్,బానోత్ శ్రీకాంత్,రవి నంగునూరి భాస్కర్,కొత్తకొండ గణేష్,కేదారి పాల్గొన్నారు.

# కోదండ రామాలయంలో ప్రతిష్ట చేసే కృష్ణశిల విగ్రహాలు ఊరేగింపు

**కోదాడ అక్షిత ప్రతినిధి**




కోదాడ పట్టణంలో కోదండ రామాలయ ప్రతిష్ట కార్యక్రమంలో భాగంగా మార్చి 20వ తారీఖున జరగబోవు విగ్రహాల ప్రతిష్ట కార్యక్రమాన్ని పురస్కరించుకొని ఈరోజు స్వామివారి విగ్రహాలు రాముడు సీతమ్మ తల్లి లక్ష్మణ భరత రామ బంటు ఆంజనేయస్వామి వెంకటేశ్వర స్వామి కృష్ణుడు సింహవాహనము గోదాదేవి ఇలాంటి విగ్రహాలన్నీ అంగరంగ వైభవంగా మన కోదాడ పట్టణంలో శ్రీరంగాపురం ఆంజనేయస్వామి దేవాలయము నుండి ఊరేగింపుగా మంగళ వాయిద్యముల తోటి విష్ణు రామ్ థియేటర్ దగ్గరికి తీసుకొని వచ్చి విగ్రహాలను భద్రపరచడం జరిగినది ఈ కార్యక్రమంలో ధర్మకర్తలు అలాగే భక్త మహాశయులందరూ కూడా ఎంతో వైభవంగా ఊరేగింపు లో పాల్గొన్నారు ఈ కార్యక్రమంలో ఆలయ ధర్మకర్త నాగు బండి వెంకట రంగా నాగు బండి రంగనాథ్ ఆలయ అర్చకులు తిరుపతి సుబ్రమణ్య శర్మ సిరికొండ గాయత్రి వరప్రసాద్ తాండూరు వంశీకృష్ణమాచార్యులు సిరికొండ రామకృష్ణాచార్యులు పైడిమర్రి నారాయణరావు పందిరి సత్యనారాయణ గరిడేపల్లి లక్ష్మణరావు ఇరుకుల్ల చెన్నకేశవరావు గరినే శ్రీధర్ కొండ్లె రవికుమార్ జగిని ప్రసాద్ పాల్గొన్నారు.





# శ్రీ అభయ ఆంజనేయ స్వామిని దర్శించుకున్న సీఎల్ శ్రీనివాస్ యాదవ్

**కల్వకుర్తి, అక్షిత ప్రతినిధి :**



నాగర్ కర్నూల్ జిల్లా ఊరుకొండ మండలం ఊరుకొండ పేట అభయ ఆంజనేయ స్వామి బ్రహ్మోత్సవాలల్లో భాగంగా నేడు రథోత్సవ కార్యక్రమంలో పాల్గొని స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహించిన కల్వకుర్తి నియోజకవర్గ బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు సిఎల్ శ్రీనివాస్ యాదవ్. అనంతరం అభయ ఆంజనేయ స్వామి మూలవిరాట్టు విగ్రహాన్ని మూడ వీదులో ఊరేగింపు సందర్భంగా స్వామి వారి పల్లకి సేవ మోసి స్వామి వారి అనుగ్రహానికి పాత్రులైన సిఎల్ శ్రీనివాస్ యాదవ్. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఊరుకొండ పేట అభయ ఆంజనేయ స్వామి ఎంతో మహిమాన్వితమైన దేవుడు. కోరిన కోరికలు తీర్చే కొంగుబంగారంగా వెలుగొందుతున్న అభయాంజనేయ స్వామి వారు. స్వామివారి దర్శనానికి చుట్టుపక్కల గ్రామాలే కాకుండా ఇతర రాష్ట్రాల నుండి కూడా ప్రజలు స్వామివారిని దర్శించుకుని స్వామి అనుగ్రహానికి పాత్రులు అవుతున్నారు ఆంజనేయ స్వామి భక్తులు. అలాగే అభయ ఆంజనేయ స్వామి అనుగ్రహం మన ఉమ్మడి మహబూబ్ నగర్ జిల్లా ప్రజలందరిపై స్వామి వారి అనుగ్రహం ఉండాలని. ఇక్కడున్న రైతులు పాడిపంటలతో కళకళలాడాలని స్వామి వారి అనుగ్రహం నిత్యం ప్రజలందరిపై ఉండాలని మనస్ఫూర్తిగా కోరుకుంటున్నానని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో ఊరుకొండ పేట మాజీ సర్పంచ్ నాగోజి. కృష్ణ గౌడ్. రెపాని శ్రీను. గట్టుఇప్పల పల్లి మాజీ సర్పంచ్ బోసు వెంకటయ్య. నరేందర్ గౌడ్. విష్ణు వర్ధన్ యాదవ్. కల్వకోలు యాదగిరి. జంగయ్య. రాజు వట్టెల శేఖర్ యాదఎ విజేందర్

# గుళ్ల లో దొంగతనాలకు పాల్పడిన వ్యక్తి అరెస్ట్...

బచ్చన్నపేట ఎస్సై సతీష్, పోలీసులను, అభినందించిన సీఐ...




**జనగామ ,అక్షిత ప్రతినిధి:**

జనగామ జిల్లా బచ్చన్నపేట మండల కేంద్రంలో పోలీస్ పెట్రోలింగ్ లో బాగంగా బచ్చన్నపేట బస్ స్టాండ్ వద్ద ఒక వ్యక్తి అనుమానాస్పదం గా కనిపించడం తో అతడిని పట్టుకొని విచారించగ మాచర్ల రాజు, తండ్రి,దాసు, వయస్సు48 సంవత్స రాలు కులం: మాదిగ, వృత్తి: కూలీ, గ్రామం,మలకపెట్ ,నర్మెట్ట మండలం వాసుగా గుర్తించారు,ఇతడు గత 6 నెలల క్రితం పో చన్నపేట దుర్గా మాత ఆలయంలో మరియు సాల్వపూర్ కొండ పోచమ్మ ఆలయాలలో దొంగతనం చేసినాడని ఒప్పుకోవడం తో అతడి వద్ద దొంగిలించిన సొత్తు రికవరీ చేసి అతడిని జనగామ కోర్టు లో హాజరు పరచగా, కోర్టు అట్టి వ్యక్తి కి 14 రోజుల రిమాండ్ విదించనైనది,ఈ కేసులో దొంగలను పట్టుకోవటానికి ప్రతిబ కనబర్చిన ఎస్సై సతీష్, కానిస్టేబుల్ లు అనిల్, జమాలుద్దీన్, లను ఏసిపి దేవేందర్ రెడ్డి, సీఐ,సాయి రమణ అభినందిచారు.

# తెలంగాణ రాష్ట్రంలో తక్షణమే మెగా డీఎస్సీ నోటిఫికేషన్ విడుదల చేయాలి

## -డివైఎఫ్ఐ ఖమ్మం జిల్లా కార్యదర్శి షేక్ బషీరుద్దీన్

**ఖమ్మం/అక్షిత బ్యూరో :**



తెలంగాణ రాష్ట్రంలో ఉద్యోగ నోటిఫికేషన్లు ఇవ్వాలని మెగా డీఎస్సీ వెంటనే విడుదల చేయాలని భారత ప్రజాతంత్ర యువజన సమైక్య డివైఎఫ్ఐ ఖమ్మం జిల్లా కార్యదర్శి షేక్ బషీరుద్దీన్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఖమ్మం రూరల్ మండలంలో తమ్మినేని సుబ్బయ్య భవనంలో డివైఎఫ్ఐ మండల అధ్యక్షులు జక్కంపూడి కృష్ణ అధ్యక్షుడు జరిగిన మండల ముఖ్య కార్యకర్తల సమావేశంలో షేక్ బషీరుద్దీన్ ముఖ్యఅతిథిగా పాల్గొని ప్రసంగించారు. ఈ సందర్భంగా షేక్ బషీరుద్దీన్ మాట్లాడుతూ గత ప్రభుత్వాలు చేసిన తప్పు మళ్ళీ ఈ ప్రభుత్వాలు కూడా చేయకుండా యువత ఇచ్చినా మీరు వెంటనే నెరవేర్చాలని ఈ సందర్భంగా డిమాండ్ చేశారు. ముఖ్యంగా కొత్తగా ఏర్పడిన కాంగ్రెస్ గవర్నమెంట్ మీద యువతకు అనేక ఆశలు ఉన్నాయని ఆ ఆశలు అడియాశలు చేయకుండా ప్రభుత్వం వెంటనే నెరవేర్చాలని సందర్భంగా తెలిపారు. ముఖ్యంగా గ్రూప్ 4 ఇతర గ్రూప్స్ 1,2,3 అలాగే పోలీస్ కానిస్టేబుల్ నియామకాలు వెంటనే నోటిఫికేషన్ ఇవ్వాలని గురుకుల జేఎల్ పలితాలు ప్రకటించాలని ఆయన సందర్భంగా ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. దాదాపు రాష్ట్రంలో 40 లక్షల పై నిరుద్యోగులు ఉన్నారని ఉద్యోగాలన్న ఇవ్వాలని లేదా ఉపాధి అయినా చూపించాలని దానికోసం జిల్లాలో స్థానిక పరిశ్రమలు ఏర్పాటు చేయాలని ఆయన ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఉద్యోగ ఉపాధి చూపులేని పక్షంలో కనీసం నిరుద్యోగ భృతి అయిన ఇవ్వాలని పెరిగిన ధరలకు అనుగుణంగా పదివేల రూపాయలు నిరుద్యోగ భృతి ఇవ్వాలని ఈ సందర్భంగా డిమాండ్ చేశారు. కొత్త ప్రభుత్వం కచ్చితంగా నిరుద్యోగ ఆశలు తీరుస్తుందని ఆయన సందర్భంగా ఆశాభావం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా డివైఎఫ్ఐ మండల కార్యదర్శి పొన్నం మురళి మాట్లాడుతూ మండలంలో డివైఎఫ్ఐ ని బలోపేతం చేసేందుకు కార్యక్రమాలు రూపొందించుకుందామని మండల బాడీ ఈ నెలలో ఏదిలాపురంలో నిర్వహిస్తామని సభ్యత క్యాంప్టన్ మొదలుపెట్టామని గ్రామ కమిటీలు వేసి మండల మహాసభ నిర్వహిస్తామని ఆయన సందర్భంగా తెలియజేశారు. ఈ సమావేశంలో మండల నాయకులు తాటి వెంకటేశ్వర్లు తోట నరేష్ రెడ్డి నరేష్ తదితరులు పాల్గొన్నారు.

# కేవీకేలో ఆరోగ్య, ఆహార విహార వ్యవహార యోగపై అవగాహన కార్యక్రమం

## కెవికే హెూమ్ సైంటిస్ట్ ఎన్ సుగంది

**గరిడేపల్లి అక్షిత న్యూస్.**

శ్రీ అరోబిందో క్రిషి విజ్ఞాన కేంద్రం, గడ్డిపల్లిలో ఈ నెల 8వ తారీకు గురువారం రోజు ఉదయం 10 నుండి మధ్యాహ్నం 01 గంట వరకు ప్రముఖ ఆయుర్వేద వైద్య సేవా రత్నా మరియు ఆరోగ్య భారతి తెలంగాణ రాష్ట్రం వైస్ ప్రెసిడెంట్ డాక్టర్ ఎన్ సీ రంగాచార్యులు ఆధ్వర్యంలో "ఆరోగ్య, ఆహార, విహార, వ్యవహార, యోగ " పై అవగాహన కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నము. కావున ఈ కార్యక్రమంలో రైతులు, మహిళలు ఉపయోగించు కోవాలని తెలియ జేస్తున్నామని ఆమె అన్నారు. ఈ కార్యక్రమంలో నిత్యం మనం ఎన్నోరకాల జబ్బులకు, అనారోగ్య పరిస్తితులకు గురి అవుతున్న సందర్భంలో, రోజు రోజుకూ పెరుగుతున్న అలోపతి వైధ్యాన్ని అందుకోలేని పరిస్థితుల నుండి సామ్యాన్య ప్రజలను, రోగ పీడితులను రక్షించి ఆరోగ్యంగా ఉండడానికి ఈ కార్యక్రమము ఎంతగానో ఉపయోగ పడుతుందని ఈ అవకాశాన్ని ప్రతి ఒక్కరూ సద్వినియోగం చేసుకోవాలని సమావేశంలో ఆమె తెలిపారు.



# మహిళకు ఆర్థిక సాయం అందించిన కాంగ్రెస్ నేత పరికపల్లి

**ఖమ్మం/అక్షిత బ్యూరో :**

ఖమ్మం జిల్లా కొణిజర్ల మండలం పెద్దమునగాల గ్రామానికి చెందిన షేక్ హుస్సేన్ బీ అనారోగ్యంతో బాధపడుతున్న విషయము తెలుసుకొని ఆమెను పరామర్శించి కొంత ఆర్థిక సహాయం అందించిన జిల్లా కాంగ్రెస్ నేత మాజీ సర్పంచ్ పరికపల్లి శ్రీనివాస్. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పదవికి రాజీనామా కానీ ప్రజా సేవకు కాదని గ్రామ ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు కలిగిన ఎవరు కూడా అధైర్య పడవద్దని అండగా ఉంటానని హామీనిచ్చారు. పదవి వున్న లేకున్నా ప్రజల్లోనే వుంటానని ప్రజలతోనే నా జీవితమని గ్రామ ప్రజలకు సేవ చేస్తానని తెలిపారు. ఈ కార్యక్రమంలో సోలా శ్రీనివాస్ దాసరి వీరబాబు చింతల నాగేశ్వరావు మరికంటి వెంకటేశ్వర్లు ఎల్లయ్య చందు తదితరులున్నారు.



## తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గారిపై అనుచిత వ్యాఖ్యలు అసత్య ఆరోపణలు చేసిన బి ఆర్ ఎస్ మాజీ ఎమ్మెల్యే బాల్క సుమన్ పై మండి పడ్డ స్టేషన్ ఘనపూర్ నియోజకవర్గ కాంగ్రెస్ నేతలు...





### స్టేషన్ ఘనపూర్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ టిపిసిసి ప్రధాన కార్యదర్శి శ్రీమతి సింగ పురం ఇందిర ...

**జనగామ, అక్షిత ప్రతినిధి:**

ఘనపూర్ బస్సు స్టాండ్ అవరణలో సీఎం రేవంత్ రెడ్డి గారిపై అనుచిత వ్యాఖ్యలు చేసిన బాల్క సుమన్ దిష్టిబొమ్మను చెప్పులతో కొట్టి దహనం చేసిన కాంగ్రెస్ నాయకులు... ఈ సందర్భంగా కాంగ్రెస్ నేతలు మాట్లాడుతూ గత పది సంవత్సరాలలో బి ఆర్ ఎస్ నాయకులు ప్రజల సొమ్మును పందికొక్కుల్లా అక్రమంగా తిని... ఈరోజు కండ కావరంతో కల్వకుంట్ల బానిస కుక్క బాల్క సుమన్రేవంత్ రెడ్డి గారిపై చేసిన అనుచిత వ్యాఖ్యలకు తెలంగాణ సమాజం సిగ్గుపడుతుందన్నారు... వెంటనే బాల్క సుమన్ తన మాటలను వెనక్కి తీసుకొని సీఎం రేవంత్ రెడ్డి గారికి క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు..మొన్న జరిగిన అసెంబ్లీ ఎన్నికల్లో ప్రజలు బి ఆర్ ఎస్ పార్టీని గద్దె దింపినా కూడా బి ఆర్ ఎస్ నాయకులు బలుపుగా ప్రవర్తించడం సిగ్గుచేటు అన్నారు.... భవిష్యత్తులో ప్రభుత్వంపై కాంగ్రెస్ నాయకులపై అనుచిత వ్యాఖ్యలు అసత్య ఆరోపణలు చేస్తే... తగిన గుణపాఠం చెప్పాల్సి వస్తుందని అన్నారు...ఈ కార్యక్రమంలో జిల్లా నాయకులు, మండల అధ్యక్షులు, మండల ఇన్చార్జిలు, మండల ముఖ్య నాయకులు, ప్రజాప్రతినిధులు, మాజీ ప్రజా ప్రతినిధులు, దేవాలయ చైర్మన్లు, అనుబంధ సంఘాల అధ్యక్షులు, మహిళా నాయకురాలు, కాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షులు, కాంగ్రెస్ పార్టీ యువజన నాయకులు, పాల్గొన్నారు.

## తెలంగాణ మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ పై అనుచిత వ్యాఖ్యలు చేసిన సీఎం రేవంత్ రెడ్డి వెనక్కి తీసుకోవాలి

- కడ్తాల్ మండల జడ్పిటిసి దశరథ్ నాయక్

- కల్వకుర్తి మున్సిపల్ చైర్మన్ ఎడ్మ సత్యం



**కల్వకుర్తి, అక్షిత ప్రతినిధి :**

నిన్న జరిగినటువంటి మీడియా సమావేశంలో తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తెలంగాణ తొలి ముఖ్యమంత్రి అయిన కల్వకుంట్ల చంద్రశేఖర రావు గారి పై అనుచిత వ్యాఖ్యలు చేస్తూ మీడియా ముఖంగా ఒక రాష్ట్రాన్ని సాధించిన వ్యక్తిని రండా అని సంబోధించడం ఎంతవరకు కరెక్ట్ అని వారి మాటలను ఈ మీడియా ముఖంగా ఖండిస్తున్నామని కడ్తాల్ మండలం జెడ్పిటిసి జర్పుల దశరథ్ నాయక్ మరియు కల్వకుర్తి మున్సిపల్ చైర్మన్ సత్యం తెలియజేశారు ఉమ్మడి రాష్ట్రంలో తెలంగాణ రాష్ట్రం ఆగమైపోతుందని మనకు రావలసిన నీళ్లు నిధులు నియామకాలు మన తెలంగాణ ప్రజలకు అందడం లేదని తన ప్రాణాలు సైతం లెక్కచేయకుండా చావు నోట్లో తల పెట్టి రాష్ట్రాన్ని సాధించిపెట్టి అభివృద్ధి పథంలో నడిపి తెలంగాణకు దిశా నిర్దేశం చేసిన మన తెలంగాణ జాతిపిత కల్వకుంట్ల చంద్రశేఖర రావు గారిని దుర్భాషలాడడం ఎంతవరకు సమంజసమని తెలియజేశారు అదేవిధంగా ఒక రాష్ట్రానికి ముఖ్యమంత్రి అయి ఉండి ఎంతో హుందాగా వ్యవహరించాల్సిన స్థాయిలో ఉండి ఇలాంటి చిల్లర మాటలు మాట్లాడడం ఆయన సంస్కారానికి అద్దం పడుతున్నాయని తెలియజేశారు. అదేవిధంగా రాష్ట్రాన్ని ఏ విధంగా అభివృద్ధి చేయాలో ప్రజలకు కావలసిన అవసరాలు ఏంటో తెలుసుకొని వ్యవహరిస్తే బాగుంటుంది అని తెలియజేశారు. మీడియా ముందుకు వచ్చినటువంటి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గారు ప్రాజెక్టులపై మాట్లాడకుండా కేసీఆర్ గారిని పట్టుకొని అనుచిత వాక్యాలు చేస్తూ దానిలో భాగంగా తెలంగాణ తొలి ముఖ్యమంత్రి అయినటువంటి కెసిఆర్ గారిని రండ అని సంబోధించడం... మేము ఈ కల్వకుర్తి నియోజకవర్గం నుండి బిఆర్ఎస్ పార్టీ నుండి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గారి మాటలను తీవ్రంగా ఖండిస్తున్నామని తెలియజేశారు ఈ కార్యక్రమంలో కడ్తాల్ మండల వైస్ ఎంపీపీ ఆనంద్, మండల బిఆర్ఎస్ పార్టీ రైతు అధ్యక్షులు జోగు వీరయ్య, కడ్తాల్ టౌన్ యూత్ వింగ్ ప్రెసిడెంట్ కొప్పు కృష్ణ, వార్డ్ మెంబర్ పాల్గొన్నారు.

## లైంగిక దాడులకు గురైన బాధితులకు బాసటగా నిలుస్తుంది భరోసా కేంద్రం...

### వరంగల్ పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్ ఝా....

**జనగామ, అక్షిత ప్రతినిధి:**

లైంగిక దాడులకు గురైన మహిళలు, బాలబాలికలకు భరోసా కేంద్రం ఆసరాగా నిలుస్తుందని వరంగల్ పోలీస్ కమిషనర్ తెలిపారు. జనగామ జిల్లా కేంద్రంలో ఉమేన్ సేఫ్టీ విభాగం ఆధ్వర్యంలో నూతనంగా ఏర్పాటు చేయబడిన భరోసా కేంద్రాన్ని రాష్ట్ర పోలీస్ డిజిపీ రవి గుప్తాతో అడిషనల్ డిజిపీలు షికా గొయల్, మహేష్ భగత్ తో కల్సి వర్చువల్ ద్వారా జనగాంలో నూతనంగా నెలకొల్పబడిన భరోసా కేంద్రాన్ని ప్రారంభించారు.అనంతరం వరంగల్ పోలీస్ కమిషనర్ జనగామ జిల్లా కలెక్టర్ శివ లింగయ్య మరియు డిసిపీ



సీతారాం తో కల్సి శిలా ఫలాకాన్ని ప్రారంబిచారు. ఈ సందర్భంగా పోలీస్ కమిషనర్ ఈ భరోసా కేంద్రం పనితీరును తెలియ జేస్తూ. లైంగిక దాడులకు గురైన బాధితులకు పూర్తి స్థాయిలో సహాయ సహకారాలు అందించబడుతుంది. ఇందులో భాగంగానే భాదితులకు న్యాయపరమైన సహకారంతో పాటు వైద్య, ఆర్థిక సహకారాన్ని అందించబడుతుంది. వీటితో పాటు బాధితులకు కౌన్సిలింగ్ నిర్వహించబడుతుంది. అవసరంనుకుంటే బాధితులకు భరోసా



కేంద్రంలో ఆశ్రయం కల్పించబడటంతో పాటు బాధితులకు ప్రభుత్వం నష్టపరిహారన్ని అందించడం జరుగుతుంది.ఈ కేంద్రంలో లీగల్, మెడికల్ సిబ్బంది తో పాటు ఇతర సహాయ సిబ్బందికి సంబందించి పూర్తిగా మహిళలు విధులు నిర్వహిస్తారని. ముఖ్యం బాధితులు పోలీస్ స్టేషన్ కు వెళ్లనవసరం లేకుండా బాధితులకు పూర్తి స్థాయిలో సహాయ సహకారాలు అందించబడుతుందని పోలీస్ కమిషనర్ తెలిపారు. ఈ కార్యక్రమం జనగామ జిల్లా కలెక్టర్ శివ లింగయ్య, డీసీపీ సీతారాం, ఏసీపీ దేవేందర్ రెడ్డి, శ్రీనివాస్ రావు, జనార్దన్ రెడ్డి, కృష్ణ తో పాటు వెస్ట్ జోన్ కు చెందిన ఇన్స్ స్పెక్టర్లు, సర్కిల్ ఇన్స్ స్పెక్టర్లు, ఎస్. ఐ లు, భరోసా కేంద్రం సిబ్బందితో పాటు ఇతర పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.



## చత్రపతి శివాజీ మహారాజ్ విగ్రహావిష్కరణకు ముఖ్యఅతిథిగా భేరీ రామచంద్ర యాదవ్

**పరిగి అక్షిత ప్రతినిధి**

వికారాబాద్ జిల్లా పరిగి నియోజకవర్గం పూడూరు మండల్ కంకల్ గ్రామంలో చత్రపతి శివాజీ మహారాజ్ విగ్రహ ఆవిష్కరణ మహోత్సవానికి ఆహ్వానించడానికి బేరి రామచంద్ర యాదవ్ ని కలవడం జరిగింది. ఈ విగ్రహ ఆవిష్కరణ మహోత్సవానికి తన వంతు ఆర్థిక సహాయాన్ని అందించడం జరిగింది అని అన్నారు. ఈ కార్యక్రమంలో చేవెళ్ల దామోదర్ యాదవ్, భేరీ కృష్ణ యాదవ్, రవీంద్ర కంకల్, అశోక్, శ్రీనివాస్, ఆంజనేయులు, రాము, వంశీ, వెంకట్, తదితరులు పాల్గొనడం జరిగింది.



# వ్యాపారం చేసుకునేందుకు స్థలం కేటాయించాలని వినతిపత్రం అందజేసిన హైదరాబాద్ లారీ సప్లై అసోసియేషన్ సభ్యులు

## మీ సమస్యలు ప్రభుత్వాన్ని దగ్గర తీసుకెళ్లి తప్పకుండా పరిష్కారం చేస్తానని హామీ ఇచ్చిన ఎల్బీనగర్ శాసనసభ్యులు దేవి రెడ్డి సుధీర్ రెడ్డి





**ఎల్బీనగర్, అక్షిత ప్రతినిధి**

మంగళవారం ఎల్.బి.నగర్ శాసనసభ్యులు దేవిరెడ్డి సుధీర్ రెడ్డి ని వారి యొక్క కార్యాలయంలో హైదరాబాద్ లారీ సప్లయర్స్ అసోసియేషన్ సభ్యులు వ్యాపారం చేసుకునేందుకు స్థలాల అలట్మెంట్ కోసం వినతిపత్రం అందజేశారు .ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గతంలో మొదట్ల మేము గోశామహల్ నందు ట్రాన్స్పోర్ట్ వ్యాపారం కొనసాగించేవారం .అక్కడ పెరిగిన ట్రాఫిక్ సమస్యలతో సిటీ బయటకు రావడం జరిగింది .ఈ విషయం మీద అప్పటి ప్రభుత్వం ఆటోనగర్ నందు కొంతమంది పేరు మీద ప్లాట్స్ మంజూరు చేయడం జరిగిందని తెలిపారు.కొన్ని సంవత్సరాలుగా ఆటో నగర్ అడ్డాగా వ్యాపారం చేయడం జరుగుతుంది అని తెలిపారు. ప్రస్తుతం ప్రభుత్వం ఇప్పుడు ఇక్కడ నుంచి ఖాళీ చేయిస్తున్నారు అని తెలిసింది. ఇన్ని సంవత్సరాల కాలంలో ఎందరో కొత్తగా ట్రాన్స్పోర్ట్స్ పెట్టుకోవడం జరిగింది. వారికి వచ్చిన లారీలు నిలుపుకోవడానికి స్థలం లేక ఇబ్బందులు పడుతుండడంతో అందుకోసం రామోజీ ఫిలింసిటీ దాటి ఇంకా ముందుకుపోయి ట్రాన్స్పోర్ట్ పెట్టుకొని ఎన్నో కష్టనష్టాలు భరిస్తున్నాము అని తెలిపారు. ఈ విధంగా కాకుండా అందరం ఒకేచోట ఉండేవిధంగా ఎక్కడైనా ప్రభుత్వపరంగా మా హైదరాబాద్ లారీ సప్లయర్స్అసోసియేషన్ సభ్యులకు స్థలాలు అలట్మెంట్ చేయించగలిగితే మాకు ఎంతో సౌకర్యంగా,వ్యాపారపరంగా అనుకూలంగా ఉంటుంది అని తెలిపారు. అనంతరం సుధీర్ రెడ్డి మాట్లాడుతూ ఎవరు ఎలాంటి ఆందోళన చెందాల్సిన అవసరం లేదని ,మీ యొక్క సమస్యలు ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి తగు పరిష్కారం చేస్తామని హామీ ఇచ్చారు.ఇట్టి కార్యక్రమంలో అధ్యక్షులు శ్రీనివాస్ బాబు ,జనరల్ సెక్రటరీ శ్రీనివాస్ రావు, కోశాధికారి శంకర్ మరియు పలువురు సభ్యులు శేషు ,యాసిన్, జగదీష్ గౌడ్, చంద్రశేఖర్ రెడ్డి,వెంకటేష్ ,ప్రభాకర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# శ్రీరామ బంటు అభయాంజనేయ స్వామి దేవాలయంలో అన్నదానం.





## అన్ని దానాల కన్నా అన్నదానం గొప్పది

## కోదాడ పట్టణ ఆర్యవైశ్య సంఘ అధ్యక్షులు పైడిమర్రి నారాయణరావు

**కోదాడ అక్షిత ప్రతినిధి**

కోదాడ పట్టణంలోని వీరబ్రహ్మేంద్ర స్వామి దేవాలయంలో కొలువై ఉన్న అభయాంజనేయ స్వామి ఆలయంలో మంగళవారం కావడంతో భక్తులు పెద్ద ఎత్తున పాల్గొని స్వామి వారికి ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహించారు. దాతలు కోదాడ మాజీ సర్పంచ్ పైడిమర్రి. సత్తిబాబు,నారాయణరావు, కొల్లు. వీరయ్య ల సహకారంతో ఏర్పాటు చేసిన అన్నదానాన్ని దాతలు ఆలయ కమిటీ సభ్యులు కలిసి ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ అధ్యక్షులు జూకురి అంజయ్య,ఆలయ సెక్రటరీ కోట. తిరుపతయ్య, అన్నదాన నిర్వాహకులు దేవరశెట్టి హనుమంతరావు నెలవారి దాతలు, ఆలయ కమిటీ సభ్యులు కృష్ణమూర్తి, సత్యం, బ్యాటరీ చారి, వంశీకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

# రెండో రోజు ఈవీఎంల ఎఫ్ఎల్ సీ నిర్వహణ...!

**- జిల్లా కలెక్టర్ సీహెచ్. శివలింగయ్య....!!**





**జనగామ, అక్షిత ప్రతినిధి:**

మంగళవారం నాడు, రానున్న పార్లమెంట్ ఎన్నికల నేపథ్యంలో జాతీయ ఎన్నికల సంఘం వారి ఆదేశాల మేరకు జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ సీహెచ్. శివలింగయ్య పర్యవేక్షణలో అన్ని రాజకీయ పార్టీల ప్రతినిధుల సమక్షంలో కలెక్టరేట్ కార్యాలయ ప్రాంగణంలో ఉన్న ఎలక్ట్రానిక్ ఓటింగ్ మిషన్ గోడౌన్లో ఈవీఎం యంత్రాల ఫస్ట్ లెవెల్ చెకింగ్ (ఎఫ్ఎల్ సి) నిర్వహించారు.రెండో రోజు పరిశీలన సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ఈ నెల 14వ తేదీ వరకు తనిఖీలు చేస్తున్నామన్నారు. ఎఫ్ఎల్ సీ ప్రక్రియను సీ సీ కెమెరాలతో రికార్డు చేస్తున్నట్లు పేర్కొన్నారు. ఈ ప్రక్రియను లైవ్ వెబ్ కాస్టింగ్ ద్వారా చూసేలా ఏర్పాట్లు చేశామన్నారు. ఈవీఎంల గోడౌన్ వద్ద ఎఫ్ఎల్సీ నిర్వహణ ఏర్పాట్లు, బందోబస్తు, వెబ్ కాస్టింగ్ ను కలెక్టర్ పరిశీలించారు. ఈవీఎం గోడౌన్ ప్రాంగణంలోకి రాకపోకలను నియంత్రించేలా పటిష్టమైన భద్రత ఏర్పాట్లు చేశామన్నారు. పూర్తిగా తనిఖీ చేసిన తర్వాత మాత్రమే గుర్తింపు కార్డులు ఉన్న వారిని ప్రాంగణంలోకి అనుమతిస్తారు అని స్పష్టం చేశారు. ఈ ఫస్ట్ లెవెల్ చెకింగ్ లో స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ సుహాసిని, వివిధ రాజకీయ పార్టీల ప్రతినిధులు, కలెక్టరేట్ పరిపాలన అధికారి పి. రవీందర్, ఎన్నికల విభాగం సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

# బతుకమ్మ కుంట స్వాగత తోరణం పై మాజీ ఎమ్మెల్యే పేరు సరికాదు: జేఏసీ...

**జనగామ, అక్షిత ప్రతినిధి:**

జనగామ బతుకమ్మ కుంట స్వాగత తోరణంకు " మాజీ ఎమ్మెల్యే ముత్తిరెడ్డి" గారి పేరు పెట్టడం... అక్రమం..ఎవరి అనుమతి లేకుండా..జనగామ ప్రజల సొమ్ముతో కట్టిన బతుకమ్మ కుంటకు " మాజీ ఎమ్మెల్యే ముత్తిరెడ్డి" గారి పేరు పెట్టడం... అక్రమం.. జనగామ జేఏసీ లి హెచ్చరిస్తుంది... ఆ తోరణం నిర్మించే నాయకులు వెంటనే విరమించుకోవాలని.. లేదంటే లిఈరోజు రాత్రి జనగామ ప్రజలే మాజీ ఎమ్మెల్యే ముత్తిరెడ్డి పేరు తొలగిస్తారు.. అని జనగామ జేఏసీ నాయకుల డిమాండ్...



# నులి పురుగుల నిర్మూలనపై అవగాహన....

## జిల్లా కలెక్టర్ సీహెచ్. శివలింగయ్య....

**జనగామ, అక్షిత ప్రతినిధి:**

మంగళవారం నాడు, ఈ నెల 12న జాతీయ నులి పురుగుల నిర్మూలన దినోత్సవం అలాగే 19న మాప్ అప్ డే సందర్భంగా జిల్లాలోని కలెక్టర్ కార్యాలయంలోని సమావేశ మందిరంలో అదనపు కలెక్టర్లు పింకేశ్ కుమార్ ఐఏఎస్, రోహిత్ సింగ్ లతో కలిసి జిల్లా కలెక్టర్ సీహెచ్. శివలింగయ్య పోస్టర్ ను ఆవిష్కరించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. 1 నుంచి 19 సంవత్సరాల వయస్సు గల పిల్లలకు ఈ నులి పురుగుల నిర్మూలనకు ఆ రోజున మాత్రలు వేయనున్నారన్నారు. ఈ మాత్రలు అంగన్వాడీ కేంద్రాలు, పాఠశాలలు, కళాశాలల పిల్లలకు ఇస్తారన్నారు. 1 నుంచి 2 సంవత్సరాల చిన్నారులకు సగం మాత్ర (కరిగించి), 2 నుంచి 3 సంవత్సరాల చిన్నారులకు 1 మాత్ర (కరిగించి) అదే విధంగా 3 నుంచి 19 ఏళ్ల పిల్లలకు 1 మాత్ర (నమిలి మింగుట) వేస్తారన్నారు. ఈ కార్యక్రమంలో డీఎంహెచ్వో శ్రీదేవి, డిప్యూటీ డీఎంహెచ్వో భాస్కర్, డీడబ్ల్యూవో జె. జయంతి, తదితరులు పాల్గొన్నారు.

# రాముడు అందరి వాడు ...కామారెడ్డి ఎమ్మెల్యే వెంకటరమణారెడ్డి

**వరంగల్, అక్షిత బ్యూరో:**

రాముడిపై బీజేపీ రాజకీయాలు చేస్తుందనేది ప్రతిపక్షాల అవగాహన లేని వాళ్లు చేస్తున్న ఆరోపణలని, అయోధ్య రామాలయం దేశ ప్రజలందరికీ చెందుతుందని, రాముడంటే సత్యానికి, ధర్మానికి, విశ్వాసానికి నిదర్శనమని, రాజకీయాలకతీతంగా ప్రజలంతా దర్శనం చేసుకుంటున్నారని అయోధ్య బాల రాముడి దర్శన్ అభియాన్ రాష్ట్ర కో ఆర్డినేటర్, కామారెడ్డి ఎమ్మెల్యే వెంకటరమణారెడ్డి అన్నారు. దేశాయిపేట్ రోడ్డులోని కేఆర్ గార్డెన్ ఎదురుగా ఉన్న బీజేపీ పార్టీ ఆఫీసులో బీజేపీ వరంగల్ జిల్లా అధ్యక్షుడు గంట రవికుమార్ ఆధ్వర్యంలో మంగళవారం అయోధ్య శ్రీ బాల రామ్ మందిర్ దర్శన్ అభియాన్ పై సమావేశం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి వెంకటరమణారెడ్డి ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. ప్రతిపక్షాలు రాముడిపై రాజకీయాలు చేస్తున్నాయని, బీజేపీ ఎప్పుడు ప్రజల మనసెరిగి పని చేస్తుందని చెప్పారు. హిందుత్వాన్ని, సనాతన ధర్మాన్ని వ్యతిరేకించడమే కాంగ్రెస్ నైజమని ఆరోపించారు. ప్రజలంతా రాముడి దర్శనం చేసుకోవాలని ఈ సందర్భంగా పిలుపునిచ్చారు. తెలంగాణలో రానున్న పార్లమెంట్ ఎన్నికల్లో బీజేపీ 10 ఎంపీ సీట్లు కైవసం చేసుకుంటుందని స్పష్టం చేశారు. మోడీ దేశ రక్షణ కోసం తీసుకుంటున్న నిర్ణయాలపై ప్రజలు హర్షం వ్యక్తం చేస్తున్నారని చెప్పారు. అలాగే మోడీ ప్రభుత్వం చేపడుతున్న పథకాలు, సంక్షేమం ప్రతీ ఇంటికి చేరుతున్నాయని చెప్పారు. మోడీ అందిస్తున్న పాలనకు తెలంగాణ ప్రజలు సైతం ఆకర్షితులవుతున్నారని, దీనికి నిదర్శనం అసెంబ్లీ ఎన్నికలేనని స్పష్టం చేశారు. మొదటిసారి వరంగల్ జిల్లాకు వచ్చిన అయోధ్య బాల రాముడి దర్శన్ అభియాన్ రాష్ట్ర కో ఆర్డినేటర్, కామారెడ్డి ఎమ్మెల్యే వెంకటరమణారెడ్డి బిజెపి జిల్లా అధ్యక్షుడు గంట రవికుమార్ భద్రకాళి అమ్మవారి చిత్రపటాన్ని అందజేశారు. ఈ సమావేశంలో రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గుజ్జుల ప్రేమేందర్ రెడ్డి, ఎస్సీ మోర్చా అధ్యక్షుడు కొండేటి శ్రీధర్, మాజీ ఎమ్మెల్యే వన్నాల శ్రీరాములు, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు కుసుమ సతీష్, ఎర్రబెల్లి ప్రదీప్ రావు, ప్రధాన కార్యదర్శి బాకం హరి శంకర్, వన్నాల వెంకటరమణ, గడల కుమార్ యాదవ్, పొట్టి శ్రీనివాస్ గుప్తా, బండి సాంబయ్య యాదవ్, మల్లాడి తిరుపతిరెడ్డి, బన్న ప్రభాకర్ పదాధికారులు పాల్గొన్నారు.

# క్షేత్ర స్థాయిలో అవగాహన కల్పిస్తే బాల్య వివాహాలు అక్రమరవాణాకు అడ్డుకట్ట

## జిల్లా సంక్షేమ అధికారి మధురిమ

**వరంగల్, అక్షిత బ్యూరో:**

బాల్య వివాహాలు, బాలికల అక్రమ రవాణా నిర్మూలన, బాలికలపై లైంగిక హింస, పర్యవసానాలపై క్షేత్ర స్థాయిలో అవగాహన కల్పిస్తే వాటి నివారణ సాధ్యపడుతుందని ,ప్రతి ఒక్కరూ విధిగా అవగాహన కల్పించి బాలల స్నేహ పూర్వక సమాజ నిర్మాణం కోసం కృషి చేయాలని జిల్లా సంక్షేమ అధికారి కే మధురిమ అన్నారు.మంగళవారం జిల్లా మహిళా సాధికారత కేంద్రం, జిల్లా బాలల పరిరక్షణ విభాగం, ఎఫ్ఎంఎం సాంఘీక సేవా సంస్థ సంయుక్త ఆధ్వర్యంలో బాల్య వివాహాల నిర్మూలన, బాలల అక్రమ రవాణా,బాలల లైంగిక హింస, వేదింపులు నివారణ అంశంపై హనుమకొండ ఐసిడిఎస్ ప్రాజెక్ట్ పరిధిలోని అంగన్వాడి టీచర్లకు, సూపర్వైజర్లకు ఏర్పాటు చేసిన జిల్లా స్థాయి కన్సల్టేషన్ కార్యక్రమం సుబేదారి లోని అసుంతా భవన్ లో నిర్వహించారు. ఎఫ్ఎంఎం సాంఘీక సేవా సంస్థ కోఆర్డినేటర్ బత్తుల కరుణ అధ్యక్షతన జరిగిన కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన డీడబ్ల్యూవో మధురిమ మాట్లాడుతూ చిన్న చిన్న సాకులతో , ఆర్థిక లేమి కారణాలతో ముక్కు పచ్చలారని పిల్లలకు పెళ్లిల్లు చేసి వారి భవిష్యత్ జీవితాన్ని నాశనం చేస్తున్నారని, ఇలాంటి హేయమైన, చట్టవిరుద్ధమైన కార్యక్రమాలకు పాల్పడవద్దని, క్షేత్ర స్థాయిలో పనిచేసే జిల్లా బాలల పరిరక్షణ విభాగం, చైల్డ్ హెల్ప్ లైన్, జిల్లా



మహిళా సాధికారత కేంద్రం, అంగన్వాడి టీచర్లు, స్వచ్ఛంద సంస్థలు, బాలల పరిరక్షణ కమిటీలు, నిరంతరం పర్యవేక్షణ, అవగాహన సదస్సులు ఏర్పాటు చేస్తే బాలల హక్కులు పొందుతారని అన్నారు.ఈ కార్యక్రమం లో హనుమకొండ జిల్లాచైల్డ్ వెల్ఫేర్ కమిటీ చైర్ పర్సన్ అన్నమనేని అనిల్ చందర్ రావు డీసిపివో పి సంతోష్ కుమార్ , చైల్డ్ ప్రొటెక్షన్ ఆఫీసర్ ఎస్ ప్రవీణ్ కుమార్, చైల్డ్ హెల్ప్ లైన్ కో ఆర్డినేటర్ ఎస్ భాస్కర్, సోషల్ వర్కర్ మెరుగు శ్రీనివాసులు, జిల్లా మహిళా సాధికారత కేంద్రం లిటరసీ కో ఆర్డినేటర్ స్వర్ణలత, ఎఫ్ఎంఎం సాంఘీక సేవా సంస్థ ప్రోగ్రాం అధికారి ఎర్ర శ్రీకాంత్, అజయ్ కుమార్, ఐసిడిఎస్ సూపర్వైజర్లు, అంగన్వాడి టీచర్లు తదితరులు పాల్గొన్నారు.

# లైంగిక దాడులకు గురైన బాధితులకు బాసటగా నిలుస్తుంది భరోసా కేంద్రం

## వరంగల్ పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్ ఝా

**వరంగల్, అక్షిత బ్యూరో:**



లైంగిక దాడులకు గురైన మహిళలు, బాలబాలికలకు భరోసా కేంద్రం ఆసరాగా నిలుస్తుందని వరంగల్ పోలీస్ కమిషనర్ తెలిపారు. జనగామ జిల్లా కేంద్రంలో ఉమేన్ సేఫ్టీ విభాగం ఆధ్వర్యంలో నూతనంగా ఏర్పాటు చేయబడిన భరోసా కేంద్రాన్ని రాష్ట్ర పోలీస్ డిజిపీ రవి గుప్తాతో అడిషనల్ డిజిపీలు షికా గొయల్, మహేష్ భగత్ తో కల్సి వర్చువల్ ద్వారా జనగాంలో నూతనంగా నెలకొల్పబడిన భరోసా కేంద్రాన్ని ప్రారంభించారు.అనంతరం వరంగల్ పోలీస్ కమిషనర్ జనగామ జిల్లా కలెక్టర్ శివ లింగయ్య డిసిపీ సీతారాం తో కల్సి శిలా ఫలాకాన్ని ప్రారంబిచారు. ఈ సందర్భంగా పోలీస్ కమిషనర్ ఈ భరోసా కేంద్రం పనితీరును తెలియజేస్తూ. లైంగిక దాడులకు గురైన బాధితులకు పూర్తి స్థాయిలో సహాయ సహకారాలు అందించబడుతుంది. ఇందులో భాగంగానే భాదితులకు న్యాయపరమైన సహకారంతో పాటు వైద్య, ఆర్థిక సహకారాన్ని అందించబడుతుంది. వీటితో పాటు బాధితులకు కౌన్సిలింగ్ నిర్వహించబడుతుంది. అవసరంనుకుంటే బాధితులకు భరోసా కేంద్రంలో ఆశ్రయం కల్పించబడటంతో పాటు బాధితులకు ప్రభుత్వం నష్టపరిహారన్ని అందించడం జరుగుతుంది.ఈ కేంద్రంలో లీగల్, మెడికల్ సిబ్బంది తో పాటు ఇతర సహాయ సిబ్బందికి సంబందించి పూర్తిగా మహిళలు విధులు నిర్వహిస్తారని. ముఖ్యం బాధితులు పోలీస్ స్టేషన్ కు వెళ్లనవసరం లేకుండా బాధితులకు పూర్తి స్థాయిలో సహాయ సహకారాలు అందించబడుతుందని పోలీస్ కమిషనర్ తెలిపారు. ఈ కార్యక్రమం జనగామ జిల్లా కలెక్టర్ శివ లింగయ్య, డీసీపీ సీతారాం, ఏసీపీ దేవేందర్ రెడ్డి, శ్రీనివాస్ రావు, జనార్దన్ రెడ్డి, కృష్ణ తో పాటు వెస్ట్ జోన్ కు చెందిన ఇన్స్ స్పెక్టర్లు, సర్కిల్ ఇన్స్ స్పెక్టర్లు, ఎస్. ఐ లు, భరోసా కేంద్రం సిబ్బందితో పాటు ఇతర పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

# ఎమ్మెల్యేను కలసిన రజక సంఘ నాయకులు

**నకిరేకల్ అక్షిత ప్రతినిధి**

రామన్నపేట రజక సంఘం ఆధ్వర్యంలో నకిరేకల్ ఎమ్మెల్యే వేముల వీరేశం ని మర్యాదపూర్వకంగా కలిశారు.రజకుల సమస్యలను ఎమ్మెల్యే దృష్టికి తీసుకెళ్లగా త్వరలోనే సమస్యలను పరిష్కరిస్తామని హామీ ఇచ్చారన్నారు.ఈ కార్యక్రమంలో రజక సంఘం జిల్లా అధ్యక్షులు, బొడ్డుపెల్లి లింగయ్య, రామన్నపేట రజక సంఘం అక్కెనపల్లి పెద్ద లింగయ్య, దామెర నరసింహ, మాంద్ర మల్లయ్య, ధామెర అంజయ్య, కల్లూరి నరసింహ, నామనది అంజయ్య, దావనూరి విజయ్, దావనూరి రాజు, దావనూరి శ్రీనివాస్, ధావనూరి మీనయ్య, మాంద్ర యాదయ్య, మాంద్ర నరేష్, దావనూరీ నరేష్, గోలి మధు, అక్కెనపల్లి ఈశ్వర్ తదితరులు పాల్గొన్నారు.

